ఆదివారం
గత వారంరోజుల పై విహంగ వీక్షణ్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
14-11-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 284 పేజీలు : 8+16 వెల : 6.50

కేబినెట్‌లో మార్పులు చేసిన బ్రిటన్ ప్రధాని 5లో
బిఆర్‌ఎస్ రాజ్యసభ ఎంపీలకు ప్రివిలేజ్ నోటీసులు 7లో

# భగ్గుమన్న భవనం

## నాంపల్లి బజార్‌ఘాట్‌లో భారీ అగ్ని ప్రమాదం

సెల్లార్‌లోని రసాయన డ్రమ్ములు అంటుకొనడంతో వ్యాపించిన మంటలు

**ఒకే కుటుంబంలోని నలుగురు సహా 9 మంది దుర్మరణం.. 21 మందిని కాపాడిన అగ్నిమాపక శాఖ**

ఘటనాస్థలాన్ని పరిశీలించిన మంత్రులు కెటిఆర్, మహమూద్ అలీ, తలసాని..

మృతుల కుటుంబాలకు 5 లక్షల ఎక్స్‌గ్రేషియా

ప్రమాదంపై గవర్నర్ తమిళిసై, సిఎం కెసిఆర్, రేవంత్, కిషన్‌రెడ్డి దిగ్భ్రాంతి



సోమవారం హైదరాబాద్ నాంపల్లి బజార్‌ఘాట్‌లోని ఓ అపార్టుమెంటులో ఎగసిపడుతున్న మంటలు



బాలుడిని కాపాడిన అగ్నిమాపక సిబ్బంది



అగ్ని ప్రమాదానికి గురైన అపార్ట్‌మెంటు

**హైదరాబాద్, నవంబర్ 13, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మరో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. నాంపల్లిలోని బజార్ ఘాట్‌లో జనవాసం ఎక్కువగా వుండే చోట ఓ అపార్ట్‌మెంట్ సెల్లార్‌లో రసాయన డ్రమ్ముల్లో ఆకస్మికంగా చెలరేగిన మంటల కారణంగా నాలుగు అంతస్తుల వరకు మంటలు వ్యాపించడంతో అందులో నివసిస్తున్న తొమ్మిది మంది మరణించగా మరో పది మంది గాయపడ్డారు. సోమవారం ఉదయం 9.15 గంటల సమయంలో జరిగిన ఈ దుర్ఘటన ≫2





## 17న రానున్న అమిత్‌షా

### మేనిఫెస్టో విడుదల



**హైదరాబాద్, నవంబరు 13 ప్రభాతవార్త:** బిజెపి తెలంగాణఎన్నికల మేనిఫెస్టోను ఈనెల 17న విడుదలకానుంది. ఇప్పటికే మేనిఫెస్టోపై తీవ్ర కసరత్తు చేసిన నేతలు ఈనెల 17వ తేదిన కేంద్ర మంత్రి అమిత్ షా చేతుల మీదుగా దీన్ని విడదల చేసేందుకు రాష్ట్ర నాయకత్వం సిద్దం చేస్తుంది. 17న విడుదల చేసిన అనంతరం అమిత్ షా నాలుగు సభలలో పాల్గొననున్నారు. నల్గొండ, వరంగల్, గద్వాల, రాజేంద్రనగర్ సభలలో పాల్గొంటారని బిజెపి నేతలు పేర్కొన్నారు.

## 17 నుంచి మళ్లీ రాహుల్

### కాంగ్రెస్ అగ్రనేతల ప్రచారం



**హైదరాబాద్, నవంబరు 13 ప్రభాతవార్త:** తెలంగాణలో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ప్రచారానికి వస్తున్నారు. ఈనెల 17వ తేది నుంచి వరుసగా పర్యటనలు చేయనున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఈ సారి ఏకంగా ఆరు రోజులు పాటు తెలంగాణలో ఉండనున్నారు. ఇక్కడే ఉంటూ స్థానిక నేతలకు దిశానిర్దేశనం చేయనున్నారు. రాహుల్‌గాంధీతో పాటు, ప్రియాంకగాంధీ, ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేలు సైతం ఇక్కడే ఉండనున్నారు. ఈనెల 17వ తేదిన పాలకుర్తి, వరంగల్, భువనగిరి సభలలో రాహుల్‌గాంధీ పర్యటించనున్నారు. వీరితో పాటు ≫2



సోమవారం కండువా కప్పి తుల ఉమను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి కెటిఆర్

## తుల ఉమ, స్రవంతి బిఆర్‌ఎస్‌లోకి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్13:** తుల ఉమకు బిజెపి వేములవాడ టికెట్ ఇచ్చినట్లే ఇచ్చి గుంజుకోవడం చాలా బాధాకరమని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఇది మహిళలకే కాకుండా బీసీల పట్ల బిజెపి వ్యతిరేక వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ≫2

### కాంగ్రెస్ ఏంచేసిందో.. తొమ్మిదేళ్లలోనే బిఆర్‌ఎస్ ఎంత చేసిందో బేరీజు వేసుకోండి

నీళ్లు, విద్యుత్ ఎప్పుడెంత ఉన్నాయో లెక్కలు తీయండి

**నర్సంపేట ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కెసిఆర్**



సోమవారం నర్సంపేట ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన ప్రజలు. సభలో ప్రసంగిస్తున్న సీఎం కెసిఆర్

# చరిత్ర తెలుసుకోండి

**నర్సంపేట(వరంగల్), నవంబర్ 13, ప్రభాతవార్త:** గతంలో రాష్ట్రాన్ని పరిపాలించిన పార్టీల చరిత్ర, అవి చేసిన అభివృద్ధి వైఫల్యాలను తెలుసుకొని ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు అన్నారు. సోమవారం నర్సంపేటలో నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల ప్రజాఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా హాజరైన కేసిఆర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు పరిణతి కావాలని ఆయా పార్టీల నాయకుల వెనుక ఉన్న చరిత్రను తెలుసుకొని ఓటు వేయాలన్నారు. దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ చరిత్రను ఒకసారి అవగతం చేసుకోవాలన్నారు. నాటి పార్టీల పాలనలో కరువు కాటకాలు, ఆకలిచావులు, రైతు ఆత్మహత్యలు, కరెంటు కష్టాలు, మంచినీటి తిప్పలు, ఇలా ఎదుర్కొన్నామని తెలంగాణ వచ్చిన తర్వాత పదేండ్ల కాలంలో కరెంటు తిప్పలు తప్పాయని త్రాగునీరు, సాగునీరు, విద్య, వైద్యం, వ్యవసాయ రంగం, ఇలా అన్ని రంగాలను అభివృద్ధి చేశామని తెలిపారు. కృష్ణాగోదారి నదులు పక్కనే ఉన్న తెలంగాణ రాష్ట్రానికి గొంతు తడువని పరిస్థితి ఉండేదన్నారు. ప్రధాని మోడి ఉత్తరప్రదేశ్‌లో గంగానది ఉన్నప్పటికి ఆ రాష్ట్రంలో మంచినీటి కటకట ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలోనే మిషన్ భగీరథ పథకం ద్వారా రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ఇచ్చిన ఘనత దేశంలో తెలంగాణకే దక్కిందన్నారు. రైతులకు 24గంటలు ఉచితంగా కరెంటు ఇచ్చిన ఘనత మనదే అన్నారు. ప్రధాని మోడి రాష్ట్రమైన గుజరత్‌లో కూడా 24గంటల కరెంట్ లేదన్నారు. రైతుబంధు, రైతుబీమా, పెన్షన్ సౌకర్యం ఇలా ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసమే కృషి చేశామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దరణి రద్దు చేస్తామని చెబుతున్నారని, రైతులకు మూడు గంటల కరెంటు చాలని చెప్పడం సిగ్గు చేటని ≫7

## భారీగా ఐటి సోదాలు

### మంత్రి సబిత బంధువులు, ఫార్మా కంపెనీ నిర్వాహకుల ఇళ్లలో ఐటి తనిఖీలు

**హైదరాబాద్, నవంబర్ 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఓవైపు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఐటి సోదాలు కలకలం రేపుతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్థులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కెఎల్‌ఆర్‌తో పాటు బడంగ్‌పేట్ ఛైర్మన్ పారిజాత నరసింహా రెడ్డి, ఆ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి తదిత ర నాయకుల ఇళ్లు, కార్యాలయాలలో వరుసగా సోదాలు జరిపిన ఐటి అధికారులు సోమవారం నాడు రాష్ట్ర మంత్రి సబితా ఇంద్రారెడ్డి సన్నిహితుల తో పాటు ఫార్మా క ంపెనీ నిర్వాహకులను టార్గెట్ చేశారు. మంత్రి సన్నిహితులతో పాటు ఫార్మా కంపెనీ నిర్వాహకులు 15 మంది ఇళ్లపై ఉదయం నుంచి రాత్రి వరకు ఐటి అధికారులు సోదాలు నిర్వహించారు. ఇందులో కొందరు రియల్టర్లయితే ఇంకొందరు ఫార్మా రంగానికి చెందిన వారు కావడం గమనార్హం. సోదాల సందర్భంగా ఐటి అధికారులు పెద్ద సంఖ్యలో పత్రాలను జప్తు చేశారు. ఈ సందర్భంగా కొందరికి నోటీసులు ఇచ్చి విచారణకు రమ్మని పిలిచినట్లుగా తెలిసింది. ఆర్‌సి పురం, అమీన్‌పూర్, పటేల్‌గూడ, గచ్చిబౌలిలో ఈ సోదాలు జరిగాయి.



సోమవారం దౌల్తాబాద్ రోడ్‌షోలో పిసిసి చీఫ్ రేవంత్

### సిసలైన అభివృద్ధితో

# ఇందిరమ్మ రాజ్యం తెస్తాం

## రైతు భరోసా కింద రూ. 15 వేలు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ. 5 లక్షలు

**అర్హులందరికి నాలుగువేల పెన్షన్: దౌల్తాబాద్‌లో పిసిసి చీఫ్ రేవంత్**

**దౌల్తాబాద్,నవంబర్ 13, ప్రభాతవార్త;** తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారంరోజు వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అవినీతి బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమన్నారు.కొడంగల్ నియోజకవర్గంలో ఎంతమంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారో చెప్పాలన్నారు. దౌల్తాబాద్ మండలంలో నేను వేసిన రోడ్లే ఉన్నాయని,నరేందర్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన ఈ ఐదేళ్లలో ఇసుక దందాలు,ట్రాక్టర్ల కమీషన్లు తీసుకుంటున్నాడని,అమాయకులను పోలీసులు పట్టుకొచ్చి కొడుతున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తే ఆడబిడ్డల పెళ్లిళ్లకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఇస్తామని,ఆడబిడ్డలకు ఐదువందల రూపాయలకే సిలిండర్ ఇస్తామని,ప్రతి నెల మొదటి తారీకు ఆడబిడ్డల ఖాతాలో రెండు వేల ఐదువందల రూపాయలు జమచేస్తామని,రైతు భరోసా పథకం కింద రైతులకు పదిహేను వేల రూపాయలు ఇస్తామని,సంవత్సరానికి పన్నెండు వేల రూపాయలు భూమిలేని పేదవారికి ఇస్తామని,ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని,రెండు వందల యూనిట్లు కరెంట్ గృహలక్ష్మి పథకం కింద ఉచితంగా ఇస్తామని,అర్హులందరికి నాలుగు వేల రూపాయల పెన్షన్ ఇస్తామని అన్నారు.ఈ పథకాలన్నీ అమలు కావాలన్నా,ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా ఇందిరమ్మ రాజ్యం రావాలని,తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు.తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కావాలో,పదేళ్లుగా తెలంగాణను దోచుకుంటున్న బీఆర్‌ఎస్ కావాలో ఆలోచించుకోండన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### త్వరలోనే కుల్కచర్లకు

# పాలమూరు ఎత్తిపోతల నీరు

**కాంగ్రెస్ మాటల గారడీకి మోసపోవద్దు: మంత్రి కెటిఆర్**



సోమవారం కుల్కచర్ల రోడ్‌షోలో ప్రసంగిస్తున్న మంత్రి కెటిఆర్

**కుల్కచర్ల; నవంబర్ 13,ప్రభాతవార్త;** ప్రతి ఇంటికి లబ్ది చేకూరేలా సంక్షేమపథకాలు అమలు కావాలంటే ముచ్చటగా మూడవసారి బిఆర్‌ఎస్‌అభ్యర్థులను గెలిపించాలని మంత్రి కేటిఆర్ తెలిపారు. సోమవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల కుల్కచర్ల మండల కేంద్రంలో కొప్పుల మహేష్‌రెడ్డికి మద్దతుగా భారీ రోడ్‌షో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి మమేందర్‌రెడ్డి,ఎంపి రంజిత్‌రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ ఈ శాసనసబ ఎన్నికల్లో విజయం సాదించిన తర్వాత చేపట్టబోయే సంక్షేమ పతకాల గురించి వివరించారు.కేసిఆర్ భీమా,సౌభాగ్యలక్ష్మితో పాటు కుల్కచర్ల మండలానికి జూనియర్ కాలేజి మంజూరు చేస్తామని తెలిపారు.రైతుభందు ద్వార ఎకరానికి 5వేల రూపాయలు అందజేస్తున్నామని రైతులకు మద్దతుగా ప్రతిఏటా 16వేల వరకు త్వరలో అందజేస్తామని సౌభాగ్యలక్ష్మి ద్వార 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిలకు నెలకు 5వేల రూపాయలు తెల్ల రేషన్కఆర్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఇదివరకు సరఫరా చేస్తున్న దొడ్డుబియ్యం స్థానంలో సన్నబియ్యం సరఫరా చేస్తామని 5లక్షలుగా ఉన్న ఆరోగ్యశ్రీ పథకాన్ని 10లక్షలుగా వెచ్చించామని తెలిపారు.కాంగ్రెస్ పార్టి మాటల గారడిలో పడవద్దని పొరుగున ఉన్న కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే దయనీయ స్థితికి చేరేకుందపి అన్నారు. త్వరలోనే పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వార కుల్కచర్ల పరిసర ప్రాంతాలకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేయబోతున్నామని తెలిపారు. దళితులు గిరజనులు,బిసి కులాలకు కేసిఆర్ భరోసా ద్వార ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని తెలంగాణలో ఎక్కువ శాతం ఉన్న ముదిరాజులకు అధికారంలోకి రాగానే సిఎం కేసిఆర్ తీపి కబురు అందిస్థారని ఆయన తెలిపారు. ఆసరా పించన్లు పేద బ్రతుకులను రూపు మాపడం కోసం 2వేల నుండి 5వేల వరకు దవల వారీగా అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ముగిసిన నామినేషన్ల పరిశీలన

## జానారెడ్డి నామినేషన్ తిరస్కృతి

### మరి కొందరిదీ అదే పరిస్థితి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్13:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి వివిధ పార్టీల అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లను సోమవారంనాడు అధికారులు స్క్రూటినీ చేశారు. నామినేషన్ల స్క్రూటినీ కార్యక్రమం నియోజకవర్గాల వారీగా జరిగింది. నామినేషన్ పత్రాలు అసంపూర్ణంగా, సరైనా సంతకాలు లేకపోయినా తిరస్కరించారు. ఎక్కువ శాతం స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో కలిపి మొత్తం 4,798 నామినేషన్లు దాఖలయ్యాయి. మొత్తం నామినేషన్ల పరిశీలన అనంతరం నిబంధనలకు అనుగుణంగా లేని వాటిని అధికారులు ≫7

## 17 నుంచి మళ్లీ రాహుల్

≫ రాష్ట్రంలోని ఒక్కొక్క నియజోకవర్గంలో ఒకోక్క ముఖ్యనేత పాల్గొనున్నారు. దీనికి సంబందించిన ప్రణాళికలను పార్టీ సిద్దం చేస్తుంది. వీరితో పాటు చత్తీస్ఘడ్, రాజస్థాన్, కర్ణాటక ముఖ్యమంత్రులు సైతం ప్రచారాలలో పాల్గొనున్నారు. అయితే ప్రస్తుతం 14 మంది డిసిసి అధ్యక్షులు అసెంబ్లీ అభ్యర్థులు బరిలో ఉన్నారు. వీరి స్థానంలో కొత్త వారిని నియమించే అవకాశాలు సైతం ఉన్నాయి. రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా ప్రచారాన్ని మరింత ముమ్మరంగా చేయాలని అగ్రనాయకత్వం రాష్ట్రనాయకత్వానికి సూచించింది.

## ఉమ, స్రవంతి బిఆర్ఎస్‌లోకి

≫ బలహీనవర్గాల ఆడబిడ్డకు ఇటువంటి అన్యాయం జరగడాన్ని తీవ్రంగాఖండిస్తున్నామని చెప్పారు. తన అనుచరులతో కలిసి తుల ఉమ సోమవారం తిరిగి బిఆర్ఎస్‌లో చేరారు.గత హోదా కంటే మరింత సముచిత హోదాను,బాధ్యతలను ఆమెకు అప్పగించి గౌరవించుకుంటామని ఈ సందర్భంగా కెటిఆర్ హామీ ఇచ్చారు. సిఎం కెసిఆర్ సూచన మేరకు స్వయంగా నేనే ఉమక్కకు ఫోన్ చేసి పార్టీలోకి ఆహ్వానించా, నా ఆహ్వానాన్ని మన్నించి పార్టీలోకి రావడం సంతోషం' అని ప్రకటించారు.

**నా సొంత ఇంటికి మళ్లీ వచ్చినట్లు ఉంది: తుల ఉమ**

బిజెపి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని తుల ఉమ మండిపడ్డారు.' నాకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చినట్లే ఇచ్చి దొంగ దారిన ఇంకొకరికి కేటాయించారు. బిజెపి బీసీ ముఖ్యమంత్రిని చేయడం అనేది కల మాత్రమే... అందుకు ఉదాహరణ నేనే' అని పేర్కొన్నారు. 'నాకు చెప్పింది ఒకటి, చేసింది ఇంకొకటి.బిజెపి అగ్రవర్ణాల పార్టీ. కేవలం కింది స్థాయి కార్యకర్తలను మాత్రమే వాడుకుంటుంది.' అనిఆరోపించారు. దీపావళి పండుగ రోజు కాంగ్రెస్ నాయకురాలు పాల్వాయి స్రవంతి బిఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సమక్షంలో ఆమె బిఆర్ఎస్‌లో చేరగా. పార్టీ కండువా కప్పి ఆమెను కెటిఆర్ ఆహ్వానించారు. పాల్వాయి స్రవంతిని ఒకసోదరుడుగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నానని కెటిఆర్తెలిపారు.రాజగోపాల్‌రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బిజెపిలోకి ఎందుకు పోయారో మళ్లీ తిరిగికాంగ్రెస్‌లోకి ఎందుకు చేరిండో ఎవరికి తెలియదన్నారు. కాంగ్రెస్ పార్టీకి యేళ్ల పాటు పార్టీఎత్తుపల్లాలో అండగా నిలిచిన కుటుంబం పాల్వాయి గోవర్ధన్‌రెడ్డిది అని, అలాంటి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ అవమానపరిచిందని ఆరోపించారు. దీపావళి పండుగ రోజు బిఆర్ఎస్‌లో చేరడం తనకు సంతోషంగా ఉందని పాల్వాయి స్రవంతి పేర్కొన్నారు.

# భగ్గుమన్న భవనం



సోమవారం ఘటనాస్థలిలో మంత్రులు కెటిఆర్, తలసాని



మంటలార్పుతున్న ఫైర్ సిబ్బంది



ఘటనాస్థలంలో లభ్యమైన కెమికల్ కంటైనర్లు

≫ నగరంలో సంచలనం రేపిం ది. ప్రమాదం కారణంగా బజార్ ఘాట్ నుంచి నీలోఫర్ ఆసుపత్రికి వెళ్లే మార్గంతో పాటు మరో రెండు మార్గాలను పోలీసులు మూసివేశారు. మంటల కారణంగా 2 గంటల పాటు సమీపంలోని బస్తీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మృతుల్లో నాలుగు రోజుల పసికందు సహా ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వుండగా ఘటనా స్థలంలో 21 మందిని అగ్నిమాపక శాఖ సిబ్బంది కాపాడారు. కాగా ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేయగా దీనిపై వేరుగా విచారణ చేబట్టిన అగ్ని మాపకశాఖ ప్రమాదం జరిగిన భవనానికి ఫైర్ సేఫ్టీ అనుమతి లేవని, రసాయన డ్రమ్ముల కారణంగానే మంటలు చెలరేగాయని తేల్చింది. కాగా ప్రమాద స్థలాన్ని మం త్రులు కెటిఆర్, తలసాని శ్రీనివాస యాదవ్‌లు సందర్శించారు. మృతుల కుటుంబాలకు 5లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లిస్తామని మంత్రి కెటిఆర్ తెలిపారు. కాగా ఈ ప్రమాదంపై గవర్నర్ తమిళిసై, సిఎం కెసిఆర్‌లు తీవ్రదిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ప్రమాదంలో మరణించిన వారికి వారు సంతాపం తెలిపారు. గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని సిఎం కెసిఆర్ అధికారులను ఆదేశించారు. నాంపల్లి ఘటనపై తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నగరంలోని బజార్‌ఘాట్‌లో నీలోఫర్ ఆసుపత్రికి సమీపంలో ఓ అపార్ట్‌మెంట్‌లో సంభవించిన అగ్ని ప్రమాదానికి 9మంది బలయ్యారు. నీలోఫర్ ఆసుపత్రి నుంచి బజార్‌ఘాట్ మార్గంలో గల రామాలయం వెనుక భాగంలో గల నాలుగంతస్తుల భవనంలో ఉదయం 9.15 గంటల సమయంలో సెల్లార్‌లో ఒక్కసారిగా మంట లు చెలరేగాయి. ఈ భవనం సెల్లార్‌లో దాని యజమాని రసాయన డ్రమ్ములను పెద్ద సంఖ్యలో నిలువ వుంచాడు. ఈ రసాయనాలతో కూలర్లలో కొన్ని వస్తువులను అ తికిస్తారు. పంక్చర్ దుకాణాలలో పంక్చర్ అయిన ట్యూబులను జోడించేందుకు వాడే సొల్యూషన్ తరహాలో ఈ రసాయనం వుంది. మండే స్వభావం ఎక్కువగా వుండడంతో మంటల తీవ్రత ఎక్కువగా వుంది. ప్రమాదం జరగడానికి కారణం ఏమిటన్నదీ తెలియనప్పటికీ ఆదివారం రాత్రి దీపావళి సందర్భంగా బాణాసంచా కాల్చిన సమ యంలో కొంతమేర టపాకాయలు సెల్లార్‌లో పడివుంటాయని, దీని కారణంగా ఉదయం మంటలు ఎగిసి వుంటాయని అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. అయి తే సెల్లార్‌లో కారును మరమ్మత్తు చేస్తుండగా మంటలు చెలరేగి అగ్ని ప్రమాదం సంభవించిందని వచ్చిన వార్తలు నిరాధారమని వారు తెలిపారు. కాగా మంటలు చెలరే గిన సమయంలో రసాయన డ్రమ్ములు పెద్ద సంఖ్యలో వుండడంతో మంటలతో పాటు పొగ ఒక ఉదుటన ఉవ్వెత్తున ఎగిసిపడి నాలుగవ అంతస్తు వరకు వ్యాపించింది. దీంతో మొదటి అంతస్తు నుంచి మూడవ అంతస్తు వరకు గల 12 ఫ్లాట్‌లలో అద్దెకు వుంటున్నవారు పొగకారణంగా ఊపిరాడకఉక్కిరిబిక్కిరి అయ్యారు. ఇంతలో అ గ్ని ప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు హుటాహుటిన 12 ఫైర్ ఇంజిన్లను ఘటనా స్థలికి తరలించి రెండు గంటల పాటు శ్రమించి మ ంటను ఆర్పివేశాయి. ఇదే సమయంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది సెల్లార్‌లోని రసాయనాల డ్రమ్ములపై నీళ్లు చల్లి, వాటిని బయటకు తీసుకువచ్చారు. దీంతో పాటు భ వనంలోని ఒకటి,రెండు,మూడవ అంతస్తులో గల 12 ఫ్లాట్ల లో వుంటున్న 21 మందిని రక్షించారు. మొదటి, మూడవ అంతస్తులో పొగ కారణంగా తీవ్ర అస్వస్థతకు గురైన ఏడుగురు తమ గదుల్లోనే స్పృహ కోల్పోగా వారిని అగ్నిమాపక శాఖ సిబ్బంది బయటకు తీసుకురాగా అప్పటికే వారు చనిపోయారు. వీరితో పాటు స్పృహ కోల్పోయిన మరో 12 మందిలో ఇద్దరు ఆసుపత్రికి తరలిస్తుండగా చనిపోయారు. మరో పది మందిని ఉస్మానియా ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. మరణిం చిన వారి వివరాలు ఇలా వున్నాయి. విశ్రాంత వైద్యుడు మహమ్మద్ జకీర్ హుస్సేన్ (66), వ్యాపారి మహమ్మద్ ఆజం (56) రహమన్ సుల్తానా (50) (గృహిణి), ఉపాధ్యాయురాలిగా వున్న నిఖత్ సుల్తానా (50), తాహురా ఫర్వీన్ (35) (గృహిణి). మెడికల్ షాప్ నిర్వాహకుడు హస్బుర్ రహమాన్ (32), ఫైజా సమీనా (26), (విద్యార్థి) తరాబా (13) (విద్యార్థి), మన్వా (6) (విద్యార్థి). గాయపడ్డ వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా వుందని వైద్యులు తెలిపారు. ప్రమాదంలో మరణాలు పెరగడాని కి ఘటనా స్థలంలో విపరీతంగా వచ్చిన పొగ కారణమని అగ్నిమాపక శాఖ తెలిపింది. పొగ పీల్చడంతో స్పృ కోల్పోయిన వారిలో తొమ్మిది మంది మరణించారు. కాగా ఈ ఘటనపై సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక శాఖ డిజి నాగిరెడ్డితో పాటు సెంట్రల్ జోన్ డిసిపి వెంకటేశ్వర్లుతో పాటు ఇతర అధికారులు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితులను పర్యవేక్షించారు. ఈ ప్రమాదంపై అగ్నిమాపక శాఖ డిజి నాగిరెడ్డి మాట్లాడుతూ ఈ భవనానికి ఎలాంటి ఫైర్ సేఫ్టీ అనుమతులు లేవని తెలిపారు. రసాయన నిలువలు సెల్లార్‌లో వుండడంవల్ల వాటిలో చెలరేగిన మంటల వల్లే ప్రమాదం జరిగిందని ఆయన అన్నారు. ప్రమాదం తెలిసిన వెంటనే తమ సిబ్బంది రంగంలో దిగి స్వల్ప వ్యవధిలోనే మంటలను అదుపులోకి తెచ్చారని ఆయన తెలిపారు. ఈ ఘటనపై అగ్నిమాపక శాఖ కేసు నమోదు చేసుకుని విచార ణ చేబట్టిందని ఆయన తెలిపారు. కాగా ఇదే ఘటనపై పోలీసు శాఖ వేరుగా ఐపిసి 285, 286తో పాటు పేలుడు పదార్థాల చట్టం సెక్షన్ 9 క్లాజ్ బి కింద కేసు న మోదు చేసి విచారణ చేబట్టింది.

**మృతుల కుటుంబాలకు ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా**

ఇదిలావుండగా బజార్‌ఘాట్ అగ్ని ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే ఎన్నికల ప్రచారంలో వున్న మంత్రులు కెటిఆర్, తలసాని శ్రీనివాస యాదవ్‌లు తమ కార్యక్రమాలను రద్దు చేసుకుని ఘటనా స్థలికి చేరుకున్నారు. వీరికి ఫైర్ సర్వీస్, పోలీసు అధికారులు ప్రమాదం గురించి వివరించారు. అనంతరం దీనిపై మంత్రి కెటిఆ ర్ మాట్లాడుతూ ఈ ప్రమాదం దురదృష్టకరమని అన్నారు. ఈ ఘటనపై పోలీసు, ఫైర్ సర్వీస్ విభాగాలు విచారణ చేస్తున్నాయని అన్నారు, సెల్లార్‌లో రసాయన డ్రమ్ములు నిలువ వుంచడంపై విచారిస్తారని, ఇటువంటివి మరోసారి జరగకుండా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ ప్రమాదంలో మరణించిన వారికి ఐదు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామని, గాయపడ్డ వారికి ఉస్మానియా ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు అందేలా చూస్తామని ఆయన వెల్లడించారు. హోమ్ మంత్రి మహమద్ అలీ సందర్శించారు. కాగా ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సందర్శించారు. సర్కారు నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపించారు. బజార్‌ఘాట్‌లో అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని సిపిఐ జాతీయ నాయకుడు నారాయణ, కాంగ్రెస్ నాయకుడు అజారుద్దీన్‌లు సందర్శించారు. మృతుల కుటుంబాలకు ఐదు లక్షల రూపాయలకు బదులు 50 లక్షల రూపాయలు చెల్లించాలని నారాయణ డిమాండ్ చేశారు. నాంపల్లిలో చోటు చేసుకున్న ఘోర అగ్ని ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాంపల్లిలోని కెమికల్ గోడౌన్‌లో జరిగినప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. మృతి చెందిన వారికి సంతాపాన్ని, వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ. 20 లక్షలు అందించాలని డిమాండ్ చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 14-11-2023, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీక మాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
కార్తీక శు.పాడ్యమి మ.2.36
అనూరాధ రా.3.24
వ.ఉ.7.23-8.59, దు.రా.8.27-9.12
2) రా.10.36-11.26
శుభసమయం ఉ.10.40-11.30,స్వాతి కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** స్పెక్యులేషన్‌కు కావాలనే దూరంగా ఉంటారు. ఆర్థిక స్థితిగతులపైన దృష్టిని సారిస్తారు.

**వృషభం :** సంతాన పురోభివృద్ధి మనస్సంతోషానికి కారణం అవుతుంది. వాహనయోగ సూచన

**మిథునం :** విదేశీయాన వ్యవహారాలు సానుకూలపడతాయి. ఆరోగ్యపరంగా జాగ్రత్తలు అవసరం.

**కర్కాటకం :** కీలక వ్యవహారాలలో ఏర్పడిన ప్రతిబంధకాలు తొలగిపోతాయి. ధనలాభం.

**సింహం :** ఆధ్యాత్మిక సంబంధమైన కార్యక్రమాలలో పాల్గొంటారు. మౌనాన్ని ఎక్కువగా పాటిస్తారు.

**కన్య :** చెల్లింపులకు గాను వత్తిడి అధికమవుతుంది. సన్నిహిత వర్గం వలన లబ్ది పొందగలుగుతారు.

**తుల :** ఆదాయ మార్గాలను వృద్ధి చేసుకోవడానికి గాను క్రొత్త ప్రణాళికలను రూపొందించుకుంటారు.

**వృశ్చికం :** ఉపకారానికి ప్రత్యుపకారం లభిస్తుంది.మధ్యవర్తి వ్యవహారాలు లాభిస్తాయి.

**ధనుస్సు :** మాట మీద నిలబడే వ్యక్తిగా పేరును పొందుతారు. మార్పులను ఆమోదించరు.

**మకరం :** న్యాయపరమైన వివాదాలకు సంబంధించి కొన్ని ఋజువులు లభిస్తాయి.

**కుంభం :** అదృష్టాని కన్నా కృషిని ఎక్కువగా నమ్ముకుంటారు. చతుర సంభాషణలు సాగిస్తారు.

**మీనం :** అనుకూలమైన ఉత్తర్వులను అందుకుంటారు. తనఖాలు ప్రధాన ప్రస్తావనాంశాలవుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:12/11/23

DAY - SINGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 913985
2nd Prize Rs.7000/- 93219
3rd Prize Rs.3500/-
14620 23100 27375 39930 52825
57171 66400 80723 85148 92451
4th Prize Rs.200/-
0787 2122 4328 4443 5582 5666 6223
7297 9422 9563
5th Prize Rs.100/-
0270 0362 0741 3696 3828 6065 6969
7302 7379 7736
6th Prize Rs.50/-
0214 2207 3732 5367 6541 7329 8300
0239 2290 3888 5424 6548 7347 8355
0340 2379 4115 5443 6615 7387 8419
0414 2619 4250 5628 6616 7422 8746
0445 3069 4257 5665 6660 7469 8811
0541 3116 4454 5828 6732 7691 8987
0784 3148 4473 6008 7002 7785 9480
0811 3490 4539 6047 7028 7828 9537
0862 3500 4613 6104 7055 7840 9709
1191 3518 4622 6108 7060 7914 9792
1201 3522 4640 6144 7107 7998
1229 3535 4648 6210 7134 8078
1901 3540 4825 6214 7208 8142
1995 3709 4904 6477 7283 8148
2147 3715 5275 6527 7322 8205

DAY - KUIL SERIES Dr No:212
1st Prize Rs.100000/- 461749
2nd Prize Rs.7000/- 25226
3rd Prize Rs.3500/-
04585 05360 28404 34617 54156
66231 70623 89089 93553 95341
4th Prize Rs.200/-
2153 2970 3840 5135 5450 6789 7493
7866 8287 9462
5th Prize Rs.100/-
0178 1754 1974 3853 5780 5984 6872
8096 9142 9155
6th Prize Rs.50/-
0021 1431 2628 4237 5882 7506 8869
0082 1513 2631 4286 5890 7561 8881
0441 1555 2833 4493 5917 7601 9066
0637 1576 2906 4566 5918 7640 9103
0655 1645 2921 5025 6114 7686 9465
0679 1672 2926 5052 6225 7702 9610
0892 1700 2930 5063 6237 7790 9790
0908 1708 2957 5310 6466 7792 9817
0962 1790 3047 5317 6845 7913 9905
0991 1845 3075 5324 6866 8008 9932
1076 1920 3099 5346 6925 8080
1112 2052 3643 5477 6926 8272
1225 2188 3721 5706 7128 8420
1273 2388 4107 5735 7309 8423
1424 2496 4231 5878 7350 8802

### ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:12/11/23

DAY - ROSA SERIES Dr No:212
1st Prize Rs.100000/- 857518
2nd Prize Rs.7000/- 51889
3rd Prize Rs.3500/-
07120 29989 35143 36409 43119
59660 66181 80698 82362 85628
4th Prize Rs.200/-
3039 3605 4846 5141 5855 5932 7219
8037 8753 8796
5th Prize Rs.100/-
0280 0951 1066 2449 2647 3260 4872
5120 7241 9435
6th Prize Rs.50/-
0025 1818 2795 4458 5737 7607 8611
0095 1832 2909 4666 5820 7683 8740
0148 1983 2924 4713 5837 7696 8924
0156 2040 3041 4738 6027 7863 9075
0211 2058 3159 4740 6120 7937 9364
0320 2154 3221 4891 6189 8090 9546
0411 2227 3269 4931 6472 8152 9632
0512 2306 3331 5021 6628 8165 9820
0827 2339 3563 5099 6786 8228 9834
0893 2526 3600 5308 6907 8252 9880
0912 2539 3963 5397 6928 8415
1040 2621 3979 5431 7070 8483
1478 2629 4102 5534 7079 8490
1556 2707 4108 5609 7275 8519
1711 2787 4169 5649 7319 8563

DAY - DEAR SERIES Dr No:212
1st Prize Rs.100000/- 972176
2nd Prize Rs.7000/- 78094
3rd Prize Rs.3500/-
04419 29738 30853 56386 59487
74075 80389 91045 93270 97712
4th Prize Rs.200/-
1423 2391 2544 3138 3715 3972 5934
6959 8464 9971
5th Prize Rs.100/-
0182 0609 0937 1274 5909 6022 6943
7626 7675 7709
6th Prize Rs.50/-
0005 1188 2734 3842 5403 6941 8171
0024 1221 2791 3853 5503 7014 8348
0029 1223 2792 3866 5672 7079 8406
0167 1224 2846 3971 5679 7382 8570
0258 1271 2924 4029 5695 7405 9005
0328 1364 3000 4066 5778 7457 9018
0396 1830 3200 4192 5984 7520 9029
0426 1944 3213 4265 6013 7546 9366
0467 2344 3218 4306 6046 7916 9443
0491 2509 3244 4767 6136 7981 9882
0909 2522 3273 4883 6391 7983
0920 2559 3419 4993 6410 8005
0972 2615 3733 5142 6419 8020
1026 2618 3736 5170 6887 8037
1104 2636 3738 5359 6932 8126

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:13/11/23

DAY - SINGAM SERIES Dr No:213
1st Prize Rs.100000/- 637723
2nd Prize Rs.7000/- 24519
3rd Prize Rs.3500/-
09796 18741 22610 25858 31598
38733 50772 56413 60598 74364
4th Prize Rs.200/-
1730 2609 2836 4165 5312 7206 8208
8684 8772 9512
5th Prize Rs.100/-
0948 1026 1623 2133 3852 7030 7577
7583 8463 9843
6th Prize Rs.50/-
0005 1745 3519 4645 5984 7133 9381
0058 1916 3613 4750 6030 7154 9409
0069 2179 3638 4784 6328 7312 9440
0081 2332 3639 4883 6357 7464 9520
0112 2353 3675 4942 6360 7754 9785
0408 2495 4009 5033 6430 7769 9808
0497 2551 4022 5066 6472 7809 9906
0664 2991 4167 5167 6499 8495 9927
0785 3088 4308 5287 6700 8742 9952
0857 3099 4401 5659 6802 8879 9994
1017 3151 4410 5662 6832 8884
1136 3168 4501 5675 6859 9014
1164 3225 4538 5773 6862 9045
1532 3353 4539 5804 6930 9139
1609 3357 4627 5849 6958 9229

DAY - KUIL SERIES Dr No:213
1st Prize Rs.100000/- 938885
2nd Prize Rs.7000/- 44965
3rd Prize Rs.3500/-
06599 35981 45164 60251 71386
73550 78048 84330 93320 95596
4th Prize Rs.200/-
0790 2081 2353 2469 4462 4994 5543
7301 8065 8337
5th Prize Rs.100/-
0178 0563 0572 0576 0600 1975 3091
4562 5580 5956
6th Prize Rs.50/-
0059 1239 2396 4012 5660 7669 9426
0071 1251 2476 4013 5810 7680 9493
0139 1348 2482 4189 6000 7691 9596
0204 1432 2598 4197 6018 7936 9605
0302 1524 2609 4387 6064 8032 9633
0334 1573 2745 4449 6329 8280 9644
0423 1712 2791 4691 6401 8329 9690
0603 1737 2813 4754 6751 8439 9829
0640 1869 3067 4764 6839 8542 9835
0803 1959 3112 4836 6962 8643 9887
0804 1966 3356 4960 7245 8760
0927 2135 3470 5168 7394 9190
0975 2153 3505 5239 7437 9207
1047 2207 3641 5265 7630 9242
1099 2364 3917 5477 7663 9296

### ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:13/11/23

DAY - ROSA SERIES Dr No:213
1st Prize Rs.100000/- 587139
2nd Prize Rs.7000/- 97873
3rd Prize Rs.3500/-
18376 18937 36757 39472 57453
62184 80798 90683 93836 99070
4th Prize Rs.200/-
1392 3482 3827 5087 5479 6556 7546
7571 8271 9416
5th Prize Rs.100/-
1282 2885 4962 5879 5989 6527 8542
8967 9022 9705
6th Prize Rs.50/-
0150 2100 4169 5397 6539 7596 8826
0154 2290 4357 5415 6620 7714 8830
0226 2475 4362 5504 6654 7836 9394
0313 2600 4430 5655 6773 7907 9520
0765 2829 4527 5660 6785 7955 9595
0789 3057 4619 5690 6912 7989 9599
1098 3091 4755 5871 6947 8026 9708
1209 3096 4870 5880 6989 8097 9779
1216 3105 4889 6025 7033 8321 9960
1443 3348 5009 6077 7058 8415 9962
1480 3594 5026 6081 7196 8419
1698 3787 5108 6181 7278 8516
1882 3791 5229 6277 7337 8565
1976 3913 5231 6492 7379 8574
2061 4009 5345 6520 7390 8700

DAY - DEAR SERIES Dr No:213
1st Prize Rs.100000/- 455842
2nd Prize Rs.7000/- 03985
3rd Prize Rs.3500/-
01976 06299 09295 20509 22024
32939 70079 72629 78248 86145
4th Prize Rs.200/-
0004 0074 0385 2234 3194 4219 7396
7516 8257 8975
5th Prize Rs.100/-
0312 0789 0990 1395 3454 5847 6346
7624 8021 8158
6th Prize Rs.50/-
0100 0931 1846 3136 4893 6238 8340
0110 0993 1920 3252 4922 6328 8621
0136 1057 1932 3434 4932 6386 8663
0212 1066 2013 3504 5126 6391 8695
0257 1134 2181 3675 5212 6544 8806
0396 1139 2212 3695 5242 7187 9054
0595 1181 2311 3820 5289 7243 9109
0598 1189 2321 3993 5346 7310 9383
0688 1198 2383 3997 5575 7408 9398
0691 1631 2511 4133 5785 7554 9587
0694 1726 2590 4228 5822 7689
0774 1750 2615 4301 5832 7750
0795 1768 2832 4431 5950 7792
0882 1781 2845 4622 6067 7795
0930 1784 2875 4652 6212 8314

### THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:12/11/23

DAY - THANGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 457927
2nd Prize Rs.7000/- 54420
3rd Prize Rs.3500/-
08463 08499 16383 18933 38782
40257 48999 51369 59350 83737
4th Prize Rs.200/-
3888 5671 7108 7455 7752 8005 8371
8604 8957 9804
5th Prize Rs.100/-
1845 2584 3529 5218 5327 5856 7504
8109 9035 9049
6th Prize Rs.50/-
0020 1336 2923 4415 5626 7522 9053
0025 1344 2941 4520 5643 7659 9066
0042 1346 3312 4599 5692 8190 9105
0137 1514 3324 4912 5903 8199 9111
0248 1590 3353 4980 6130 8354 9127
0300 1592 3549 5018 6385 8455 9249
0345 1672 3643 5021 6439 8465 9540
0356 1773 3710 5156 6486 8557 9756
0357 2050 3775 5213 6744 8845 9858
0457 2066 3805 5221 6937 8867 9981
0514 2090 3856 5236 7035 8908
0519 2460 3953 5239 7234 8923
0579 2656 3990 5412 7314 8981
0676 2687 4097 5532 7323 8993
1301 2800 4320 5600 7448 8995

DAY - VAIRAM SERIES Dr No:71
1st Prize Rs.50000/- 513442
2nd Prize Rs.7000/- 82380
3rd Prize Rs.3500/-
02729 11099 11291 11371 36301
53774 67141 68747 73633 83036
4th Prize Rs.200/-
2172 2621 2693 3152 3609 3911 4643
7526 8101 9785
5th Prize Rs.100/-
1947 2743 3203 3453 5759 6343 7340
8373 8886 8968
6th Prize Rs.50/-
0106 1537 3107 4751 6152 7251 8768
0195 1644 3174 5125 6212 7283 8810
0241 1777 3394 5247 6225 7507 8829
0439 1802 3676 5251 6234 7508 8891
0501 1916 3771 5256 6247 7651 9255
0549 1956 3844 5305 6421 7862 9351
0634 2167 3851 5409 6496 7885 9525
0892 2360 3897 5533 6532 7966 9528
0894 2421 3998 5585 6550 7970 9548
0948 2595 4139 5632 6609 8018 9672
0990 2641 4410 5733 6706 8141
1068 2661 4416 5917 6722 8417
1088 2686 4419 5960 6739 8489
1343 2986 4472 6079 6791 8577
1349 3058 4557 6150 6932 8681

### NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:12/11/23

DAY - NALLANERAM SERIES Dr No:212
1st Prize Rs.50000/- 875669
2nd Prize Rs.7000/- 13493
3rd Prize Rs.3500/-
09717 16704 26638 41470 42590
55710 62597 64244 78966 89524
4th Prize Rs.200/-
0241 1138 1437 2000 2632 6651 7818
8709 9257 9676
5th Prize Rs.100/-
0854 1291 1400 5442 5610 7555 8167
8513 8883 9088
6th Prize Rs.50/-
0024 2427 4241 5261 6721 8358 9133
0161 2446 4280 5271 6828 8490 9203
0321 2490 4383 5280 6869 8555 9278
0554 2491 4405 5320 6900 8591 9349
0576 2578 4487 5496 7000 8601 9546
0664 2971 4687 5594 7021 8684 9626
0798 3293 4734 5661 7255 8738 9750
1000 3402 4755 5730 7541 8750 9770
1380 3437 4857 5791 7581 8779 9837
1406 3463 4981 6006 7695 8824 9949
1701 3528 5011 6138 7776 8845
1882 3643 5019 6200 8000 8858
1910 3687 5037 6207 8058 8891
2013 3706 5060 6605 8209 8951
2223 3821 5219 6710 8333 8987

DAY - MANI SERIES Dr No:71
1st Prize Rs.50000/- 532510
2nd Prize Rs.7000/- 31126
3rd Prize Rs.3500/-
03160 08435 20319 23291 26378
34305 39004 57492 82014 89821
4th Prize Rs.200/-
0125 1901 1959 1989 2056 2401 3145
3152 3437 5705
5th Prize Rs.100/-
1456 1677 2369 2686 4197 4307 5649
8087 8563 9817
6th Prize Rs.50/-
0084 1386 3552 4808 6211 7487 9183
0118 1464 3579 5047 6518 7528 9353
0277 1653 3615 5238 6546 7657 9361
0642 1815 3662 5293 6928 7715 9504
0738 1888 3672 5419 6931 7796 9581
0766 1944 3792 5572 6994 7797 9620
0824 2141 4081 5599 7053 7842 9745
0924 2441 4159 5849 7093 8141 9768
0996 2517 4259 5868 7097 8166 9808
1060 2648 4360 5958 7261 8194 9905
1105 2806 4363 5978 7329 8224
1123 2878 4386 5991 7356 8334
1146 3077 4608 6049 7380 8660
1228 3094 4659 6065 7388 8807
1299 3525 4768 6142 7458 8809

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:13/11/23

DAY - THANGAM SERIES Dr No:213
1st Prize Rs.100000/- 836571
2nd Prize Rs.7000/- 81736
3rd Prize Rs.3500/-
16523 18360 33570 39441 52291
79579 80615 90328 91784 93469
4th Prize Rs.200/-
0521 0665 1344 1707 1989 2416 5544
6388 6653 8510
5th Prize Rs.100/-
0594 0768 1020 2224 2827 5756 5807
6483 7147 7786
6th Prize Rs.50/-
0023 1499 3432 4775 6377 7968 9244
0031 1593 3511 4982 6445 8102 9305
0132 1633 3592 5042 6529 8179 9416
0176 1645 3608 5050 6548 8213 9417
0274 1677 4141 5312 6761 8301 9431
0318 1958 4216 5380 6813 8548 9509
0542 2165 4255 5635 6830 8555 9529
0693 2196 4298 5703 7001 8576 9827
0769 2316 4306 5715 7163 8636 9884
1100 2511 4550 6011 7206 8876 9975
1101 2566 4599 6034 7265 8882
1189 2762 4637 6066 7537 8924
1194 2828 4676 6077 7579 8938
1318 2934 4734 6220 7751 8945
1470 3053 4738 6318 7871 9175

DAY - VAIRAM SERIES Dr No:72
1st Prize Rs.50000/- 527274
2nd Prize Rs.7000/- 65478
3rd Prize Rs.3500/-
16545 31841 35706 39630 41442
50696 58117 79124 92806 93060
4th Prize Rs.200/-
0373 1213 2262 2636 3007 3560 7185
7660 8714 9459
5th Prize Rs.100/-
0301 1218 3237 3245 4154 4526 5354
5946 9076 9615
6th Prize Rs.50/-
0032 1707 3005 4444 5657 7090 9269
0287 1750 3132 4482 5753 7242 9301
0497 1883 3166 4861 5897 7666 9366
0603 1950 3187 4993 6049 7683 9473
0619 1970 3289 5059 6143 7777 9478
0658 1993 3383 5062 6210 7796 9500
0728 2084 3752 5199 6227 7903 9550
1036 2102 3826 5212 6400 7979 9568
1071 2217 3863 5371 6517 7995 9755
1144 2448 4027 5436 6551 8073 9980
1249 2706 4245 5448 6729 8106
1308 2712 4280 5465 6789 8318
1312 2791 4285 5469 6804 8898
1377 2800 4286 5527 6872 8929
1491 2946 4388 5591 7013 8931

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:13/11/23

DAY - NALLANERAM SERIES Dr No:213
1st Prize Rs.50000/- 443995
2nd Prize Rs.7000/- 47758
3rd Prize Rs.3500/-
03960 13751 22347 46933 68613
70291 72295 83343 90249 91810
4th Prize Rs.200/-
0217 0351 0957 2094 2362 4799 5493
5766 6769 9678
5th Prize Rs.100/-
0685 0803 2756 3196 3755 4683 5380
7303 8189 8696
6th Prize Rs.50/-
0105 1971 3369 5135 6337 7432 9012
0177 1983 3431 5194 6538 7535 9143
0198 1985 3534 5268 6575 7593 9169
0289 2274 3576 5324 6624 7659 9214
0577 2282 3676 5376 6676 8005 9345
0774 2396 3860 5384 6854 8109 9357
0824 2404 3878 5624 6906 8121 9442
0874 2428 4281 5712 6952 8205 9518
0941 2615 4334 5851 6963 8255 9693
1139 2653 4510 5876 6968 8291 9978
1274 2695 4794 5882 6970 8422
1294 2729 4808 5990 7080 8593
1309 2943 4978 6311 7090 8720
1903 3041 4979 6312 7192 8772
1915 3091 4982 6335 7311 8901

DAY - MANI SERIES Dr No:72
1st Prize Rs.50000/- 527184
2nd Prize Rs.7000/- 94892
3rd Prize Rs.3500/-
06572 07618 18912 23849 33855
35198 43826 46536 68175 68862
4th Prize Rs.200/-
1269 1294 1417 3613 4331 4814 5242
6495 7637 8890
5th Prize Rs.100/-
2096 2230 4531 5815 5909 6504 7278
8285 8370 8547
6th Prize Rs.50/-
0156 2349 3511 4656 6130 7911 9332
0194 2383 3580 4671 6138 8124 9354
0277 2466 3582 4758 6159 8127 9406
0456 2705 3656 4846 6201 8173 9450
0503 2912 3771 5246 6312 8185 9509
0516 2965 3780 5261 6386 8267 9538
0718 2973 3806 5408 6678 8272 9751
0828 3044 3942 5527 6718 8479 9756
0863 3047 4149 5597 6835 8634 9785
1122 3201 4173 5639 7029 8658 9920
1273 3202 4217 5668 7163 8708
1596 3217 4304 5681 7333 8860
1719 3311 4403 5701 7757 8966
1879 3367 4426 5831 7758 9063
2088 3509 4636 5878 7886 9142

### KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:12/11/23

DAY - KUMARAN SERIES Dr No:212
1st Prize Rs.50000/- 124775
2nd Prize Rs.7000/- 43507
3rd Prize Rs.3500/-
00723 19022 22059 24199 35083
35566 41653 49947 51473 93766
4th Prize Rs.200/-
0069 0089 1173 1191 2235 3053 5806
6197 7405 8993
5th Prize Rs.100/-
0593 1353 2135 3268 3722 3812 5070
5118 5150 6842
6th Prize Rs.50/-
0044 1471 2842 4200 5714 7219 8870
0093 1659 2901 4410 5739 7257 9043
0109 2060 3067 4489 5795 7571 9268
0122 2068 3291 4549 5847 7674 9294
0138 2192 3294 4684 5910 7718 9487
0150 2264 3340 4784 5918 7737 9538
0301 2358 3483 5139 6050 7739 9558
0447 2388 3670 5166 6136 8108 9752
0721 2389 3716 5200 6222 8169 9802
0722 2395 3787 5289 6525 8344 9916
0821 2411 3999 5425 6619 8411
1081 2461 4037 5490 6671 8449
1108 2608 4114 5543 6743 8735
1172 2644 4181 5601 6878 8769
1463 2829 4195 5628 7074 8770

DAY - VISHNU SERIES Dr No:212
1st Prize Rs.50000/- 935444
2nd Prize Rs.7000/- 53833
3rd Prize Rs.3500/-
08272 18116 24087 25805 36338
49917 51030 63057 83996 91141
4th Prize Rs.200/-
1062 2746 2893 3129 3260 3869 4613
6478 7404 8431
5th Prize Rs.100/-
0035 1476 3266 3793 4030 4963 7447
9308 9779 9833
6th Prize Rs.50/-
0080 1632 3627 4758 5907 7433 9148
0492 2072 3713 4760 6127 7446 9353
0620 2073 3827 4800 6158 7479 9433
0648 2202 3928 4991 6190 7513 9449
0815 2238 3947 5072 6357 7572 9480
0836 2291 4010 5205 6359 7937 9591
0860 2416 4171 5297 6398 8197 9692
1048 2734 4206 5366 6424 8423 9819
1103 2899 4222 5404 6577 8709 9881
1155 2930 4225 5679 6581 8833 9971
1161 3291 4316 5699 6726 8862
1205 3340 4338 5740 6795 9013
1317 3362 4374 5793 6891 9042
1415 3507 4482 5840 7124 9100
1433 3521 4668 5884 7208 9145

### SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:12/11/23

SWARNALAXMI SERIES Dr No:212
1st Prize Rs.50000/- 347633
2nd Prize Rs.7000/- 58308
3rd Prize Rs.3500/-
14832 25581 36405 47122 47955
58800 69812 82192 82417 93529
4th Prize Rs.200/-
0879 1151 2130 3427 4560 5657 6731
7447 8083 8862
5th Prize Rs.100/-
0058 0538 2414 4223 5253 5635 5819
6912 7072 8944
6th Prize Rs.50/-
0083 1443 3170 4592 6565 7615 8987
0091 1961 3187 4620 6596 7793 9003
0219 1968 3262 4646 6630 7911 9009
0316 1982 3279 4758 6751 7984 9224
0385 1993 3352 4789 6895 8099 9351
0694 2104 3384 4884 6962 8137 9485
0719 2545 3527 5215 7128 8284 9564
0754 2612 3528 5234 7161 8300 9654
0774 2857 3573 5295 7178 8369 9768
0985 2863 3761 5313 7212 8375 9991
1025 2864 3793 5587 7360 8537
1053 2898 4315 5699 7432 8559
1244 3062 4443 5917 7482 8871
1277 3068 4469 6038 7506 8942
1362 3141 4570 6359 7557 8961

DAY - LION SERIES Dr No:71
1st Prize Rs.50000/- 249361
2nd Prize Rs.7000/- 92601
3rd Prize Rs.3500/-
13236 13530 24459 35600 46772
57347 57903 68599 79571 81730
4th Prize Rs.200/-
2115 2545 2587 2747 2905 4425 6854
7977 8879 8986
5th Prize Rs.100/-
0225 1479 2341 4622 5042 5873 7493
7529 9226 9934
6th Prize Rs.50/-
0088 1626 3533 4789 6223 7409 8593
0191 1732 3570 4981 6294 7460 8617
0241 1951 3687 5156 6437 7594 8832
0244 1955 3760 5196 6670 7610 9058
0297 2118 3761 5216 6675 7640 9242
0315 2285 3787 5217 6726 7666 9273
0586 2357 3927 5318 6806 7714 9535
0698 2467 4013 5333 6969 7860 9736
0846 2488 4092 5422 7038 7873 9881
1147 2494 4098 5592 7092 7959 9989
1187 2523 4260 5798 7187 7984
1226 2578 4364 5854 7212 8006
1283 2627 4410 6116 7349 8151
1307 2628 4599 6179 7377 8259
1519 2780 4679 6203 7404 8308

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:13/11/23

DAY - KUMARAN SERIES Dr No:213
1st Prize Rs.50000/- 173539
2nd Prize Rs.7000/- 35987
3rd Prize Rs.3500/-
12096 21928 41218 42592 59662
64517 66575 68953 82092 95340
4th Prize Rs.200/-
0549 0949 3036 3243 4437 7036 8415
8508 9261 9443
5th Prize Rs.100/-
0538 1829 4204 4426 5226 5594 5762
6626 6678 9165
6th Prize Rs.50/-
0006 2050 3578 4901 6882 8414 9213
0194 2055 3619 4992 7201 8473 9239
0281 2189 3742 5207 7206 8486 9284
0378 2210 3788 5270 7349 8487 9314
0407 2624 4108 5346 7389 8526 9348
0578 2634 4123 5373 7552 8588 9487
0682 2731 4130 5422 7572 8656 9527
0710 2808 4314 5566 7666 8730 9693
0728 2902 4344 5776 7673 8958 9784
0885 3011 4494 5880 7680 8979 9893
0950 3039 4639 6130 7780 8985
1495 3120 4651 6189 7842 9025
1721 3213 4723 6384 8028 9062
1731 3264 4757 6590 8334 9075
1834 3364 4864 6658 8370 9195

DAY - VISHNU SERIES Dr No:213
1st Prize Rs.50000/- 647283
2nd Prize Rs.7000/- 78420
3rd Prize Rs.3500/-
10529 24110 33796 44181 49019
52630 66698 76397 93904 96366
4th Prize Rs.200/-
0736 1137 2516 3157 5868 6087 7203
8354 8678 9352
5th Prize Rs.100/-
1580 4261 4347 4433 5177 5266 7280
7901 9479 9974
6th Prize Rs.50/-
0001 1867 3116 4518 5504 6991 8708
0109 1943 3320 4555 5567 6996 8804
0112 2178 3424 4710 5574 7085 8962
0172 2182 3450 4785 5717 7091 9090
0261 2246 3586 4788 6362 7118 9144
0379 2589 3649 4812 6392 7136 9248
0391 2666 3768 4915 6528 7144 9284
0548 2757 3815 4937 6618 7420 9713
0834 2802 3883 5070 6665 7584 9788
0964 2850 3939 5076 6680 7703 9894
1181 2895 4187 5235 6747 7730
1195 2946 4249 5251 6801 8085
1526 2953 4503 5330 6877 8461
1578 2964 4509 5456 6883 8630
1793 3019 4511 5485 6929 8676

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:13/11/23

DAY - SWARNALAXMI SERIES Dr No:213
1st Prize Rs.50000/- 241471
2nd Prize Rs.7000/- 96289
3rd Prize Rs.3500/-
12575 13423 22366 34742 48562
51386 52954 77060 84693 94075
4th Prize Rs.200/-
3601 4642 5473 5538 7755 7890 8492
9728 9766 9935
5th Prize Rs.100/-
1102 1459 1865 1991 3293 5068 7154
7875 8319 8606
6th Prize Rs.50/-
0246 1059 2417 3821 5926 7506 8845
0346 1201 2536 3854 5929 7595 9148
0433 1279 2615 4103 5995 7639 9165
0453 1323 2638 4274 5996 7681 9204
0520 1342 2654 4376 6069 7736 9289
0569 1768 2718 4437 6348 7753 9503
0692 1853 3027 4452 6434 7754 9722
0724 2010 3445 4587 6746 8013 9791
0744 2072 3515 4888 6926 8117 9961
0800 2100 3575 4950 7052 8164 9982
0831 2192 3646 4996 7085 8384
0846 2198 3731 5436 7142 8528
0855 2299 3735 5623 7385 8604
0989 2361 3798 5680 7386 8743
1030 2365 3805 5921 7479 8836

DAY - LION SERIES Dr No:72
1st Prize Rs.50000/- 638993
2nd Prize Rs.7000/- 49375
3rd Prize Rs.3500/-
14544 26370 39097 47585 55978
64889 85321 91472 94937 95236
4th Prize Rs.200/-
1240 3318 3398 3488 3852 4616 6477
8188 8522 9827
5th Prize Rs.100/-
1104 2801 3291 4586 5365 6406 7115
7618 9128 9361
6th Prize Rs.50/-
0031 0813 2332 3481 5328 7619 9141
0043 0818 2432 3732 5673 7852 9230
0131 0855 2444 4152 5870 7927 9501
0149 0977 2769 4201 6468 7934 9543
0282 1005 2889 4273 6609 7999 9557
0332 1248 2920 4350 6792 8012 9582
0366 1290 3005 4545 6812 8039 9631
0473 1427 3059 4680 6920 8255 9659
0491 1581 3077 4713 7013 8311 9698
0502 1816 3078 4874 7384 8552 9922
0540 1840 3184 5003 7400 8570
0563 1937 3195 5028 7428 8689
0644 2012 3198 5045 7513 8845
0655 2030 3401 5050 7571 8903
0739 2126 3416 5263 7582 8960

## బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం

### రెండు రోజుల్లో మరో అల్పపీడనం

### తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ప్రస్తుతం ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఇది బంగాళాఖాతం ఆగ్నేయం-నైరుతి దిశగా కేంద్రీకృతమై ఉంది. పశ్చిమం-మధ్య బంగాళాఖాతం వైపు అల్పపీడనం క్రమంగా విస్తరిస్తుందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ ఉపరితల ఆవర్తనం ఈ నెల 15వ తేదీ నాటికి అల్పపీడనంగా బలపడనుంది. కాగా ఒకటి రెండు రోజుల్లో ఆగ్నేయ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనున్నట్లు తెలియచేసింది. వీటి ప్రభావంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అక్కడక్కడా ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే వీలుందని తెలిపింది. తెలంగాణలోని వివిధ ప్రాంతాలతో పాటు, ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో వీటి ప్రభావం ఉంటుందని పేర్కొంది.

## అలంపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి విజయుడుపై ఇసికి కాంగ్రెస్ నేతల ఫిర్యాదు

### ఆయన నామినేషన్‌ను పెండింగ్‌లో ఉంచాలి: నిరంజన్

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** అలంపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి విజయుడిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నేతలు ఈసికి ఫిర్యాదు చేశారు. అలంపూర్ బిఆర్ఎస్ విజయుడు పుల్లూరులో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ అన్నారు. ప్రస్తుతం ఆయన ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్నాడని, ఆయన రాజీనామా చేసినట్లుగా గానీ, రాజీనామా ఆమోదం అయినట్లు సమాచారం లేదన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సంపత్‌కుమార్ అభ్యంతరం వ్యక్తం చేశాడన్నారు. విజయుడు నామినేషన్ విజయంపై తాము ఎన్నికల అధికారి ఫిర్యాదు చేశామన్నారు. విజయుడుపై పూర్తి సమాచారం వచ్చే వరకు ఆ నామినేషన్‌ను పెండింగ్‌లో పెట్టాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తుందన్నారు.

## ఇద్దరు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తుల బదలీ

### జస్టిస్ సుమలత కర్ణాటకకు, జస్టిస్ సుధీర్‌కుమార్ మద్రాస్ హైకోర్టుకు..

### ఇతర రాష్ట్రాలకు చెందిన మరో ముగ్గురు జడ్జిలు కూడా..

### కేంద్ర న్యాయ శాఖ సహాయమంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ వెల్లడి

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** దేశంలోని పలు హైకోర్టులలో పని చేస్తున్న ఐదుగురు న్యాయమూర్తులను బదలీ చేస్తూ కేంద్ర ప్రభుత్వం సోమవారం నిర్ణయం తీసుకుంది. కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి (ఇంచార్జ్) అర్జున్‌రామ్ మేఘ్వాల్ ఈ విషయాన్ని ఎక్స్(ట్విట్టర్) వేదికగా వెల్లడించారు. ఇద్దరు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సి. సుమలత, జస్టిస్ ఎం సుధీర్‌కుమార్ కూడా ఉన్నారు. జస్టిస్ సుమలతను కర్నాటక హైకోర్టుకు, జస్టిస్ సుధీర్‌కుమార్‌ను మద్రాస్ హైకోర్టుకు బదలీచేస్తూ కేంద్రం తీసుకుంది. వారితో పాటు అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వివేక్‌కుమార్ సింగ్‌ను మద్రాస్ హైకోర్టుకు, కోల్‌కతా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేఖర్ బి సరాఫ్‌ను అలహాబాద్ హైకోర్టుకు, కోల్‌కత్తా హైకోర్టు న్యాయమూర్తి బిబేక్ చౌదురిని పాట్నా హైకోర్టుకు బదలీ చేశారు. ఆగస్టు 10న వీరి బదలీకి సుప్రీం కోర్టు కొలీజియం సిఫారసు చేయగా ఇందు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తాజాగా ఆమోదం తెలిపారు. రాష్ట్రపతి ఆమోదం మేరకు కేంద్ర న్యాయశాఖ బదలీ ఉత్తర్వులు విడుదల చేసింది.

# హైదరాబాద్‌లో ఆగని అగ్నిప్రమాదాలు

### జనావాసాల మధ్య గోదాములు, ఫ్యాక్టరీలు, డిపోలు, వాణిజ్య సంస్థలు.. ఎక్కడా కానరాని భద్రత

### ప్రమాదాలు జరిగినపుడే తూతూ మంత్రం చర్యలు.. ఆనక ఎవరిదారి వారిదే

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** జంట నగరాలలో వరుస అగ్ని ప్రమాదాలు ఆయా ప్రాంతాల ప్రజలను భీతిల్లేలా చేస్తున్నాయి. ఆయా ప్రాంతాలలో గల అపార్ట్‌మెంట్లలో రసాయన నిలువలు, చట్ట వ్యతిరేకంగా కొనసాగుతున్న వాణిజ్య సంస్థలు, చిన్నా చితక గోదాములు నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నా వీటి గురించి పోలీసులు, బల్దియా, అగ్నిమాపక అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ నేపథ్యంలోనే నగరంలో తరచూ అగ్ని ప్రమాదాలు జరుగుతూ అమాయకుల ప్రాణాలను బలిగొంటున్నాయి. నాంపల్లిలోని బజార్‌ఘాట్‌లో ఓ నాలుగంతస్తుల భవనంలో సోమవారం ఉదయం సంభవించిన అగ్ని ప్రమాదంలో తొమ్మిది మంది మరణిం చగా మరో పది మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మృతుల్లో నాలు రోజుల పసికందు సహా నలుగురు ఒకే కుటుంబానికి చెందిన వారున్నారు. ఈ ఏడాది జనవరి నెలలో రాంగోపాల్‌పేట్‌లోని ఓ అరంతస్తుల భవనంలో గురువారం సంభవించిన భారీ అగ్ని ప్రమాదం కారణంగా చుట్టుపక్కన గల పలు బస్తీల ప్రజలను ఉన్నపళం గా ఇళ్లను ఖాళీ చేయించి, మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక శాఖ 90కి పైగా ఫైర్ ఇంజన్లను వాడి 30 గంటలకు పైగా శ్రమించాల్సి వచ్చింది. దీని తరువాత గత మార్చి నెలలో సికింద్రాబాద్‌లోని స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో జరిగిన మరో ప్రమాదంలో ఆరుగురు నిరుద్యోగులు మృత్యువాత పడ్డారు. నగరంలో గడచిన ఏడాదిన్నరలో ఇది ఐదవ భారీ అగ్ని ప్రమాదంగా చెప్పాలి. 2022 మార్చి నెలలో సికింద్రాబాద్‌లోని బోయిగూడ వద్ద టింబర్ డిపో, స్క్రాప్ డిపోలలో జరిగిన భారీ అగ్ని ప్రమాదం లో 11 మంది బిహార్ వలసకూలీలు సజీవ దహనం అవడం అప్పట్లో దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. దీని తరువాత 2022 సెప్టెంబర్ నెలలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు సమీపంలో గల రూబీ హోటల్‌లో సంభవించిన ప్రమాదంలో ఎనిమిది దుర్మరణం చెందారు. దీని తరువాత రాంగోపాల్‌పేట్‌లో జరిగిన ఘటనలో ముగ్గురు కాలి బూడిదవగా అనంతరం గత మార్చి నెలలో సికింద్రాబాద్‌లోని స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో జరిగిన ఇంకో దుర్ఘటనలో ఆరుగురు మరణించారు.

దేశంలో ఐదవ అతిపెద్ద నగరంగా గుర్తింపు పొందిన హైదరాబాద్ నగరంలో అనేకచోట్ల కాలనీలు, జన సమ్మర్ధం గల బస్తీలలో గల అపార్ట్‌మెంట్ల సెల్లార్లు, గ్రౌండ్ ఫ్లోర్లలో చట్ట విరుద్ధంగా కొనసాగుతున్న రసాయన నిలువలు, గోదాములు, చిన్నపాటి డిపోలు, వాణిజ్య సంస్థలు అగ్ని ప్రమాదాలకు కేరాఫ్‌గా మారుతున్నాయి. నిన్నమొన్నటి వరకు శివార్లలోని పారిశ్రామికవాడల్లోనే అగ్ని ప్రమాదాలు ఎక్కువగా సంభవించేవి. కానీ నేడు పారిశ్రామికవాడలతో పాటు స్క్రాప్ గోదాములు, ప్లాస్టిక్ వస్తు వుల గోదాములు, టింబర్ డిపోలు, హోటళ్లు, వాణిజ్య సంస్థలతో పాటు అపార్ట్‌మెంట్లలోని సెల్లార్‌లలో వున్న బట్టల నిలువలు, రసాయనాల నిలువల వల్ల ప్రమాదా లు చోటుచేసుకుంటుండడంతో ఆయా ప్రాంతాల ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోతోంది. మామూలుగా అయితే పారిశ్రామికవాడలతో పాటు గోదాములు, డిపోలలో అగ్నిప్రమాద నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సి వున్నా ఎక్కడా ఈ ఏర్పాట్లు కానరావడం లేదనేది బహిరంగ రహస్యమే. ఇరుకైనచోట్ల గల అపార్ట్‌మెం ట్లలో సెల్లార్లలో వున్న చిన్నపాటి గోదాములు, డిపోలు, వాణిజ్య సంస్థల్లో ప్రమాదకరమైన రసాయనాల కారణంగా అనుకోకుండా మంటలు చెలరేగి భారీ అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయి. బజార్‌ఘాట్‌లో సోమవారం ఉదయం సరిగ్గా ఇలాగే జరిగింది. గత జనవరి నెలలో రాంగోపాల్‌పేట్‌లోని ఓ అపార్ట్‌మెంట్ సెల్లార్‌లో జరిగిన ట్లుగానే తాజాగా బజార్‌ఘాట్‌లో జరిగింది. గత ఏడాది మార్చి నెలలో బోయిగూడ టింబర్ డిపోలో సంభవించిన ఘోర అగ్ని ప్రమాదంలో 11 మంది సజీవ దహనం అవడం సంచలనం రేపింది. బోయిగూడలో పక్కపక్కనే గల టింబర్, స్క్రాప్ డిపోలు ఇరుకైన ప్రదేశంలో ఒకదానికి మరొకటి ఆనుకుని వుండడంతో ప్రమాద తీవ్రత ఎక్కువగా వుంది. వాస్తవానికి టింబర్ డిపోలకు విశాలమైన ప్రాంతం కావాల్సి వుంది. ఇందులో టేకుతో పాటు అనేకరకాల చెక్కలు వుంటాయి. ఈ కారణంగా వీటికి విశాలమైన ప్రాంతం కావాల్సి వుంది. కానీ టింబర్ డిపోలలో ఇలా ఎక్కడా కానరావడం లేదు. గోదాముల్లో చాలా ప్రాంతం ఇళ్లతో పాటు ఇతర అవసరాలకు వాడడ డంతో డిపోలు ఇరుకుగా మారాయి. ఇక స్క్రాప్ డిపోలు సైతం ఇలాగే మారిపోయాయి. పాతబస్తీతో పాటు ముషీరాబాద్ నుంచి సికింద్రాబాద్ వరకు గల మార్గంలో పదుల సంఖ్యలో స్క్రాప్ గోదాములు వున్నాయి. వీటిలో అనేకసార్లు అగ్నిప్రమాదాలు సంభవించి కోట్లాది రూపాయల ఆస్తి నష్టం సంభవించాయి. ఇదే సమయం లో వీటి పక్కనే గల ఇళ్లు సైతం మంటల్లో చిక్కుకున్నాయి. బోయిగూడ ఘటన తరువాత సికింద్రాబాద్‌లోని రూబీ హోటల్ సెల్లార్‌లో ఎలక్ట్రిక్ వాహనాల గోదాములో మ ంటలు చెలరేగి ఎనిమిది మంది మరణించారు. దీని తరువాత రాంగోపాల్‌పేట్‌లో జరిగిన ఘటనలో ముగ్గురు కాలి బూడిదవగా అనంతరం గత మార్చి నెలలో సికిం ద్రాబాద్‌లోని స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో జరిగిన ఇంకో దుర్ఘటనలో ఆరుగురు మరణించారు. తాజాగా బజార్‌ఘాట్ ఘటనలో తొమ్మిది మంది మరణించారు. మొత్తం మీ ద ఈ ఏడాది జనవరి నుంచి నవంబర్ వరకు వరుసగా మూడు భారీ అగ్ని ప్రమాదాలు జరగగా మూడు ఘటనల్లో 15 మంది మృత్యువాత పడ్డారు.

#### ప్రజల్లో అవగాహన మరింత పెరగాలంటున్న నిపుణులు

రాష్ట్రంలో ఇప్పుడున్న అగ్నిమాపక కేంద్రాలకు తోడుగా మరో 30 కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిపుణులు కోరుతున్నారు. పట్టణ ప్రాంతాలు పెరుగుతున్నందున అగ్నిమాపక కేంద్రాలను పెంచాల్సిన అవసరం వుందని వారంటున్నారు. ఇక అగ్నిమాపక కేంద్రాలో తగినంత నీటి నిలువలు వుండడం లేదనే ఆరోపణలు చాల కాలంగావున్నాయి. హైదరాబాద్ మినహాయించి ఇతరచోట్ల అగ్నిమాపక కేంద్రాలలో నీటి నిలువలు తగినంత వుండడం లేదని ఆయా ప్రాంతాల ప్రజలు అం టున్నారు. ఇక అగ్ని ప్రమాదాలపై వాణిజ్య సంస్థలు, హోటళ్లు, ఇతర వర్గాలతో పాటు ప్రజలు ముఖ్యంగా అపార్ట్‌మెంట్లలో వుండే ప్రజ లు అవగాహన పెంచుకోవాలని నిపుణులు చెబు తున్నారు. ప్రమాదాలు సంభవించిన సమయంలో అగ్నిమాపక అధికారులు వచ్చేలోపు మంటలను అదుపు చేసేందుకు నష్టనివారణ చర్యలు తీసు కోవాలని వారంటున్నారు. ఈ విషయంలో అగ్నిమాపక శాఖ ప్రజలకు శిక్షణ ఇవ్వాలని నిపు ణులు చెబుతున్నారు. ఇదే సమయంలో అపార్ట్ మెంట్లలో వుండే కమిటీలు తమ నివాస ప్రాం తాలలో ఎలాంటి రసాయన నిలువలు, గోదా ములు, వాణిజ్య సంస్థలు వుండకుండా చూడాలని నిపుణులు కోరుతున్నారు. రూబీహోటల్, రాంగోపాల్‌పేట్, బజార్‌ఘాట్ ఘటనల తరువాత ఈ విషయంలో ఫైర్ సర్వీస్ అధికారులు కూడా కఠినచర్యలు తీసుకోవాలని నిపుణులు కోరుతున్నారు.



# మూడోసారి గులాబిజెండా

### 'కాంగ్రెస్ చేసిందేంటీ?' పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 13:** ముచ్చటగా మూడోసారి తెలంగాణలో గులాబీ జెండా ఎగరబోతుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ధీమా వ్యక్తం చేశారు. కెసిఆర్‌కు అండగా నిలవాలని ప్రజలు ఇప్పటికే నిర్ణయానికి వచ్చేశారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు ఎంత స్థితప్రజ్ఞ త కలవారో తెలుసునని... ఇది గతంలో రెండుసార్లు ఎన్నికల్లో రుజువు కూడా అయ్యిందని తెలిపారు. కొనసాగుతున్న అభివృద్ధి మరింత ముందుకు సాగాలంటే అది బిఆర్ఎస్ ప్రభుత్వం వల్లే సాధ్యమని ప్రజలకు బాగా తెలుసు అని అన్నారు. కాంగ్రెస్ ఏం చేసిందో. ఏం చేయగలదో అంతా ప్రజలకు తెలుసునని కెటిఆర్ చెప్పారు. తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ సంకలనం చేసిన, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు విశ్లేషణ 'కాంగ్రెస్ చేసిందేంటీ?' అనే పుస్తకాన్ని సోమవారం కెటిఆర్ ప్రగతి భవన్‌లో క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఏం వెలగబెట్టిందో ఈ పుస్తకం బయటపెట్టిందని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజలను మభ్యపెట్టడం కాంగ్రెస్ వల్ల కాదని, డిసెంబర్ 3వ తేదీన తెలంగాణ అంతా గులాబీ మయం కాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ అంటే తెలంగాణ స్వీయ రాజకీయ అస్తిత్వానికి ఆత్మ లాంటిదని, తెలంగాణకు కెసిఆర్ ప్రాణమని చెప్పారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్న తెలంగాణ పునిర్నిర్మాణధారి కెసిఆర్‌ను ప్రజలు గెలిపించుకుంటారని పేర్కొ న్నారు. తెలంగాణను ధ్వంసం చేసిందెవరో? తెలంగాణను పునర్నిర్మిస్తున్నదెవరో తెలంగాణ మట్టికి తెలుసు అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎన్ని టక్కుటమార గజకర్ణ గోకర్ణ విద్యలను ప్రదర్శించినా, ఈ గోల్ మాల్ కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మరని తెలిపారు. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా కుతంత్రాలు పన్నినా 30వ తేదీన బ్యాలెట్ బాక్సులో బిఆర్ఎస్ విజయం పదిలమని అన్నారు.




సోమవారం మంత్రి కెటిఆర్ ప్రగతి భవన్‌లోని క్యాంపు కార్యాలయంలో 'కాంగ్రెస్ చేసిందేంటీ?' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

## రూ.15 కోట్ల విలువైన కొకైన్ జప్తు

**ముంబయి, నవంబరు 13 :** మాదకద్రవ్యాల నిరోధక శాఖ ముంబయి,ఢిల్లీలో దాడులు చేసి భారీ ఎత్తున కొకైన్ స్వాధీనం చేసుకుంది. ఈ సందర్భంగా ఇద్దరు విదేశీయులను అరెస్టు చేసింది. ఈ కొకైన్ విలువ రూ.15కోట్లు ఉంటుంది. దీనిపై ఎన్‌సీబీ అధికారి మాట్లాడుతూ .. ముందస్తు సమాచారం మేరకు గురువారం ముంబయిలోని ఓ హోటల్‌పై దాడులు నిర్వహించిన 2కేజీల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా జాంబియా దేశానికి చెందిన ఎల్‌ప గిల్‌మోర్‌ను అరెస్టు చేశారు. అతడు డ్రగ్ రవాణాదారుడుగా పనిచేస్తునాన్నడని ఎన్‌సీబీ అధికారులు వెల్లడించారు.గిల్‌మోర్ డ్రగ్స్ రవాణా కోసం జాంబియా నుంచి ఇథియోపియాకు వెళ్లాడు. అనంతరం విమానంలో ముంబయి చేరుకొని ఓ హోటల్ రూమ్‌పై దాడి చేసింది. ఆ గదిలో ఉన్న బ్యాగ్‌నుంచి 2కిలోల కొకైన్ స్వాధీనం చేసుకొంది. దీని విలువ రూ.15కోట్లు ఉంటుందని అంచనా. గిల్‌మోర్‌ని విచారించగా.. ఆ ప్రాంతంలోని డ్రగ్స్ రవాణాదారుల సమాచారం బయటపడింది. ఇతడిపై మరో హ్యాండిలర్ నియంత్రణ ఉందని గుర్తించారు. ఈ క్రమంలో దిల్లీలోని ఓ మహిళను గుర్తించారు. గిల్‌మోర్‌ను డ్రగ్స్ తీసుకొని ఢిల్లీ రావాలనిచెప్పింది. వెంటనే అధికారులు ఢిల్లీ చేరుకుని ఎమ్మార్ అగస్టేన అనే మహిళను అదుపులోకి తీసుకున్నారు.

## ఒక్క ఓటుతో మూడు పార్టీలను దెబ్బకొట్టాలి

### ఎంఐఎం, బిజెపి బిఆర్ఎస్‌కు మిత్రులే

### సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** తెలంగాణలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క ఓటుతో మూడు పార్టీలకు దెబ్బకొట్టాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ప్రజలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ దాని మిత్రులైన ఎంఐఎం, బీజేపీలకు వ్యతిరేకంగా కాంగ్రెస్, కొత్తగూడెంలో సీపీఐలకు ఓటేసి గెలిపించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ కొత్తగూడెంలో కాంగ్రెస్, సీపీఎం, టీజేఎస్, ప్రజాపంథా మద్ధతిస్తున్న సీపీఐకి అనుకూల పవనాలు వీస్తున్నాయన్నారు. హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మగ్ధూమ్ భవన్‌లో జాతీయ కార్యదర్శి అజీజ్ పాషతోపాటు జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు పశ్య పద్మ, ఎన్ బాల మల్లేష్, ఈటీ నర్సింహలతో కలిసి నారాయణ సోమవారం మీడియాతో మాట్లాడారు. నాడు తెలంగాణ కోస పోరాడిన కోదండరామ్, సీపీఐలను కేసీఆర్ పక్కనబెట్టారని, తెలంగాణ పోరాటాన్ని వ్యతిరేకించి ఉద్యమించిన తలసాని, ఎర్రబెల్లి వంటి వారిని కేబినెట్ మంత్రులుగా లోపల పెట్టుకున్నారని నారాయణ మండిపడ్డారు. తెలంగాణను వ్యతిరేకించిన ఎంఐఎం కాస్త బీఆర్ఎస్‌కి మిత్రుడిగా మారారని.. దాంతోపాటు బీజేపీతో స్నేహం ఈ మూడు పార్టీలను కూడా రాబోయే ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్‌క వ్యతిరేక పవనాలు వీస్తున్నాయన్నారు.

కాళేశ్వరం కడితే పిల్లర్ సహా కూలిపోయిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇంత వరకు ప్రాజెక్టుల గేట్లు ఊడిపోయాయో, ఇంకేదో అయిందని విన్నాము గానీ.. తక్కువ సమయంలో పునాదులతో సహా కూలిపోయిన ప్రాజెక్టు కాళేశ్వరమేనని నారాయణ అన్నారు.

ఇసుక మీద హడావుడిగా కట్టడమే ఇందుకు కారణమన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఇప్పుడు ఎన్నికల కోసం ఎస్సీ వర్గీకరణ అంటున్నారని ఎద్దేవా చేశారు. బీసీ, మైనారిటీ, దళిత వ్యతిరేక పార్టీ ఏదైనా ఉందంటే అది బీజేపీయేనని అన్నారు. కేవలం బీఆర్ఎస్‌కు లబ్ధి చేకూర్చేందుకు మోడీ సభ పెట్టి వర్గీకరణకు మద్దతు ఇస్తామంటున్నారని నారాయణ మండిపడ్డారు. ఎన్నికల కమిషన్, పోలీసులు హైదరాబాద్ నగరంలో రిగ్గింగ్ అరికట్టేందుకు చర్యలు తీసుకుంటే ఫలితాల్లో చాలా మార్పు వస్తుందని మాజీ ఎంపీ, జాతీయ కార్యదర్శి అజీజ్ పాష డిమాండ్ చేశారు.

## మద్యనిషేధాన్ని మరచిన ప్రధాన పార్టీలు

### ఏ పార్టీ మేనిఫెస్టోలోనూ ఊసెత్తని నేతలు

### బిజెపి ఈ అంశాన్ని చేరుస్తుందని జోరుగా ప్రచారం

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త :** ఏ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగినా ప్రధాన రాజకీయ పార్టీలన్నీ మేనిఫెస్టోను ప్రకటిస్తాయి. మేనిఫెస్టో రూపకల్పనకు అత్యంత ప్రాధాన్యత రాష్ట్రంలోని ప్రధానమైన అంశాలను అందులో చేరుస్తాయి. దీనిపై సీనియర్ రాజకీయ నాయకులు, నిపుణులు, మేధావులతో ప్రత్యేకంగా కమిటీలు ఏర్పాటు వారిచ్చిన సూచనలు, సలహాలతో మేనిఫెస్టోకు తుది రూపం ఇస్తాయి. ఎన్నికలలో గెలిచి తమ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఈ మేనిఫెస్టోలో స్పష్టంగా ప్రజలకు తెలియజేస్తాయి. ఎన్నికలు జరిగే ప్రతీ సమయంలోనూ మద్య నిషేధం అంశం ప్రధాన చర్చనీయాంశంగా మారుతుంది. అయితే, తెలంగాణ అసెంబ్లీకి ఈనెల 30న జరుగనున్న ఎన్నికలకు సంబంధించి అసలు ఈ అంశం ప్రస్తావనే లేకపోవడం గమనార్హం.

గతంలో కేవలం మద్య పాన నిషేధం అంశం ప్రాతిపదికగానే పలు రాజకీయ పార్టీలు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన సందర్భాలు సైతం ఉన్నాయి. ముఖ్యంగా మహిళా ఓటర్లు మద్య పానం నిషేధం అంశం ప్రాతిపదికగా తమ పార్టీకి ఓట్లు వేస్తారని రాజకీయ నాయకులు బలంగా నమ్ముతారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు ముహూర్తం సమీపిస్తున్న వేళ,,,, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మేనిఫెస్టోలను ఇప్పటికే ప్రకటించాయి. అయితే, ఈ రెండు పార్టీలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు మేనిఫెస్టోలో అధిక ప్రాధాన్యత ఇచ్చి మద్యపాన నిషేధం అంశాన్ని విస్మరించడంపై సర్వత్రా చర్చ జరుగుతోంది.

ఈ రెండు పార్టీలు కూడా ఇప్పటికే మేనిఫెస్టోలో పొందుపరచిన అంశాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయి. కాగా, మరో రెండు మూడు రోజుల్లో బీజేపీ కూడా మేనిఫెస్టో ప్రకటనకు ఏర్పాట్లు చేస్తోంది. బీజేపీ అగ్ర నేత కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ఈనెల 17న తెలంగాణ ఎన్నికల ప్రచారానికి రానున్నారు. ఆరోజే బీజేపీ మెనిఫెస్టోని కూడా విడుదల చేయనున్నట్లు ఆ పార్టీ నేతలు ప్రకటించారు. అయితే, అమిత్ షా విడుదల చేయనున్న బీజేపీ మేనిఫెస్టోలో మద్యపాన నిషేధం అంశాన్ని పొందుపర్చినట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ నెలాఖరులో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తమ పార్టీకి అధికారం ఇస్తే సం పూర్ణ మద్యపాన నిషే ధాన్ని అమలు చేస్తా నని మేనిఫెస్టో వేదికగా బీజేపీ నేతలు ప్రకటిస్తారని సమా చారం.

## ఎన్నికల గుర్తుకై హైకోర్టుకు ప్రజాశాంతి పార్టీ

### మంద కృష్ణకు మోడీ డబ్బులిచ్చారు: కెఎ పాల్

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త :** తన పార్టీకి గుర్తుకై న్యాయపోరాటం చేయాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ నిర్ణయించారు. ఈ మేరకు మంగళవారు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నట్లు వెల్లడించారు. సోమవారం ఇక్కడ బిఆర్కే భవన్‌లో ఈసీని కలిసి తమ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులకు కామన్ సింబల్ కేటాయించాలని కిలారి ఆనంద్ పాల్ (కేఏపాల్) వినతిపత్రం సమర్పించారు. ఆ తర్వాత ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ గుర్తు కేటాయించక పోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.

13 నియోజక వర్గాలు చెన్నూరు, జుక్కల్, యాకుత్‌పురా, ఉప్పల్ తదితర నియోజకవర్గాల్లో తమ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తున్నా రని వెల్లడించారు. ప్రధాని నరేంద్రమోడీ అమ్ముడుపోయారని ఆరోపించారు. పరేడ్ గ్రౌండ్‌లో సభ పెట్టేందుకు రు.72 కోట్లు ఇచ్చారని, ప్రజాశాంతి పార్టీలో చేరేందుకు రూ.25 కోట్లు అడిగారని ఆరోపిం చారు. రాజ్యసభ టికెట్ కోసమే మందకృష్ణ బిజెపికి మద్దతు ఇస్తున్నారని మండిపడ్డారు.

## సహకార విద్యుత్ సంస్థలో అగ్నిప్రమాదం

### కరెంటు కొనుగోళ్లు, మెటీరియల్ సెక్షన్‌లో కీలక ఫైళ్లు దగ్ధం!

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** సహకార విద్యుత్ సంస్థలో అగ్ని ప్రమాదం సంభవించింది. పలు కీలకమైన రికార్డులు కాలి బూడిదైనట్లు సమా చారం. ప్రధానంగా విద్యుత్ కొనుగోళ్లు, మెటీరియల్ సెక్షన్‌లోని కీలక మైన ఫైళ్లు దగ్ధం అయినలు తెలియవచ్చింది. రాష్ట్రంలోని సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంస్థ (సెస్) కార్యాలయంలో అగ్ని ప్రమాదం జరిగింది. కార్యాలయంలోని కీలక మైన విభాగం రికార్డులు ఉంచే గదిలో ఈ ప్రమాదం సంభవించింది.

రెండు ఫైర్ ఇంజన్లు రంగంలోకి దిగి మంటలు అదుపులోకి తీసుకొచ్చాయి. ఈ ప్రమాదంలో భారీగా కీలక వివరాలకు సంబంధించిన రికార్డులు కాలిపోయినట్లు తెలుస్తోంది. దీపావళి పండుగను పురస్కరించుకుని కార్యాలయం ఎందుట టపాకాయలు పేల్చడం వల్ల అగ్ని ప్రమాదం జరిగిందా లేక ఎవరైనా కావాలని నిప్పు అంటించడం వల్ల ఈ ఘటన జరిగిందా అనే దానిపై స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

దీనికి తగినట్లుగా ఈ సహకార విద్యుత్ సంస్థలో గతంలో జరిగిన అక్రమాల నేపథ్యంలో పర్చేజ్ సంబంధించిన బిల్లులు, చెల్లింపుల వివరాలను ఈ మధ్యనే విజిలెన్స్ అధికారులు సేకరించే ప్రయత్నం చేశారు. ఈ పరిస్థితుల్లో అగ్ని ప్రమాదం జరగడం విశేషం.

## ఆల్ ఇండియా మెడికల్ సైన్స్ ఫలితాల్లో 304 ర్యాంక్ సాధించిన పవిత్ర



**రాజవొమ్మంగి, నవంబరు 13, ప్రభాతవార్త** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి గ్రామానికి చెందిన ముప్పన పవిత్ర ఆల్ ఇండియా మెడికల్ సైన్స్ (ఎయిమ్స్) ఎం.డి.ఎంట్రన్స్ పరీక్షల్లో ఈనెల 11 తేదీన వెలువడిన ఫలితాల్లో 99.5 మార్కులను సాదించి ఆల్‌ఇండియాలో 304 ర్యాంక్‌తో ప్రతిభను చాటింది.

హైద్రాబాద్ ఉస్మానియా వైద్య కళాశాలలో యం.బి.బి.యస్.చదువు పూర్తి కావడం జరిగిందని ముప్పన కేశవ్ తెలిపారు. డిల్లీ ఎయిమ్స్ వైద్య కళాశాలలో గైనకాలజీ చదవడం తన ఆశయమని పవిత్ర అన్నారు. రాజవొమ్మంగి గ్రామ రైతు కుటుంబమైన ముప్పన అమర్నాధ్, హైమావతి దంపతుల మొదటి సంతానమైన పవిత్ర ప్రాధమిక విద్యాభ్యాసం రాజవొమ్మంగిలో జరిగింది. తదుపరి రాజహేంద్రవరంలో చదువు కొనసాగింది. మండలంలో అన్ని గ్రామాలవారికి ముప్పన వారి కుటుంబం సుపరిచితులు. పవిత్రకు మండలంలో పలువురు అభినందనలు తెలిపారు.

ఏ ఆలోచనా తట్టని సమయంలో ఒక చల్లని మాట పరిస్థితిని చక్కబరుస్తుంది.

-గోథే

# కప్పదాట్లు ఇంకెంత కాలం?

'ఏ ప్పుడు సంపద కలిగిన అప్పుడు బంధువులు వత్తు రది యెట్లన్నన్, దెప్పలుగ చెరువు నిండిన గప్పలు పదివేలు చేరు గదరా సుమతీ'. ఏనాడో అన్నాడు సుమతీ శతకకారుడు. ఆనాటి కాలమాన పరిస్థితుల్లో కూడా ఈ సంప్రదాయం ఉండేదేమోకానీ దానిని దృష్టిలో ఉంచుకొని సుమతీశతకకారుడు అలా వ్యాఖ్యానించి ఉండవచ్చు. కానీ నేటి రాజకీయ పరిస్థితులకు అది అద్దంపడుతున్నది. అదేమి దురదృష్టమోకానీ పార్టీ సిద్ధాంతాలను, అంతకుముందు తాము చేసిన వాగ్దానాలను ప్రజలకు చెప్పిన మాటలను వదిలి రాత్రికిరాత్రే పార్టీలు మార్చేస్తున్నారు. చొక్కాలు మార్చినంత సులభంగా పార్టీలను మార్చగలుగుతున్నారు. రానురాను ఈ సంస్కృతి పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. అసలు ప్రజాస్వామ్యానే అపహాస్యం చేసే పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు. దాదాపు అన్ని పార్టీలు ఈ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నాయి. ఈ ఫిరాయింపులను నిరోధించేందుకు ఎన్ని చట్టాలు చేసినా, ఎన్ని నిబంధనలు పెట్టుకున్నా వీటన్నింటిని మించి పార్టీలపరంగా పసుపుబియ్యం ప్రమాణాల ఒట్లు పెట్టించుకున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు చట్టంలోని లొసుగులను ఆధారం చేసుకొని నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చి పార్టీ ఫిరాయింపులు యధేచ్ఛగా జరుగుతున్నాయి. వారావీరు అని కాదు. పేర్లు పెట్టి ఇబ్బంది పెట్టడం ఎందుకు కానీ ఒకనాడు ఉత్తర భారతంలోనే ఉన్న ఆయారాం,గాయారంలా సంప్రదాయం ఇప్పుడు మన రెండు తెలుగు రాష్ట్రాల్లో జోరందుకున్నాయి. ముఖ్యంగా ఎన్నికల సమయంలో అదుపు లేకుండాపోతున్నాయి. కేవలం పార్టీ ఎన్నికల్లో పోటీకి అవకాశం ఇవ్వలేదనే ఏకైక కారణంగా ఈ ఫిరాయింపులు జరుగుతున్నాయి. వారితోపాటు వారి అనుచరులను కూడా ఫిరాయింపులకు ప్రోత్సహిస్తున్నారు. ప్రస్తుతం ఐదు రాష్ట్రాలకు జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పార్టీలు మారుతున్న నేతలను చూసి ప్రజాస్వామ్యవాదులు విస్తుపోతున్నారు. తెలంగాణలో కూడా తక్కువగా ఏమీ లేవు. ఎన్నికల సందర్భంలోనే కాదు ఆ తర్వాత అధికారంలోకి ఏ పార్టీ వచ్చినా అందులోకి మూకుమ్మడిగా పార్టీలు మారే సంప్రదాయం నెలకొంటున్నది. పార్టీ నేతలు కూడా దీనిని ప్రోత్సహిస్తున్నారు. అభివృద్ధికోసం ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారంలో ఉన్న పార్టీలోకి మారుతున్నట్లు పైకి ఎన్ని మాటలు చెప్తున్నా ఎందుకు మారుతున్నారో, లోపాయికారీగా ఉన్న ఒప్పందాలు ఏమిటో గ్రహించలేని అమాయకులు కాదు ప్రజలు. కప్పదాట్లను చూస్తే ప్రజాస్వామ్యవాదుల్లో ఆవేదన వ్యక్తమవుతున్నది. ఈ ఫిరాయింపులు ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినవి కాకపోవచ్చు. ఏనాటి నుంచో ఉన్న విషయం అందరికి తెలిసిందే. అయితే గతంలో పార్టీని అంతసులభంగా మార్చేవారు కాదు. ముందు,వెనుక ఆలోచించేవారు. ముఖ్యంగా తమను ఎన్నుకున్న ప్రజలకు, కార్యకర్తలకు ఎలా జవాబు చెప్పుకోవాలో అనే జంకు ఉండేది. అంతేకాదు ఆనాడు పార్టీ మారే నేతలు సిద్ధాంతాలపరంగా పార్టీని వదిలివెళ్లి మరో పార్టీలో చేరేవారు. గతంలో ఉన్న పార్టీ ద్వారా వచ్చిన పదవులకు రాజీనామా చేసి కొత్త పార్టీలో చేరి ఆ పార్టీ విధానాలతో మళ్లీ ప్రజల్లోకి వెళ్లేవారు. ఇందిరాకాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం తర్వాత ఈ సంప్రదాయం కొంతమేరకు పెరిగిందనే చెప్పొచ్చు. ఆనాడు ఉన్న పరిస్థితుల్లో ఇందిరాకాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఎవరూ అంచనా వేయలేకపోయారు. అందరి ఊహలను తలకిందు చేస్తూ అనూహ్యంగా అధికారంలోకి రావడంతో ఆనాడే అధికార పార్టీలోకి వలసలు పెద్దఎత్తున ఆరంభమయ్యాయి. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం పిదప ఆ పరిస్థితులు ఊపందుకున్నాయి. ఎన్నికల ముందు తెలుగుదేశం ఒక డ్రామా కంపెనీఅని, తీవ్ర పదజాలాలతో విమర్శలు గుప్పించిన పెద్దలెందరో ఆ తర్వాత తెలుగుదేశం గూటిలోకి చేరుకున్నారు. తెలుగుదేశం ప్రారంభ సమయంలో ఉన్నవారి కంటే ఫిరాయింపులదారులదే పార్టీ అన్నట్లు క్రమేపీ తయారైంది. తలదూర్చే సందిస్తే గుడారాన్నంతా ఒంటే ఆక్రమించుకున్నట్టే ఈ ఫిరాయింపుదారులదే పైచేయి అయిపోతున్నది. టిఆర్ఎస్ ఆవిర్భావం తర్వాత కూడా ఈసంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. వాస్తవంగా చూస్తే తెలుగు దేశంపార్టీలో ఉన్న ప్రస్తుతం ఉన్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆనాడు టిడిపి వదిలి తెలంగాణ ఉద్యమంలోకి వెళ్తున్న సమయంలో ఆ పార్టీ ద్వారా వచ్చిన డిప్యూటీ స్పీకర్ పదవితో సహా ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేసి మళ్లీ అక్కడి నుంచే భారీ మెజార్టీతో గెలుపొందారు. ఆ తర్వాత ఆయన కూడా ఫిరాయింపులను ప్రోత్సహించారు. ఆయన ఒక్కరే కాదు పొరుగునున్న ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఈ ఫిరాయింపులను ఆ నాయకులు భారీగానే ప్రోత్సహించారు. ప్రజావసరా లను,సమస్యలను గుర్తించి అవి పరిష్కరించి వారి హృద యాల్లో చోటు సంపాదించుకునే ప్రయత్నం చేయాలే తప్ప ఈ ఫిరాయింపులను ప్రోత్సహించడం ప్రజాస్వా మ్యంపై విశ్వాసం ఉన్న నాయకులు చేయగలిగిన పని కాదు. కొందరు నాయకులకు రాజకీయమే జీవనం. ఒక్కరోజు పదవిలేకుండా గడపలేని పరిస్థితి. కనీసం తమకు వెంటనే పదవి రాకపోయినా అధికారంలో ఉండే పార్టీలో ఉంటే కొంత మేరకైనా దర్పం ప్రదర్శించుకోవచ్చనే దురాశ కొందరి నాయకులను ఫిరాయింపులవైపు నడిపిస్తున్నది. ఇదొక విచిత్రమైన పరిస్థితి. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నేతలు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేస్తే తప్ప ఈ కప్పదాట్లను నియంత్రించలేం. ఇదే పరిస్థితి కొనసాగితే ప్రజాస్వామ్యానికి అర్థం ఉండదు.

మంచి మాటయే గొప్ప అలంకారం. ఆభరణాలన్నీ నశిస్తాయి. కాని వాక్కు అనే ఆభరణం ఎన్నటికీ నశించదు.



భర్తృహారి

యజమానికి, నాయకుడికి మాటల్లో తేడా ఉంటుంది. యజమాని 'ఇక మీరు వెళ్లవచ్చు' అని అంటాడు. నాయకుడైతే 'ఇక మనం వెళదాం' అంటాడు.



జార్జిషెన్

# ప్రజావాక్కు



## మోడీ ప్రధానా, ముఖ్యమంత్రా?

ఏదైనా రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు ఉంటే ఆ రాష్ట్రానికి చెందిన నాయకులకే ఎక్కువ బాధ్యత ఉంటుంది. వారే ప్రచారం చేస్తుంటారు. అంతేకాని చీటికి మాటికి ఢిల్లీ నుంచి ప్రధాన మంత్రిహోదాలో ఉన్నవ్యక్తి రాష్ట్రాలకు వెళ్లి తిరగడం ప్రచారం చేయడం, జరగదు. కానీ నరేంద్రమోడీచేస్తున్నారు. ఏ రాష్ట్రంలో ఎన్నికలు ఉంటే ఆ రాష్ట్రంలో సుడిగాలి పర్యటనలు చేసున్నారు. ఆ మధ్య కర్ణాటకలో విస్తృతంగా పర్యటించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని తానే అన్నట్టుగా ప్రసంగాలు చేశారు. ఇప్పుడు తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలోను అలానే ప్రచారం చేస్తున్నారు. తాను ఒక్కడే కాక తన మంత్రివర్గ సహచరులను బిజెపి పాలిత ముఖ్యమంత్రులను కూడా ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాలకు పంపుతున్నారు. గతంలో పని చేసిన ఏ ప్రధాన మంత్రి ఇలా చేయలేదు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## స్కూల్ ఫీజుల భారం

తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం వారు ప్రతిసంవత్సరం వారి ఇష్టానుసారంగా స్కూల్ ఫీజులను పెంచుతున్నారు. ప్రస్తుతం మనదేశంలో విద్యావిధానం మొత్తం వ్యాపారంగా మారింది. దీనిపై ప్రభుత్వ నియంత్రణ అనేది లేదు. పిల్లల తల్లిదండ్రులు పనిచేసి సంపాదించే సంపాదన మొత్తంవిద్యకే ఖర్చు చేయాల్సి వస్తోంది. దీనివల్ల దిగువ మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా చాలా నష్టపోతున్నారు. తీసుకుంటున్న ఫీజులకు అనుగుణంగానైనా అందరికీ నాణ్యమైన విద్యను అందించడం లేదు. ఎంతసేపు ఎక్కువ మార్కులు, మంచిర్యాంకుల వేటలోనే చదువులు కొనసాగుతున్నాయి. అందువల్ల పిల్లల్లో మానసిక ఒత్తిడి పెరిగి అనారోగ్యానికి గురవుతున్నారు. మరికొంత మంది విద్యార్థులు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం వారు అనుసరిస్తోన్న విధానాలే ఇందుకు కారణం.

-కూరపాటి సిరిచందన, లింగంపల్లి, జనగామ జిల్లా

## మహిళా బిల్లును అమలు పరచాలి

కేంద్ర ప్రభుత్వం, పార్లమెంట్‌లో మహిళా బిల్లు ఆమోదింపచేయడం శుభసూచకం. అలాగే అన్ని ప్రభుత్వరంగ సంస్థల్లో కూడా మహిళలకు రిజర్వేషన్లు పెంచాలి. మహిళల అభ్యున్నతే మనదేశానికి రక్షణ. ఈ పార్లమెంట్ ఎలక్షన్ల నుంచే మహిళా రిజర్వేషన్ అమలు పరిస్తే బాగుంటుంది. ప్రధాని మోడీ, రాష్ట్రపతి ఈ విషయాన్ని గమనించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

## మెరుగైన వైద్యం అందించాలి

పేద ప్రజలందరికి ఉచితంగా కార్పొరేట్ వైద్యాన్ని అందించాలనే ఉద్దేశంతో రెండు దశాబ్దాల క్రితమే ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారు. ప్రభుత్వం ప్రతిసంవత్సరం దీనికోసం కొన్ని వేల కోట్ల రూపాయలను ఖర్చుచేస్తున్నా ఆశించినంత ఫలితం రావడం లేదు. ఎందుకంటే తెలంగాణరాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరైన వైద్య సదుపాయాలు ఉండడం లేదు. రోగనిర్ధారణ చేసే సిటీ, ఎమ్ఆర్ఐ, వంటి సౌకర్యాలు లేక ప్రజలు మళ్లీ ప్రైవేట్ హాస్పిటళ్లను ఆశ్రయించాల్సి వస్తోంది. దీన్నే ఆసరాగా తీసుకొని ప్రైవేట్ హాస్పిటల్స్ వారు టెస్టుల పేరుతో అధిక మొత్తంలో డబ్బులనువసూలు చేస్తూ ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారు. ఈ సమస్యలన్నీ తెలిసినా కూడా అన్ని పార్టీల రాజకీయ నాయకులందరూ ఉచిత పథకాల పేరుతో ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయమని అడగడం సిగ్గుచేటు. ప్రస్తుతం పెరిగిన వైద్య ఖర్చులకు సామాన్య ప్రజల సంపాదన మొత్తం వైద్యానికే వెచ్చించాల్సి వస్తోంది.

-నేరెళ్ల రవికుమార్, కొండాపూర్, జనగామ జిల్లా

## సర్వేలు చేపట్టాలి

ఈ నెల 30న తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు, 2024లో పార్లమెంటు నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల కోసం జాతీయ, ప్రాంతీయ, రాజకీయ పార్టీలు ఎవరికివారు సొంత సర్వేలతో మేమే అధికారంలోకి వస్తామని చెప్పుకుంటున్నాయి. కొన్ని ప్రైవేట్ సంస్థలు కూడా కొన్ని పద్ధతుల్లో సర్వేలు నిర్వహిస్తున్నాయి. పల్లె నుండి పట్నం వరకు, గల్లీ నుండి ఢిల్లీ వరకు పంచాయతీ నుండి పార్లమెంటు వరకు జరిగే ఎన్నికల కోసం ఓటర్ మహాశయుల మనోభావాలను మనసులోని ఆలోచనలను అభిప్రాయాలను ప్రజలను అడిగితెలుసుకోవాలి. ప్రజల సర్వేలు అసలు సిసలైన నిజమైన ఎన్నికల సర్వేలుగా పరిగణించాలి. .

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

## విర్రవీగడం మంచిదికాదు

పెద్ద సింహాన్ని చిన్న కుందేలు పిల్ల బోల్తా కొట్టిస్తుంది. బావిలో పడి చచ్చేలా చేస్తుంది. బలమైన వారిని ఓడించడానికి వారిని పతనం చేయడానికి కావలసింది బుద్ధి బలమని ఈ కథ నిరూపిస్తుంది. తాము బలమైన వారమని తమ చేతిలో అధికారం ఉన్నదని విర్రవీగుతున్న ప్రభుత్వాలకు కూడా ఏదో ఒకనాడు సింహానికి పట్టిన గతే పడుతుంది. కనుక అధికారంలో ఉన్ననేతలు విర్రవీగడం మంచిది కాదు.

-మిథునం, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# గవర్నర్లు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలి

**రాష్ట్ర శాసనసభల ఆమోదం పొందిన బిల్లులను ఎటూ తేల్చకుండా వాటి విషయంలో గవర్నర్లు నాన్చివేత ధోరణిని అవలంబించడం సరైనది కాదు. గవర్నర్లు ఆ అలసత్వాన్ని విడనాడాలి. గవర్నర్లు ఈ రకమైన సంస్కృతికి ముగింపుపలకాలి అని సుప్రీంకోర్టు ప్రత్యేకంగా పేర్కొనడం గమనార్హం. గవర్నర్ల వ్యవహారతీరుపై ఇంత హెచ్చుతీవ్రతతో ఈ రకంగా సుప్రీంకోర్టు ఘాటుగా ప్రతిస్పందించడాన్ని బట్టిచూస్తే ఆయా గవర్నర్ల రాజకీయ వ్యవహారాలను సమూలంగా ప్రక్షాళన చేసే దిశగా అడుగు ముందుకుపడినట్లుగానే భావించవచ్చు. అందు వలన ఇకనైననూ ఆయా గవర్నర్లు తమ తమ రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామిక దృక్పథంతో రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాల్సిన తక్షణ కర్తవ్యం ఎంతైనా ఉంది.**



జె.జె.సి.పి. బాబూరావు

స్వాతంత్ర్య భారతదేశంలో నాటి నుండి నేటి దాకా కొన్ని రాష్ట్రాల్లోని గవర్నర్లు రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించడం తమ ఇష్టారాజ్యంగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలపై పెత్తనాలు సాగిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ఒక రకంగా సమాంతర ప్రభుత్వాలని నడిపిస్తున్నారు. ఆ విధంగా వ్యవహరించే ఆయా గవర్నర్ల రాజకీయ ఆధిపత్య ధోరణులు ప్రజాస్వామ్యంలో ఏమాత్రం సహేతుకం కావు. అంతిమంగా గవర్నర్ల అప్రజాస్వామిక విధానాలు ప్రజాస్వామ్య మనుగడకు తీవ్ర ప్రతిబంధకాలుగా నిలువనుండడం విచారకరం. ఇలాంటి సంకుచిత పరిస్థితుల్లో గవర్నర్ల విధి విధానాలపై ఆడపాదడపా చర్చలు జరుగుతూనే ఉన్నాయి. గవర్నర్లు తమ అధికారాన్ని ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు అనేక సందర్భాలలో వెలువెత్తుతూనే ఉన్నాయి. గవర్నర్ వ్యవస్థ రాజ్యాంగబద్ధమైనదే అయిననూ కూడా ఆయా గవర్నర్లు రాజ్యాంగానికి అతీతంగా ఆయా రాజకీయ పార్టీలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా కొన్ని రాష్ట్రాలలోని కొందరు గవర్నర్లు అప్రజాస్వామికంగా వ్యవహరిస్తూ గవర్నర్ పదవికి తీవ్ర కళంకం తీసుకువస్తున్నారు అనే విషయాన్ని సకల ప్రజానీకం అడపాదడపా ఆవేదనను వెలిబుచ్చడాన్ని చాలా సునిశితంగా గమనింవచ్చు. గవర్నర్ల అప్రజాస్వామిక కళంక ఘటనలను పరిశీలిస్తే గతంలో తమిళనాడు రాష్ట్రంలో దాదాపు 20 బిల్లులను గవర్నర్ తొక్కిపెట్టిన క్రమంలో గవర్నర్ ఆర్.ఎన్. రవి, ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ మధ్య ఘర్షణలు మరింతగా చోటు చేసుకున్న పరిణామాలు సంభవించాయి. ఒక దశలో తమిళనాడు అసెంబ్లీ నుండి ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్.రవి సభ నుండి అర్థాంతరంగా నిష్క్రమించడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించడమే కాకుండా ప్రజాస్వామ్యానికి మాయనిమచ్చగా మిగిలింది. ఢిల్లీలో లెఫ్టినెంట్ గవర్నర్‌కి, ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. అలాగే పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి, గవర్నర్‌కి మధ్య సఖ్యత కొరవడింది. అదేవిధంగా కేరళ గవర్నర్ అరిఫ్ మహమ్మద్ ఖాన్, తెలంగాణ గవర్నర్ తమిళిసై మొదలైన వారు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో వైరాలు కొని తెచ్చుకుంటున్నారు. ఇలా ఇంకా దేశంలోని అనేక రాష్ట్రాల్లో గవర్నర్లు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి విధేయులుగా వ్యవహరిస్తుండడం వల్ల తరుచూ వివాదాలు చెలరేగుతున్నాయి. తెలంగాణలో గత సంవత్సరం సెప్టెంబర్ నుండి పెండింగ్‌లో ఉన్న బిల్లుల్ని గవర్నర్ చాలా ఆలస్యంగా ఆమోదిస్తున్న వ్యవహారతీరుపై ఈ యేడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టుజోక్యం చేసుకోవడాన్ని చాలా స్పష్టంగా గమనించవచ్చు. ముఖ్యంగా తెలంగాణ గవర్నర్ తమిళిసై అనుసరిస్తున్న నిరంకుశ అప్రజా




స్వామిక విధానాలని నిరసిస్తూ గతంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ చలో రాజ్‌భవన్‌కి పిలుపునిచ్చి ఏకంగా గవర్నర్ వ్యవస్థని రద్దు చేయాలని నినదిస్తూ పోరుబాట పట్టిన ఘటన ఇంకా తెలంగాణ ప్రజల కళ్లముందు కదలాడుతూనే ఉన్నాయి. పంజాబ్ శాసనసభ ఆమోదించిన బిల్లుల్ని గవర్నర్ బన్వరీలాల్ పురోహిత్ ఏకంగా ఏడు కీలక బిల్లులకు ఆమోదం తెలుపకుండా కావాలని కాలయాపన చేస్తున్నారంటూ ఆమ్ ఆద్మీపార్టీ నేతృత్వంలోని పంజాబ్ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పటిషన్ దాఖలు చేయగా దీనిపై కేసును విచారించిన ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని న్యాయమూర్తులు జె.బి పార్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన త్రిసభ్య బెంచ్ విచారణ జరిపిన సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం చాలా తీవ్రంగా స్పందించడాన్ని గమనించవచ్చు. కేరళ, తమిళనాడు ప్రభుత్వాల నుంచి ఇదే విధమైన పిటిషన్స్ రావడం గమనార్హం. శాసనసభ ఆమోదించిన బిల్లులకు ఆమోదం తెలపడంలో కేరళ గవర్నర్ అరిఫ్ మహమ్మద్ ఖాన్ ఎడతెగని జాప్యం చేయడం అందరికి విదితమే. ప్రభుత్వ యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల నియామకం విషయంలోనూ ఆయా గవర్నర్లు అనుసరిస్తున్న వైఖరిని ఎత్తిచూపుతూ పశ్చిమబెంగాల్, కేరళ, తమిళనాడు ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో ఇప్పటికే పిటిషన్లు దాఖలు చేయడాన్ని సైతం స్పష్టంగా గమనించవచ్చు. ఈ ఘటనలను నిశితంగా పరిశీలిస్తే ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీల రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయస్థానాల తలుపు తట్టేవరకూ గవర్నర్లు ఎలాంటిచర్యలు తీసుకోవడం లేదుఅని చాలాస్పష్టంగా విదితమవుతుంది. దేశంలో రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుంచి మనం ప్రజాస్వామ్య వ్యవస్థలోనే ఉన్నాం. ఇలాంటి వ్యవహారాలను గవర్నర్లు, ముఖ్యమంత్రులే పరిష్కరించుకోవాలి. ప్రత్యేకంగా కోర్టుదాకా రావాల్సిన అవసరం ఎందుకొచ్చింది. అని ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్ ప్రశ్నించడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. నిజానికి ఆయా గవర్నర్లు కావాలని సమస్యలు సృష్టించకుండా ప్రజాస్వామికంగా వ్యవహరిస్తే ఏవిధమైన సమస్యలు ఉత్పన్నం కానేకావు. పైగా కోర్టులకు రావలసిన అవసరం ఎంత మాత్రం ఉండదు అని నిస్సందేహంగా చెప్పవచ్చు. గవర్నర్లు ప్రజలచేత ఎన్నుకోబడిన వారు కాదు అనేవిషయాన్ని వారు గుర్తెరిగి వ్యవహరిస్తే మంచిది. గవర్నర్లు రాజ్యాంగ పరిరక్షకులుగా వ్యవహరించాలే తప్ప కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి ఏవిధంగాను విధేయులుగా వ్యవహరించకూడదు. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన తీర్మానాలను లేదా బిల్లులను గవర్నర్లు ఆమోదించి తీరాలి. లేదా సవరణలు అవసరం అని భావించిన పక్షంలో వాటిలో సవరణలను ప్రతిపాదించాలి. కానీ అవేమీ చేయకుండా నెలలతరబడి లేదా అనేక ఏళ్లతరబడి వాటిని ఆమోదించకుండా పెండింగ్‌లో పెడుతూ గవర్నర్లు కాలయాపన చేస్తుండడం ఇటీవలి కాలంలో హెచ్చుమీరుతుంది. ఈరకంగా రాష్ట్రశాసనసభల ఆమోదం పొందిన బిల్లులను ఎటూ తేల్చకుండా వాటివిషయంలో గవర్నర్లు నాన్చివేత ధోరణిని అవలంబించడం సరైనది కాదు. గవర్నర్లు ఆ అలసత్వాన్ని విడనాడాలి. గవర్నర్లు ఈ రకమైన సంస్కృతికి ముగింపుపలకాలి అని సుప్రీంకోర్టు ప్రత్యేకంగా పేర్కొనడం గమనార్హం. గవర్నర్ల వ్యవహార తీరుపై ఇంత హెచ్చు తీవ్రతతో ఈ రకంగా సుప్రీంకోర్టు ఘాటుగా ప్రతిస్పందించడాన్ని బట్టిచూస్తే ఆయాగవర్నర్ల రాజకీయ వ్యవహారాలను సమూలంగా ప్రక్షాళనచేసే దిశగా అడుగు ముందుకుపడినట్లుగానే భావించవచ్చు. అందువలన ఇకనైననూ ఆయా గవర్నర్లు తమ తమ రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామిక దృక్పథంతో రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాలి. ●

# బిసిల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యం!



సాధం వెంకట్

ఎ డ్లు ఎన్ని వచ్చాయన్నది కాదు, వడ్లు ఎన్ని పండయాన్నది లెక్క అన్నచందంగా ఉంది నేటి రాజకీయాల స్థితి. ఏమి చేసాం అన్నది కాదు బుల్లెట్ దిగిందా లేదా అనే పరిస్థితి నెలకొని ఉంది. రెండు రెండ్లు నాలుగు అన్నది ఎంత నిజమో ఈ దేశంలో బిసిలు 65శాతం దాకా ఉన్నది కూడా అంతే నిజం. రాజకీయంగా బిసి వర్గాలను పక్కనెట్టి పాలక కులాలు తమ రాజకీయ ప్రభను వెలిగించుకోవడం ఏ రకమైన సామాజిక న్యాయం? ఏరకమైన సహజ న్యాయం? చట్టబద్ధ న్యాయం బిసిల రాజ్యాధికారం చట్టుబండలు అవుతున్నవేళ బిసిసంఘాల పగటి వేషాలు, ప్రజలకు ఉండే సామాజిక ఆర్థిక వెనుకబాటుతనం శాపంగా మారుతున్నాయి. రాజ్యాధికారం కోసం బిసిలు కులాల సమూహాన్ని ఐక్యం చేయాలి. అధికారం, హక్కులు విధులు మీద చైతన్యం చేయాలి. వార్డు,గ్రామస్థాయి నుంచి రాష్ట్ర కార్యస్థానం దాకా బిసిలకు జరుగుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ దోపిడీ, ఓటు విలువ ఒక్కసారి ఓటువేసి వందసార్లు బిసిలు పాలక కులాల కాడ ఎందుకు చేతులు కట్టుకోవాలి? వివిధ వ్యవస్థలతో ప్రజాసంబంధాలు ఎలా ఉండాలి? ఇప్పుడు కల్పిస్తున్న హక్కులు లాక్కుంటే వస్తున్నవే' ఈ అరకొర అవకాశాలు పాలక కులాల వాళ్లు ముఖ్యమంత్రి కావడానికి బిసిలను ఓటు బ్యాంకుగా వాడుకోవడానికి కల్పించే అవకాశాలే తప్ప మరొకటికాదు. ఎన్నికలే ధ్యేయంగా జిల్లాకు ఒకటి రెండు ఎమ్మెల్యే సీట్లు గెలుపించుకోవడం కోసం దృష్టిపెట్టడం, గెలవటం లేదా సమీప అభ్యర్థులుగా ఓడిపోవడం, బిసిలు గెలవటం కన్నా ఓడించడంలోనే బిసిల రాజకీయంగా చర్చకి వస్తారు. అప్పుడే రాజకీయ భవిష్యత్తు కూడా ఉంటుంది. రాష్ట్రం మొత్తం మీద 5.6లక్షలు ఓట్లు చీల్చడం, బిసిలనినాదం హైలైట్ కావడం కోసం వంద నుండి వెయ్యి నామినేషన్స్ చందాలతో అయినా వేసి, ఆ నామినేషన్స్‌తో రాజ్యాధికారాన్ని దేశం, ప్రపంచస్థాయిలో నిలబెట్టాలి. దానికి గ్రామపంచాయతీ కేంద్రం కావాలి. పగటి వేషాలు వేయని కాన్సీరామలాంటి బిసి నాయకులు నాయకత్వం






ఉండాలి. ఐదు శాతం ఉన్న కులాలకు భయపడి 60శాతంటికెట్స్ ఇస్తున్నారు. 60 శాతం ఉన్న బిసిలకు ఐదు నుంచి 15 శాతం చట్ట సభల్లో పాలక కులాలు అవకాశం ఇస్తున్నాయి. ఇది ఉల్టా అయితేనే వద్దించే కాడ మనవాళ్లు ఉంటారు. దానికి ఏమి చేద్దాం? ఇప్పుడు చేసే దానికి వెయ్యి రెట్లు చేసినా తక్కువే. తెలంగాణ కల సాకారానికి 65 ఏళ్లు పట్టింది. మూడువేల మంది చనిపోయారు. బిసిల రాజ్యాధికార నినాదాన్ని భోజనాల కాడ, చాయ్ బిస్కెట్స్ ముచ్చటగా చేశారు. ఇదేవిధంగా ఉంటే ఈ కల సాకారానికి వందేళ్లు పట్టినా ఆశ్చర్యం లేదు. బిసిలు 125 కులాలు ఉన్నప్పటికీ ఐదు కులాల్లోనే 95శాతం జనాభా ఉంది. బిసిలలో ఐదారు కులాలు ఐక్యమైనా రాజ్యాధికారం బిసిలదే. కానీ కుర్చీ కాపాడుకునేవాడు, కుర్చీని కోరుకునేవాడు, బిసిలను ఎంబిసిలుగా విడదీసి కుట్రలకు బలవుతున్నారు. బిసిలంటేనే ఐక్యతలేదు. ఎంబిసిలుగా విడదీసే పాలకకులాల మాయలో బిసిలు పడొద్దు. పాలక కులాల సంఖ్య తక్కువ. వాటిని పెంచలేరు. అందువల్ల ఎక్కువఉన్న బిసిలను విడదీసే కుట్రలు పన్నుతున్నారు. స్వామికార్యం పేరుతో స్వకార్యం చేసుకుంటూ వేలాది కోట్లకు అధిపతులు అవుతున్నారు. ముగజీవులైన బిసిలు తాము ఏమీ కోల్పోతున్నామో తెలీకుండా సాంఘిక, సామాజిక, వెనుకబాటుకు గురై ఐక్యత లోపించడంవల్ల నిత్యం మోసానికి గురవుతున్నారు. అన్ని బిసిలు కులాలు ఐక్యంగాఉండి ఎవరు ఎంతో వారికిఅంతా అనే శాస్త్రీయ విధానానికి, పవిత్రమైన ఆలోచనకు రావాలి. అలా జరగకపోతే బిసిలు నిరంతరం మోసపోతూనే ఉంటారు. పాలక కులాలు క్యాస్ట్,క్యాష్ ఉన్న కులాలకు ఓటు బ్యాంకు కోసం వాళ్లు ముఖ్యమంత్రి కావడం కోసం ఇలాంటివి చేస్తారు. ఎవరి కులం దామాషాలో వారికి వాటా దక్కనప్పుడు బిసి, ఎంబిసి అనే వైరుధ్యాలు ఎందుకు? ఇతర కులాలకు ఎంపి, ఎమ్మెల్యే టికెట్స్ ఇస్తున్నారంటే ఎవరి మీద సానుభూతితోకాదు. వాళ్ల జనసంఖ్య ఎక్కువ ఉన్నకులాలకు, పాలక కులాలకు ఓటు బ్యాంకుగా మార్చు కునేందుకు వీరి క్యాస్ట్, క్యాష్‌చూసి ఎన్నికల్లో సీట్లు ఇస్తారు. ఇచ్చినా ఎవరికివారి కుల దామాషా దక్కదు. పాలకుల ప్రయోజ నం కోసం మనం విడిపోయి కొట్లాడడం ఎందుకు అనే భావన బిసి మేధావుల్లో ఉంది. దాన్నిబుచిగా చూపించి ఆకులానికి, ఈ కులానికి సీట్లు వచ్చాయని రెచ్చగొడుతుంటారు. తాము ఏమీ కోల్పోతున్నారో తెలియని మూగజీవులు వైరివర్గాలుగా బిసిలు విడిపోవటం వల్ల రాజకీయంగా ఊహించని నష్టం జరుగుతుంది. ప్రజాస్వామ్యం గెలవాలంటే 60 శాతంపైగా ఉన్న బిసిలకు రాజ్యాధికారం దక్కాలి. ●

# ఆత్మహత్యలు సమస్యకు పరిష్కారం కాదు

దుంగ జయరాం

స మస్యలకి ఆత్మహత్యే పరిష్కారం అయితే ఏనాడో ఈ భూమిపై మానవ జాతి అంతరించిపోయి ఉండేది. ఆత్మహత్య చేసుకునే వారే కాదు ఆత్మహత్యలను ప్రోత్సహించే వారు కూడా చట్టం దృష్టిలో నేరస్తులే. పుట్టింది పూర్తి ఆయుష్షు వరకు బతకడానికేగాని మధ్యలో ప్రాణం తీసుకోవడానికి కాదు. సమస్యలకు ఎదురెళ్లి పోరాడాలి. కాని ఆత్మహత్య పరిష్కారం కాదు. కానీ ఆత్మహత్యలు ఆగడం లేదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం యేటా ప్రపంచవ్యాప్తంగా ఏడు లక్షలకుపైగానే బలవంతంగా వారి ప్రాణాలను తీసుకుంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆత్మహత్యలు చేసుకుంటున్న వారి గణాంకాలు పరిశీలిస్తే 15-29 ఏళ్ల మధ్య వయస్సుగల వారిలో మరణానికి కారణం ముఖ్యంగా ప్రేమ పెళ్లిళ్లు, చదువులో ఫెయిల్ కావడం, మద్యం మత్తుపదార్థాలకు బానిసకావడం, మోసపోవడం తదితర కారణాలుగా చెప్పొచ్చు. మొత్తం జనాభాలో ప్రతిసంవత్సరం సుమారుగా 1.3శాతం మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఆత్మహత్యలలో 77శాతం అల్ప,మధ్య ఆదాయ దేశాలలో జరుగుతున్నాయి. మిగిలిన 23 శాతం అధిక ఆదాయ దేశాల్లో కొనసాగుతున్నాయి. మనదేశంలో నేషనల్ క్రైమ్‌రికార్డ్సు బ్యూరో ఆత్మహత్యలకు సంబంధించిన వివరాలను విడుదల చేసింది. 2022 ఆగస్టు నెలలో విడుదల చేసిన నివేదిక ప్రకారం మనదేశంలో యేటా ఒక లక్షకుపైగా ప్రజలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. 2017 సంవత్సరంలో 1,29,887 మంది, 2018 సంవత్సరంలో 1,34,516 మంది, 2019 సంవత్సరంలో 1,39,123 మంది, 2020 సంవత్సరంలో 1,53,052 మంది, 2021 సంవత్సరంలో 1,64,033 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. దీనిని బట్టి చూస్తే 2021వ సంవత్సరంలో నమోదైన ఆత్మహత్యలు మొదటి సంవత్సరం కంటే 7.2 శాతం ఎక్కువగా ఉంది. రాష్ట్రాలపరంగా చూస్తే అధికంగా ఆత్మహత్యలు చేసుకున్న రాష్ట్రంగా మహారాష్ట్ర 22,207 (13.5శాతం) మందితో ప్రథమ స్థానంలో ఉంది. ఆ తరువాత స్థానాలలో తమిళనాడు 18,925 (11.5శాతం) మంది, మధ్యప్రదేశ్ 14,965 (9.1 శాతం) మంది, పశ్చిమ బెంగాల్‌లో 13,500 (8.2శాతం) మంది కర్ణాటకలో 13,056 (8.0 శాతం) మంది ఆత్మహత్యలు చేసుకున్న రాష్ట్రాలుగా నిలుస్తున్నాయి. దేశం మొత్తం మీద ఈ ఐదు రాష్ట్రాలలోనే సుమారుగా 50.4 శాతం మంది ఆత్మహత్య చేసుకున్నట్లుగా నివేదికలు తెలుపుతున్నాయి. మిగిలిన 49.6 శాతం మంది 23 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాల్లో ఉన్నారు. గమనించవలసిన విషయం ఏమిటంటే దేశం మొత్తం మీద జనాభాలో 16.9శాతం మంది ఉత్తరప్రదేశ్‌లోనే ఉన్నారు. కానీ ఆత్మహత్యల శాతం 3.6 శాతంగా ఉంది. ఛత్తీస్‌గఢ్‌లో 4.8శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 4.9 శాతం గుజరాత్‌లో 5.4 శాతం, కేరళలో 5.8శాతం, తెలంగాణలో 6.2 శాతం, మహారాష్ట్రలో 13.5 శాతం మిగిలిన రాష్ట్రాల్లో 19.0శాతంగా నమోదయ్యాయి. మన తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్‌లో 8,067 మంది, తెలంగాణలో 10,171 మంది



ఆత్మహత్య చేసుకున్నారు. కేంద్రపాలిత ప్రాంతాల్లో చూస్తే ఢిల్లీలో 2840 మంది ఆత్మహత్యలు చేసుకోవడంతో ప్రథమ స్థానంలో ఉంది. తరువాత పుదుచ్చేరి 504 మందితో తర్వాత స్థానంలో నిలిచింది. ఒక లక్ష మంది జనాభాలో ఎంత మంది ఆత్మహత్య చేసుకున్నారో ఆ సంఖ్యను ఆత్మహత్య రేటుగా పరిగణిస్తారు. దీని ప్రకారం చూసుకుంటే 2021వ సంవత్సరంలో మనదేశంలో ఈ రేటు 12గా ఉంది. అండమాన్ నికోబార్ అత్యధికంగా 39.7గా ఉంది. దాని తరువాత సిక్కిం 39.2, పుదుచ్చేరి 31.8, తెలంగాణ 26.9, కేరళ 26.9 ఆత్మహత్య రేట్లుగా ఉన్నాయి. ఈ రేట్లలో తెలంగాణ 7వస్థానంలో, ఆంధ్రప్రదేశ్‌లో 17వ స్థానంలో ఉన్నాయి. చిట్టచివరి రాష్ట్రంగా బీహార్ 0.7 రేటుతో ఉంది. లింగ పరంగా చూస్తే 2021 సంవత్సరంలో 72.5 శాతం మంది పురుషులు, 27.4 శాతం మంది మహిళలున్నారు. ఇదే2020లో తీసుకుంటే పురుషులు 70.9 స్త్రీలు, 29.1 శాతంతో ఉన్నారు. ఎక్కువగా మహిళలు ఆత్మహత్య చేసుకోవడానికి కారణం కట్న కానుకల వేధింపులకు సంబంధించిన సమస్యలే. వయస్సుపరంగా చూస్తే 18 నుండి 30 సంవత్సరాల మధ్య ఉన్నవారు 34.5 శాతంగా30 నుండి 40సంవత్సరాల మధ్యఉన్నవారు 31.7శాతం ఉన్నారు. ఆ ఆత్మహత్యలకు కారణాలు చూసుకుంటే కుటుంబ సభ్యులతో 33.2శాతం, అనారోగ్య కారణాల వలన 18.6శాతం, మాదకద్రవ్యాలకు బానిస అయిన వారు 6.4 శాతం, వైవాహిక సమస్యలతో 4.8శాతం, ప్రేమకు సంబంధించిన వ్యవహారాలతో 4.6 శాతం దివాలా తీయడం, అప్పులు తీర్చలేనివారు 3.9 శాతం నిరుద్యోగంతో 2.2శాతం, నైపుణ్యం, వృత్తిపరమైన సమస్యలతో 1.6శాతం దగ్గరివారి మరణవేదన భరించలేక 1.2శాతం, పేదరికం వలన 1.1 శాతం, ఆస్తితగాదాల వల్ల 1.1శాతం, పరీక్షలలో తప్పినవారు 1.0శాతం, పరువుపోయిందని 0.5 శాతం, అక్రమ సంబంధాల వలన 0.4 శాతం, సంతానం లేదని 0.2 శాతం కారణాలు తెలియని సమస్యలతో 9.7శాతం, ఇతర సమస్యలతో 9.2 శాతం ఆత్మహత్యలు చేసుకున్నారు. సమస్యలతో బాధపడేవారిని గుర్తించి ముందుగా మిత్రులు, కుటుంబ సభ్యులు ధైర్యం ఇవ్వాలి. తల్లిదండ్రులు వారి పిల్లల చదువులలో ఒత్తిడిపెట్టరాదు. చదువంటే కేవలం ఐఐటిల్లో ఇంజినీర్లు, ఎయిమ్స్‌లో డాక్టర్లే కాదని గుర్తెరగాలి. విద్యార్థుల స్థాయి, ఇష్టాలను బట్టి ఇవి మారుతాయి. కుటుంబ సమస్యలు వచ్చినప్పుడు సమస్య పరిష్కారం కోసం పెద్దవారిని ఆశ్రయించాలి. వేధింపులకు గురవుతున్న మహిళలు ధైర్యంగా పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయాలి. ఇప్పుడు చట్టాలు కూడా గట్టిగానే ఉన్నాయి. అనారోగులకు వైద్యులు ధైర్యం చెప్పాలి. మేజర్లయితే ప్రేమికుల వివాహానికి పెద్దలు అడ్డుచెప్పకూడదు. అలాగే విద్యార్థులు కూడా తమ తల్లిదండ్రులు ఎంత కష్టబడి చదివిస్తున్నారో ఆలోచించాలి. మాదకద్రవ్యాలు తీసుకుంటున్న వారిని తల్లిదండ్రులు రేహెబిలిటేషన్ కేంద్రానికి తీసుకువెళ్లి వైద్యం చేయించాలి. సంతానం లేని వారు అనాథ పిల్లల్ని పెంచుకోవాలి. కళాశాలల్లో యూనివర్సిటీలతోపాటుగా సామాన్య ప్రజలకి అవగాహన కలిగించడానికి కౌన్సిలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. చివరగా దేనికైనా చావు పరిష్కారం కాదని గుర్తెరగాలి. అప్పుడే ఆత్మహత్యలు లేని ప్రపంచాన్ని చూడగలం. ●



# కేబినెట్‌లో మార్పులు చేసిన బ్రిటన్ ప్రధాని

## ఇంటీరియర్ మంత్రి సుయెల్లా బ్రేవర్మన్‌పై వేటు
## ఆమె స్థానంలో జేమ్స్ క్లేవర్లీ నియామకం
## కొత్త విదేశాంగమంత్రిగా మాజీ ప్రధాని డేవిడ్ కామెరాన్

**లండన్, నవంబరు 13:** బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ ఆ దేశ హోమ్‌మంత్రి సెయెల్లా బ్రేవర్మన్‌ను పదవి నుంచి తొలగించారు. కొద్దిరోజుల క్రితం లండన్‌లో పాలస్తీనా మద్దతుదారులు చేపట్టిన ర్యాలీని నియంత్రించడంలో పోలీసుల తీరును విమర్శిస్తూ సుయెల్లా బ్రేవర్మన్ ఒక కథనాన్ని ప్రచురించారు. దీనిపై సర్వత్రా తీవ్ర విమర్శలు వ్యక్తం అయ్యాయి. ఆమె ఇతరులను రెచ్చగొట్టేలా కథనాన్ని ప్రచురించారని, దానివల్లే పాలస్తీనా మద్దతుదారులు పెద్దఎత్తున లండన్ వీధుల్లోకి వచ్చారని, ఆమెను పదవి నుంచి తొలగించాలని డిమాండ్లు పెరిగాయి. ఈ నేపథ్యంలో బ్రేవర్మన్‌ను మంత్రి పదవి నుంచి తొలగిస్తూ సోమవారం ప్రధాని సునాక్ నిర్ణయం తీసుకున్నారు. బ్రిటన్ కేబినెట్‌లో సుయెల్లా సీనియర్ మంత్రి. గతంలో మాజీ ప్రధాని లిజ్‌ట్రస్ మంత్రి వర్గంలోనూ ఆమె పనిచేశారు. అప్పట్లో లిజ్‌ట్రస్ ప్రభుత్వం గందరగోళ సమయాన్ని ఎదుర్కొంటోందని విమర్శలు చేశారు. అదే సమయంలో వలసల అంశంపై అధికారిక పత్రాలకు సంబంధించి నిబంధనలను ఉల్లంఘించినందుకు బాధ్యత వహిస్తూ..ఆమె తన పదవికి రాజీనామా చేశారు. అనంతరం రిషి సునాక్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక ఆమెకు మద్దతుగా నిలిచి, ఇంటీరియర్ మంత్రిగా బాధ్యతలు అప్పగించారు. తాజా ఆమె ప్రచురించిన కథనం వివాదాస్పదం కావడంతో మరోసారి పదవి కోల్పోయారు. గతంలో ఆమె వలదారులపై చేసిన విమర్శలు తీవ్ర దుమారం రేపాయి.

**డేవిడ్ కామెరాన్‌కు విదేశాంగ శాఖ:** మరోవైపు, మంత్రివర్గంలో ప్రధాని రిషిసునాక్ కీలక మార్పులు చేశారు. సుయెల్లా బ్రేవర్మన్ స్థానంలో జేమ్స్



క్లేవర్లీకి హోంమంత్రిత్వ బాధ్యతలు అప్పగించారు. ఇప్పటి వరకు ఆయన విదేశాంగ మంత్రిగా ఉన్నారు. ఇక, విదేశాంగ శాఖ బాధ్యతలను మాజీ ప్రధాని డేవిడ్ కామెరాన్‌కు అప్పగించారు. కాగా.. ఓ మాజీ ప్రధాని, చట్టపసభల్లో లేని నేతకు ఇలా మంత్రివర్గంలో స్థానం కల్పించడం యుకె రాజకీయాల్లో అరుదైన సందర్భంగా, త్వరలోనే ఆయనను ఎగువ నామినేట్ చేయనున్నట్లు బ్రిటన్ ప్రభుత్వం వెల్లడించింది. కామెరాన్ 2010 నుంచి 2016 వరకు బ్రిటన్ ప్రధానిగా వ్యవహరించిన విషయం తెలిసిందే.

# ఢిల్లీలో మరింత పెరిగిన కాలుష్యం


## ఆ వరుసలోనే మరో రెండు నగరాలు కూడా..

**న్యూఢిల్లీ, నవంబర్ 13:** ఇప్పటికే కాలుష్య కోరల్లో చిక్కుకున్న దేశ రాజధాని ఢిల్లీని దీపావళి వేడుకలు మరింత కష్టాల్లోకి నెట్టాయి. ప్రస్తుతం రాజధాని ప్రాంతంలో కాలుష్యం తీవ్రస్థాయికి చేరింది. తేలికపాటి వర్షంతో నగరంలో పరిస్థితి కాస్త మెరుగుపడిన విషయం తెలిసిందే. అయితే సుప్రీంకోర్టు ఆదేశాలను బేఖాతరు చేసి ఢిల్లీ వాసులు దీపావళి సందర్భంగా టపాసులు పేల్చడంతో రాజధాని ప్రాంతంలో మరోసారి దట్టమైన పొగ అలుముకుంది. దీంతో ఎక్యూఐ అత్యంత ప్రమాదకరస్థాయికి పెరిగింది. ఆదివారం రాత్రి ఏకంగా 680కి పెరిగినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. కాగా, దీపావళి ఎఫెక్ట్‌తో దేశంలోని మరో రెండు నగరాలు కూడా ఢిల్లీ సరసన చేరాయి. ప్రపంచంలోనే 10 అత్యంత కాలుష్య నగరాల జాబితాను స్విస్ గ్రూప్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ తాజాగా విడుదల చేసింది. ఆ జాబితా ప్రకారం ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరాల్లో దేశరాజధాని ఢిల్లీ అగ్రస్థానంలో నిలిచింది. ఇక మరో రెండు భారతీయ నగరాలు కూడా టాప్ 10లో నిలిచాయి. దీపావళి కారణంగా పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతా, మహారాష్ట్ర రాజధాని ముంబై నగరాలు కూడా తీవ్ర కాలుష్యంలో చిక్కుకున్నాయి. సోమవారం ఉదయం ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 420గా నమోదైంది. ఇది ప్రమాదకర కేటగిరీ కిందకి వస్తుంది. ఇక ఇదే జాబితాలో ఎయిర్ క్వాలీటి సూచిక 196తో కోల్‌కతా నాలుగో



స్థానంలో ఉంది. ఎయిర్ క్వాలిటీ సూచిక 163తో ముంబై 8వ స్థానంలో నిలిచింది. ఎక్యూఐ సూచిక 400 నుంచి 500 మధ్య నమోదైతే వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలో ఉన్నట్లు. ఈ స్థాయిలో ఉండే వాయు కాలుష్యం ఆరోగ్యవంతమైన వ్యక్తులపై కూడా ప్రభావం చూపుతుంది. ఇప్పటికే ఏదైనా వ్యాధులతో బాధపడుతున్నవారికి ఇది అత్యంత ప్రమాదకరం. ఎయిర్ క్వాలిటీ సూచిక 150 నుంచి 200 మధ్య నమోదైతే అస్తమా, ఊపిరితిత్తులు, గుండె సమస్యలతో బాధపడుతున్న వారు అస్వస్థతకు గురయ్యే అవకాశాలు ఎక్కువ. ఎక్యూఐ 0 నుంచి 50 మధ్య ఉంటే మాత్రమే పరిస్థితులు మెరుగ్గా ఉన్నట్లు. ఇదిలా ఉండగా దేశరాజధానిలో ఈ కాలుష్యం రాజకీయ విమర్శలకు దారితీసింది. ఆప్, బిజెపి ఒకదానిపై ఒకటి ఆరోపణలు చేసుకున్నాయి. గాలి కాలుష్యం తీవ్రంగా ఉన్న వేళ ప్రజలు టపాసులు కాల్చేలా బిజెపి నేతలు రెచ్చగొట్టారని ఢిల్లీ పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ ఆరోపించారు. కొన్ని ప్రాంతాల్లో ఉద్దేశపూర్వకంగా టపాసులు కాల్చడం కనిపించింది. గాలి నాణ్యత దిగజారి పోకూడదని ఢిల్లీ ప్రజలు కోరుకున్నారు. కానీ ప్రజలు టపాసులు కాల్చేలా బిజెపి రెచ్చగొట్టింది. ఇప్పుడు ఆ పార్టీ నేతల ప్రవర్తనకు ఢిల్లీ మూల్యం చెల్లిస్తోంది. టపాసులు కాల్చకపో యుంటే ఢిల్లీ వాతావరణం శుభ్రంగా ఉండేది అని ఆప్ నేత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆప్ విమర్శలను బిజెపి ఖండించింది. ప్రజలు తక్కు వమోతాదు ధ్వని ఉన్న టపాసులు మాత్రమే పేల్చారు. ప్రజలు దీపావళి జరుపుకోవడం పట్ల కాంగ్రెస్‌తో సహా కొన్ని పార్టీలకు ఇబ్బందిగా ఉంది. రెండు రోజుల క్రితం నగరంలో వర్షం కురిసింది. వర్షానికి ముందు వరకు వాయు నాణ్యత సూచీ ఎంతుంది? ఇప్పుడు ఎంతకు చేరింది? అని విమర్శలను తోసిపుచ్చింది. కొద్దిరోజుల క్రితం పోల్చుకుంటే ఎక్యూఐ మెరుగ్గానే ఉన్నట్లు చెప్పింది. గత వారాంతంలో ఢిల్లీలో మోసర్తు వర్షాలు కురవడంతో వాయు నాణ్యత సూచీ కాస్త మెరుగుపడింది. ఆదివారం సాయంత్రం ఎక్యూఐ 218గానే నమోదైంది. కాలుష్య పరిస్థితుల దృష్ట్యా ఢిల్లీలో టపాసులు వినియోగంపై సుప్రీం కోర్టు పూర్తి నిషేధం విధించినప్పటికీ చాలా చోట్ల అర్ధరాత్రి వరకు బాణసంచా మోత మోగింది. దీంతో సోమవారం ఉదయానికి ఢిల్లీలో గాలి నాణ్యత మళ్లీ క్షీణించింది. దాంతో నిషేధాన్ని అమలు చేయడంలో ఢిల్లీ అధికారులు విఫలమయ్యారని నెటిజన్లు దుయ్యబడుతున్నారు.

# హమాస్ కమాండర్ అహ్మద్ సియామ్ హతం



**గాజా,నవంబరు 13 :**గాజా ఆస్పత్రిలో వెయ్యి మందిని బందీచేసి హమాస్ ఉగ్రవాది, కమాండర్ అహ్మద్ సియామ్ హతమయ్యారు. ఫైటర్ జెట్ దాడిలో అతను ప్రాణాలు కోల్పోయినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. గాజాలో ఉన్న ప్రజలు తరలింపు ప్రక్రియను అహ్మద్ సియామ్ అడ్డుకున్నట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ దళాలు పేర్కొన్నాయి. హమాస్ సీనియర్ కమాండర్ అహ్మద్ సియామ్‌ను హతమార్చినట్లు ఇజ్రయెల్ మిలిటరీ తెలిపింది. అయితే అతను సుమారు వెయ్యి మంది వ్యక్తుల్ని గాజా ఆస్రత్రిలో బంధించినట్లు తెలుస్తోంద. గాజాలో ఉన్న ప్రజల తరలింపు ప్రక్రియను అహ్మద్ సియామ్ అడ్డుకున్నట్లు ఇజ్రాయిల్ డిఫెన్స్ దళాలు పేర్కొన్నాయి. రంతిసి ఆస్పనరతిలో బందీలను దాచిపెట్టినట్లు ఐడీఎఫ్ తెలిపింది. హమాస్‌కు చెందిన నాసిర్ రద్వాన్ కంపెనీ కమాండరే అహ్మద్ సియామ్. గాజా సిటిలో ఉన్న అల్ బురాక్ స్కూల్‌లో దాచుకున్న సమయంలో జరిగిన ఫైటర్‌జెట్ దాడిలో సియామ్ హతమయ్యాడు. అతనితో పాటు హమాస్ ఆపరేటివ్స్ కూడా ఆ దాడిలో ప్రాణాలు కోల్పోయారు. షిన్ బెట్, మిలటరీ ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ ఇచ్చిన సమాచారం ఆధారంగా ఐడీఎఫ్ ఆ దాడి చేసినట్లు తెలుస్తోంది. ద గివాటీ బ్రిగేడ్ టూప్స్ ఫైటర్ జెట్‌ను ఆపరేట్ చేశాయి. హమాస్ ఉగ్రవాదులు నక్కి ఉన్న ప్రాంతాన్ని పేల్చేశాయి.

## బందీల విడుదలకు హమాస్‌తో ఒప్పందానికి ఇజ్రాయెల్ ఓకే?

**జేరూసలెం,నవంబరు 13 :** హమాస్‌తో పోరు వేళ..బందీల విడుదలకోసం ఇజ్రాయెల్ ఒప్పందం దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ మాటలను బట్టి ఈ విషయం వెల్లడవుతుంది. ఇజ్రాయెల్-హమాస్ మధ్య భీకర పోరు జరుగుతోంది. దాంతో గాజా పౌరుల బతుకు ఛిద్రమవుతోంది. ఇదే సమయంలో అంతర్జాతీయంగా పలు



దేశాలు కాల్పుల విరమణ కోసం డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో బందీలను విడిపించుకునేందుకు ఇజ్రాయెల్ కాస్త పట్టు సడలిస్తోందా? బందీల కోసం హమాస్‌తో ఒప్పందం దిశగా అడుగులు వేస్తోందా? అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఒప్పందం ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నేతన్యాహు సూచనప్రాయంగా వెల్లడించడమే ఇందుకు కారణం. బెంజమిన్ యూఎస్ మీడియాతో మాట్లాడుతూ. మేం ఆ ఒప్పందం చేసుకుంటాం. ఈ ఒప్పందం చేసుకుంటామంటూ ఎన్నో ఉహాగానాలు వినిపించాయి. కానీ మేం గాజలో భూతల దాడులు ప్రారంభించిన కొద్దిసేపటికే అంతా మారిపోయింద్ని అని వ్యాఖ్యానించారు. అయితే బందీలను విడిపించుకోవడానికి ఏదైనా ఒప్పందం జరిగే అవకాశం ఉంటుందా..? అని ప్రశ్నించగా.. ఉండొచ్చు అని ప్రధాని బదులిచ్చారు. దాని గురించి వివరాలు వెల్లడించడానికి మాత్రం నిరాకరించారు. నేను దాని గురించి ఎంత తక్కువ మాట్లాడినే.. అది కార్యరూపం దాల్చడానికి అన్ని అవకాశాలు ఉంటాయ్ని అని తెలిపారు. అలాగే బందీలు విడుదల కాకుండా గాజాలో కాల్పుల విరమణ ఉండదని నెతన్యాహు స్పష్టం చేస్తున్నారు. హమాస్ చెరలో ఉన్నవారిని విడిపించేందుకు వీలైనన్నీ ప్రయత్నాలు చేస్తామని వెల్లడించారు. మరోవైపు..బందీల విడుదల కోసం సంప్రదింపులు జరుగుతున్నాయని, వాటి గురించి బయటకు ఎంత తక్కువగా చెప్తే, అంత మంచిదని శ్వేతసౌధ ప్రతినిధి జాన్ కిర్బీ అన్నారు. ఉత్తర గాజాలో ఉన్న పలు ఆసుపనరతులను ఐడీఎఫ్ దళాలు చుట్టుముట్టాయి. వీటిలో గాజాలో అతి పెద్దదైన ఆల్-షిపా, రెండో అతిపెద్దదైన ఆల్ ఖుద్స్ ఉన్నాయి. దీంతో ఆసుపత్రుల్లో వైద్యపరికరాలు, మందులసరఫరా కష్టతరం అవుతోంది. గాజా ప్రధాన ఆసుపరతి ఆల్ షిపా వద్ద భీకరంగా పోరు జరుగుతోంది. మరో పక్క తాము 20 మంది హమాస్ ఉగ్రవాదుల్ని బంధించినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. దర్యాప్తు నిమిత్తం వారిని ఇజ్రాయెల్ తరలించినటులన పేర్కొంది. భూతల దాడుల వల్ల తాము 44 మంది సైనికులన కోల్పోయినట్లు వెల్లడించింది.



# కాంగ్రెస్ పతనానికి కౌంట్‌డౌన్ షురూ
## ముంగేలి ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ

**రాయ్‌పూర్, నవంబరు 13:** చత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ నిష్క్రమణకు కౌంట్‌డౌన్ ప్రారంభమైందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. తొలి దశ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అంతం ఖాయమైందని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 17న మలి విడత పోలింగ్‌కు ముందు సోమవారం ముంగేలిలో జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీని ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. కాంగ్రెస్ దౌర్భాగ్య పాలనకు చత్తీస్‌గఢ్ ప్రజలు చరమ గీతం పాడనున్నారని చెప్పారు. ఐదేళ్ల పాటు మిమ్మల్ని దోచుకున్న కాంగ్రెస్ పాలకులను సాగనంపే సమయం ఆసన్నమైందని అన్నారు. కాంగ్రెస్‌పార్టీని ప్రజలు ఇక ఎంతమాత్రం కోరుకోవడంలేదు. చత్తీస్‌గఢ్ సిఎం భూపేష్ బఘేల్ రాష్ట్రంలో అవినీతి పాలనతో కోట్లు దండుకున్నారని దుయ్యబట్టారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అవినీతి నేతలపై చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు. చత్తీస్‌గఢ్ సిఎం తన నియోజకవర్గంలో ఓడిపోతారని మీడియా మిత్రులు తనకు చెప్పారని వివరించారు. మహదేవ్ బెట్టింగ్ యాప్ స్కామ్‌లో కాంగ్రెస్ నేతలకు సంబంధం ఉందని ప్రధాని మోడీ ఆరోపించారు. మహదేవ్ యాప్ స్కామ్‌లో రూ. 508 కోట్ల అవినీతి జరిగిందని, కేసులో పెద్ద మొత్తంలో నగదును దర్యాప్తు సంస్థలు స్వాధీనం చేసుకున్నాయని చెప్పారు. చత్తీస్‌గఢ్ సిఎంకు అత్యంత సన్నిహితుడు ఈ కేసులో జైలులో ఉన్నారని గుర్తు చేశారు. ఈ స్కామ్‌లో సిఎంకు ఎంత డబ్బు ముట్టింది, పార్టీ నేతలు ఎంత తీసుకున్నారు, ఢిల్లీకి ఎంత డబ్బు చేరిందనే వివరాలను కాంగ్రెస్ వెల్లడించాలని ప్రధాని మోడీ డిమాండ్ చేశారు.

# భారత్ విద్యార్థుల చూపు అమెరికా వైపే

## 35 శాతానికి పెరిగిన ప్రవేశాలు!

**లండన్, నవంబరు 13:** ఓపెన్ డోర్స్ నివేదిక ప్రకారం.. 2022-23 విద్యా సంవత్సరానికి అమెరికా యూనివర్సిటీల్లో చేరిన అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్య 12 శాతం పెరిగింది. అమెరికా యూనివర్సిటీల్లో ఉన్నత చదువుల కోసం విదేశీ విద్యార్థుల తాకిడి పెరుగుతోంది. తాజాగా అది కరోనా మహమ్మారి మునుపటి స్థితికి చేరుకున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. అమెరికా విదేశాంగ శాఖ, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఓపెన్ డోర్స్ అనే స్వచ్ఛంద సంస్థ గణాంకాల ప్రకారం 2022-23 విద్యా సంవత్సరానికి అమెరికా యూనివర్సిటీల్లో చేరిన అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్య 12 శాతం పెరిగింది. గత 40 యేళ్లలో ఈ స్థాయిలో పెరగడం ఇదే గరిష్టం. ఈ యేడాది విదేశీ విద్యార్థుల్లో భారత్ నుంచి వచ్చిన వారిలో 35 శాతం పెరుగుదల కనిపించడం గమనార్హం.

**భారత్ నుంచి భారీగా:** అమెరికా యూనివర్సిటీల్లో నమోదు చేసుకున్న విదేశీ విద్యార్థుల్లో చైనా అగ్రస్థానంలో కొనసాగుతోంది. చైనా నుంచి దాదాపు 2.9లక్షల మంది (27 శాతం) నమోదు చేసుకోగా రెండో స్థానంలో ఉన్న భారత్ నుంచి 2,69.000మంది (25 శాతం) అమెరికాలో ఉన్నత చదువుల కోసం వివిధ యూనివర్సిటీల్లో నమోదు చేసుకున్నారు. ఈ రెండు దేశాల నుంచే 53శాతం మంది ఉంటున్నారు. భారత్ నుంచి



యేటా ఈ సంఖ్య క్రమంగా పెరుగుతుండగా.. చైనా నుంచి గత మూడేళ్లుగా తగ్గుముఖం పట్టినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. చైనా, భారత్ ల తర్వాత దక్షిణ కొరియా, కెనడా, వియత్నాం, తైవాన్, నైజీరియా దేశాలు ఉన్నాయి. ఈ యేడాది మాత్రం బంగ్లాదేశ్ (28 శాతం), కొలంబియా, ఘనా (32శాతం), భారత్ (35శాతం), ఇటలీ, నేపాల్ (28శాతం), పాకిస్థాన్ (16శాతం), స్పెయిన్ నుంచి అమెరికా బాట పట్టిన విద్యార్థుల్లో భారీ పెరుగుదల కనిపించింది. అమెరికా గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లలో విదేశీ విద్యార్థులు ఎక్కువగా సైన్స్, టెక్నాలజీ, బిజినెస్ విభాగాల్లోనే నమోదు చేసుకుంటున్నారు. కొంతకాలంగా ఈ ప్రోగ్రామ్‌లలో 21 శాతం పెరుగుదల కనిపించగా. అండర్‌గ్రాడ్యుయేట్లలో ఒకశాతం పెరిగింది. గణితం, కంప్యూటర్ సైన్స్ ప్రోగ్రామ్‌లలో చాలా పురోగతి కనిపిస్తోంది. ఈ తర్వాత ఇంజినీరింగ్, బిజినెస్ విభాగాలు ఉన్నాయి. ఇక అంతర్జాతీయ విద్యార్థులకు గమ్యస్థానంగా ఉన్న ఇలినోయ్, టెక్సాస్, మిషిగాన్‌లు సహా 24రాష్ట్రాల్లో చైనా కంటే భారతీయ విద్యార్థులే అధికంగా ఉండటం విశేషం.

కొవిడ్‌కంటే ముందు (2018)లో అమెరికా ఉన్నత విద్య కోసం నమోదు చేసుకునే అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్య (2015-16 నుంచి) యేటా సుమారు 11 లక్షలుగా ఉంటోంది. కొవిడ్ తర్వాత రెండేళ్లపాటు ఈ సంఖ్య తగ్గింది. తాజాగా క్రమంగా పెరుగుతూ ఈ యేడాది మళ్లీ 11 లక్షలకు చేరవయ్యింది. ఇలా విదేశీ విద్యార్థులను గణనీయంగా ఆకర్షిస్తున్నప్పటికీ.. స్థానిక విద్యార్థులను రప్పించడంలో అమెరికా ఉన్నత విద్యాసంస్థలు కష్టాలు పడుతున్నట్లు నివేదికలు చెబుతుండటం విశేషం. ఇలా విదేశాల్లో ఉన్నత చదువు కోసం ప్రయత్నించే అంతార్జాతీయ విద్యార్థులకు గత వందేళ్లుగా 'అమెరికా'నే గమ్యస్థానంగా ఉందని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ సిఇఒ అల్లాన్ ఇ.గుడ్‌మ్యాన్ పేర్కొన్నారు. విద్య విషయంలో భారత్‌తో అమెరికా బలమైన భాగస్వామ్యం కలిగి ఉందని.. ఇది మరింత బలోపేతం అవుతోందని విదేశాంగ శాఖ విద్యవిభాగానికి చెందిన మారియిఎస్ అభిప్రాయపడ్డారు.

# తమిళనాడులోని ఆ ఏడు గ్రామాల్లో.. నిశ్శబ్ద దీపావళి

**చెన్నై,నవంబర్ 13:** తమిళనాడుఈ రోడ్‌లోని ఏడు గ్రామాల్లో ఏటా 'నిశ్శబ్ద' దీపావళి చేసుకుంటారు. దీపావళి పర్వదినంవేళ దివ్వెల వెలుగు లేకాదు. బాణసంచా మోత కూడా సాధారణమే కానీ తమిళనాడు ఈరోడ్ జిల్లాలోని ఆ ఏడు గ్రామాల్లో మాత్రం ఈ పండగను నిశ్శబ్దం చేసుకుంటారు. కేవలం దీపాలకే పరిమితమవుతారు. కారణం ఆ పల్లెలకు సమీపంలో ఓ పక్షుల సంరక్షణకేంద్రం ఉండటమే. దేశవిదేశాల నుంచి వలస వచ్చేవేలాది పక్షులు టపాలసుల శబ్దంతో ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందకు ఈజాగ్రత్తలు తీసుకుంటారు. దాదాపు 22 ఏళ్ల నుంచి ఈ పద్ధతినే పాటిస్తున్నారట. ఈ రోడు జిల్లాలోని సెల్లప్పంపాళయం, వడముగమ్ వెల్లోడ్, సెమ్మదంపాలయం, కరుక్కనకట్టు వాలాసు పుంగపాడి తదితర ఏడు గ్రామాలు ఈ రోడ్ జిల్లాలోని వెలోర్డ్ పక్షుల సంరక్షణ కేంద్రానికి సమీపంలో ఉంటాయి. అయితే .. అక్టోబరు నుంచి జనవరి మధ్యకాలంలో విదేశానికి చెందిన వేలాదిపక్షులు ఈ కేంద్రానికి వలసవచ్చి గుడ్డు పెట్టి పొదుగుతాయి. ఈ నేపథ్యంలో పక్షులకు



అనువైన వాతావరణం కల్పించేందకు, వాటిని భయపెట్టకుండా ఉండేందకుగానూ పక్షుల కేంద్రానికి చుట్టుపక్కల నివసించే 900లకు పైగా కుటుంబాలు బాణాసంచా పెల్చొద్దని నిర్ణయం తీసుకున్నాయి. గత 22 ఏళ్లుగా ఇదే పద్ధతిని అనుసరిస్తున్నాయి. దీపావళి పండుగ సందర్భంగా ఇక్కడ కుటుంబాలు తమ పిల్లలకు నూతనవస్త్రాలు కొనివ్వడమే గాకుండా. టపాకాయలకు బదులు కాకరపువ్వొత్తుల వంటివి మాత్రమే కాల్చేందుకు అనుమతిస్తాయని ఓ వార్తాసంస్త తెలిపింది. ఈ ఏడాది కూడా ఇక్కడి గ్రామస్థులు తమదైన రీతిలో దీపావళిని ఆనందంగా చేసుకుని తమ నిశ్శబ్ద సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నట్లు వెల్లడించింది. దీంతో ఈ రెండు రోజుల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు నమోదు కాలేదని చెప్పింది.

# 'ఇక ప్రపంచం మౌనంగా ఉండదు'..

## గాజా ఆస్పత్రి పరిస్థితులపై డబ్ల్యూహెచ్ఓ ఆవేదన

**గాజా,నవంబరు 13 :** ఇజ్రాయెల్ -హమాస్ పోరు కారణంగా గాజాలోని ఆల్-షిఫా ఆస్పత్రిలో నెలకొన్న భయానక పరిస్థితులపై డబ్ల్యూహెచ్‌వో తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. తక్షణమే కాల్పుల విరమణ జరగాలని అత్యంత పిలుపునిచ్చింది. హమాస్ నెట్‌వర్క్ లక్ష్యంగా ఇజ్రాయెల్ సాగిస్తున్న భీకర భూతల పోరులో గాజాలోని అతి పెద్ద ఆస్పత్రి అల్‌షిఫా వద్ద హృదయ విదాకర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఆస్పత్రి అల్‌షిఫా వద్ద హృదయ విదారక పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఆస్పత్రి కింద హమాస్ ప్రధాన కమాండ్ సెంటర్ ఉందని అనుమానిస్తున్నా ఇజ్రాయెల్ దళాలు చుట్టుముట్టాయి. దీంతో ఈ హాస్పిటల్‌లో విద్యుత్ సరఫరా ఆగిపోయింది. వైద్యపరికారాలు, మందుల సరఫరాకు కూడా తీవ్ర ఆటంకం ఏర్పడంతో రోగుల ప్రాణాలు కోల్పోతూన్నరు. ఈ పరిస్థితులపై ప్రపంచ ఆరోగ్య సంస్థ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం. వ్యక్తం చేసింది. ఇక ప్రపంచం మౌనంగా ఉండబోదని.. తక్షణమే కాల్పుల విరమణ చేపట్టాలని అత్యవసర పిలుపు నిచ్చింది. గాజాలోని అల్-షిఫా ఆస్పత్రి ఆరోగ్య నిపుణులను సప్రదించగలిగాం. అక్కడ పరిస్థితులు ప్రమాదకరంగా భయంకరంగా ఉన్నాయి. మూడు రోజులుగా విద్యుత్, నీటి సరఫరా లేదు. ఇంటర్నెట్ కనెక్షన్ కూడా అంతంత మాత్రంగానే ఉంది. దీనివల్ల ఆ ఆస్పత్రికి మేం అత్యవసర సాయం అందించలేకపోతున్నాం. ఈ ప్రాంతంలో నిరంతరంగా కొనసాగుతున్న కాల్పులు, బాంబు దాడులు ఇప్పటికే సంక్షిష్టంగా ఉన్నపరిస్థితులను మరింత తీవ్రం చేశాయి. రోగుల మరణాలు గణనీయంగా పెరుగుతుండటం విచారకరం. ప్రస్తుతం ఆ ఆస్పనరతి.. ఎలాంటి వైద్యసేవలు అందంచలేకపోతుంది. ప్రజలకు సరక్షిత ప్రాంతాలుగా ఉండాల్సిన ఆస్పత్రుల్లో మరణాలు నిరాశ, నిస్పృహాలతతో కూడిన దృశ్యాలు కన్పిస్తున్నాయి. ఇక, ఈ ప్రపంచ మౌనంగా ఉండదు. కాల్పుల విరమణ.. తక్షణమే జరగాలి అని డబ్ల్యూహెచ్‌వో చీఫ్ టెడ్రోస్ ఆధానమ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. హమాస్ సొరంగాలను లక్ష్యయంగా చేసుకుని ఉత్తర గాజాలో చాలా దూరం చొచ్చుకొచ్చిన ఇజ్రాయెల్ దళాలు భీకర దడులు కొనసాగిస్తున్నాయి. ఐరాస మానవతా సంస్థ గణాంకాల ప్రకారం ఈ ప్రాంతంలోని 36 ఆస్పత్రుల్లో 20 హాస్పిటళ్లు ఇప్పుడుపనిచేయడం లేదు. మరోవైపు, నిరంతరంగా సాగుతున్న బాంబు దాడులతో ఉత్తర



గాజాలో చాలామంది అల్‌షిఫా ఆసుపత్రి వద్ద ఆశ్రయం పొందుతూన్నారు. ఇప్పుడు ఆ ప్రాంతాన్ని ఐడీఎఫ్ చుట్టు ముట్టడంతో అనేకమంది సామాన్యపౌరులు అందులో చిక్కుకు పోయారని అంతర్జాతీయ సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అయతే, ఈ ఆస్పనరతిని హమాస్ తమ రక్షణ కవచంగా వాడుకుంటోందని ఇజ్రాయెల్ ఆరోపిస్తోంది.

# కెసిఆర్ కుటుంబం చేతిలోనే 60శాతం బడ్జెట్

## కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే



సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే

**హైదరాబాద్, నవంబరు 13 ప్రభాతవార్త:** తెలంగాణ వచ్చిన తరువాత కెసిఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. తెలంగాణ కోసం 1200 మంది యువకులు ప్రాణత్యాగం చేశారన్నారు. తెలంగాణలోని ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని అనుకున్నాం కానీ జరగలేదన్నారు. పది ఏండ్ల సంవత్సరాలు తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వం ఉండి ఏం చేశారని ప్రశ్నించారు. తెలంగాణ నిర్మాణం కోసంన సోనియగాంధీ మాట ఇచ్చారన్నారు. అది నెరవేరుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో 60శాతం కెసిఆర్ కుటుంబ సభ్యులచేతుల్లో ఉందన్నారు.

తెలంగాణ ఏ ఒక్కరి వల్ల రాలేదని విఠల్ అన్నారు. త్యాగాలు ప్రజలవి, బోగాలు కెసిఆర్ కుటుంబానికి అన్నారు. పౌర సమాజం తరుపున విజ్ఞప్తి చేస్తున్నాం, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కి కృతజ్ఞతలు తెలుపాల్సిన అవసరం ఉందన్నారు. మంగళవారం నుంచి నిరుద్యోగ యువత వేగవంతంగా ప్రచారం చేయబోతున్నారన్నారు. దంచుడే, దించుడే నినాదంతో పౌర సమాజం ముందుకు వెళ్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తప్పులు చేస్తే ప్రశ్నిస్తామన్నారు. బేషరతుగా కాంగ్రెస్ పార్టీకి మద్దత ఇస్తున్నామన్నారు.

ఉద్యమ ద్రోహులను పక్కన పెట్టుకుని బిఆర్ఎస్ పార్టీ అన్నారు. పార్టీ పేరుతో తెలంగాణ తీసేసిన వాళ్లకు మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. ఉద్యమ ద్రోహులు, ఉద్యమాకరులు ఎవరూ అనేది తెలుసుకోవాలన్నారు. పదేళ్ల పాలనలో అమరుల అడ్రస్ దొరకడం లేదన్నారు. కెసిఆర్ ఆదుకోవాలన్నారు. కానీ పంజాబ్ రైతులు చనిపోతే పరిహారం చెల్లిస్తారన్నారు.

**ఓటమి భయంతో బిఆర్ఎస్ ప్రభుత్వం నాటకాలు: కిరణ్‌కుమార్‌రెడ్డి**

తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, తమ గెలుపు ఖాయం అని టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. తొమ్మిదిన్నర సంవత్సరాల బిఆర్ఎస్ దరిద్రపు పాలన పోవాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాలను బిఆర్ఎస్, బిజెపి కలిసి ఎలక్షన్ కమిషన్ మీద ఒత్తిడి తెచ్చి నిలిపివేయాలని చూస్తుందన్నారు. ఎంసిఎంసిలో మీడియా సర్టిఫికెట్ ఇచ్చిన ప్రచారాలను ఆపనటం కాంగ్రెస్ పార్టీ తప్పుపడుతుందన్నారు. ఓటమి భయంతో ప్రశాంత్ కిషోర్‌తో కలిసి బిఆర్ఎస్ నాటకాలు ఆడుతుందన్నారు. మెట్రోలో ప్రకటనలు రాకుండా అడ్డుపడుతున్నారన్నారు.

బిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలపై వైఫల్యాలు కాంగ్రెస్ గ్యారెంటీలను ప్రజల్లోకి వెళ్లకుండా కుట్ర చేస్తున్నారన్నారు. ప్రజలకు అన్ని తెలుసునని ప్రకటనలు రాకుండా ఆపినంత మాత్రనా ప్రభుత్వంపై అసంతృప్తి పోదని, కాంగ్రెస్ గెలుపు తథ్యం అన్నారు. ఈసి సూచనల మేరకు మార్పులు చేసినా మళ్లీ ఇబ్బందుల పెడుతున్నారని, ఎన్నికల సంఘం సిఈఓ వికాస్ రాజ్‌ను సంప్రదించిన తరువాత స్పందించకపోతే న్యాయస్థానాన్ని వెళ్తామన్నారు.

# పోలింగ్ సిబ్బందికి నియోజకవర్గాల కేటాయింపు

## రెండో దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

## జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, నవంబరు 13 ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈనెల 30వ తేది జరిగే పోలింగ్ కోసం సిబ్బందికి నియోజకవర్గాల కేటాయింపు కోసం ర్యాండమైజేషన్ ప్రక్రియను ఆయా నియోజకవర్గాలకు నియమించిన ఎన్నికల పరిశీలకుల సమక్షంలో సోమవారం జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ పూర్తిచేశారు. జిల్లాలో 15నియోజకవర్గాలలో అవసరమైన పోలింగ్ అధికారులను, సిబ్బందిని కేటాయింస్తూ రెండో దశ ర్యాండమైజేషన్ పూర్తిచేశారు. హైదరాబాద్ 15 నియోజకవర్గాల్లో ప్రత్యేకంగా మహిళా నిర్వహణలో 75 పోలింగ్ స్టేషన్లు, 15 పిడబ్ల్యుడి చొప్పున 15 యూత్ మేనేజ్‌మెంట్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటుతో పాటు 75 మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎన్నికల అధికారి వివరించారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గాలకు ఎన్నికల సిబ్బంది రెండో దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సాధారణ పరిశీలకుల యతీంద్రప్రసాద్, సమీర్ వర్మ, కవిత రాము, గాయత్రి కృష్ణ, దీపాంకర్ సిన్హా, హైదరాబాద్ జిల్లా కలెక్టర్, డిప్యూటీ డిఈఓ అనుదీప్ దురిశెట్టి, అడదనపు కమిషనర్ ఉపేందర్‌రెడ్డి, స్నేహశబరీష్‌లు పాల్గొన్నారు.



సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పుష్పలీల

# నటించడంలో మోడీ, కెసిఆర్ ఇద్దరూఇద్దరే

## మాజీ మంత్రి పుష్పలీల

**హైదరాబాద్, నవంబరు 13 ప్రభాతవార్త:** నటించడంలో ప్రధానమంత్రి నరేంద్రమోడి, సిఎం కెసిఆర్ ఇద్దరూ ఇద్దరే అని మాజీ మంత్రి పుష్పలీల అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మోడి సభలో జరిగిన ఘటన స్టంట్‌లాగా ఉందన్నారు. భేటీ పడావో బేటి బచావో అంటూ నటనా చక్రవర్తి మోడి అన్నారు. మాదిగలను తొమ్మిది సంవత్సరాలుగా పట్టించుకోని మోడి ఇప్పుడు ప్రేమ వలకపోస్తూ వచ్చారన్నారు. మాదిగ సమాజం మంది కృష్ణ మాదిగను చూసి ఆశ్చర్యపోతుందన్నారు. నేను ఉద్యమంలో కుటుంబం వదిలో అరెస్టు అయ్యానని, నా పేరు ఎప్పుడు కృష్ణ మాదిగ ప్రస్తావించలేదన్నారు. అవకాశ వాద రాజకీయాలు చేస్తున్నాడన్నారు.

దళితుల ప్రక్షాన ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఓటు అడిగే అర్హత ఉందన్నారు. కవితను వదిలి సోనియాగాంధీ మీద ఈడి కేసులు పెడుతుంటేనే అందరికి పరిస్థితి అర్థమవుతుందన్నారు. బిజెపి, బిఆర్ఎస్ దోస్తీలన్నారు. సుప్రింకోర్టులో ఉన్న కేసును అధికారం చేతులో పెట్టుకుని ఇక్కడి వచ్చి మాట్లాడినంత మాత్రన ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. నిన్న బ్లాక్ డే అంటూ నా జాతిని మోసం చేస్తున్నారడన్నారు.

# టిపిసిసి వార్ కంట్రోల్ రూం కో-ఆర్డినేటర్‌ల నియామకం

**హైదరాబాద్, నవంబరు 13 ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అనుమతితో 11 మంది వార్ కంట్రోల్ రూం కో ఆర్డినేటర్లను ఆ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్ నియమించారు. ఈమేరకు సోమవారం ఆదేశాలు జారీ చేశారు. టిపిసిసి అధికార ప్రతినిధి అయోధ్యరెడ్డి, డా.లింగం యాదవ్, పిసిసి మీడియా కోర్డినేటర్ కమలాకర్, ఏఐపిసి చాప్టర్ ప్రసిడెంట్ ఇఫ్రాన్ అజీజ్, పిసిసి కాంపాయినింగ్ కమిటీ మెంబర్ అనీత, ఎల్‌డిఎంలు శ్రీకాంత్, సంతోష్‌రుద్ర, అనిల్ కుమార్, పిసిసి లీగల్ సెల్ సునిల్‌రెడ్డిలను నియమించారు.

# స్కూటీ, టిప్పర్ ఢీకొని ఇద్దరు పిల్లల దుర్మరణం

## ● పర్వదినాన మెదక్‌లో తీవ్రవిషాదం

**మెదక్ అర్బన్, నవంబరు 13, ప్రభాతవార్త:** దీపావళి పండుగ పూట రోడ్డు ప్రమాదం ఓ కుటుంబంలో తీవ్ర విషాదం నింపిన సంఘటన ఆదివారం మెదక్ పట్టణం కోలిగడ్డ వద్ద జరిగింది. స్కూటీ, టిప్పర్ ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు పిల్లల తలలపై నుండి టిప్పర్ చక్రాలు వెళ్లడంతో నుజ్జు నుజ్జు అయ్యాయి.

టేక్మాల్ మండలం తంప్లూర్‌కు చెందిన హోంగార్డు శ్రీనివాస్ గతంలో మెదక్ డీఎస్పీ వద్ద పని చేసేవాడు. అతన గతంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆయన భార్య అన్నపూర్ణ సర్వ శిక్షా అభియాన్‌లో పనిచేస్తూ మెదక్‌లోను ఉంటుంది. తన 14 ఏళ్ల లోపు ప్రణయ్, ప్రణీత్‌లు ఇద్దరు కుమారులతో కలిసి ఆదివారం స్కూటీపై మార్కెట్ వైపు నుంచి వస్తుండగా వెనక నుంచి వచ్చిన టిప్పర్ ఢీకొట్టినట్లు స్థానికులు తెలిపారు. స్కూటీపై వెనక కూర్చున్న ఇద్దరు కుమారులు రోడ్డుపై పడడంతో వారి తలలపై నుండి టిప్పర్ చక్రాలు వెళ్లాయి. దీంతో ఇద్దరు పిల్లల తలలు నుజ్జు నుజ్జు కావడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. స్కూటీ నడుపుతున్న అన్నపూర్ణ రోడ్డు ప్రక్కన పడిపోవడంతో ప్రాణాలతో బయటపడింది. కానీ కళ్ల ముందే ఇద్దరు కుమారులు మాంసపు ముద్దలుగా పడి ఉన్న మృతదేహాలను చూసి ఆ తల్లి బోరున విలపించింది. ఇద్దరు పిల్లల మృతి చూసిన ప్రతి ఒక్కరూ కంటతడి పెట్టారు. ఇద్దరి మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గాయపడిన అన్నపూర్ణ సంగారెడ్డిలోని ప్రైవేటు ఆసుపత్రిలో పొందుతుంది. ఇద్దరు పిల్లల దహన సంస్కారాలను సోమవారం మెదక్ పట్టణంలోని నిర్వహించారు.

# నేను ఐటి దాడులకు భయపడే వ్యక్తిని కాదు: మైనంపల్లి

**సంగారెడ్డి బ్యూరో, నవంబరు 13, ప్రభాతవార్త:** నేను అక్రమంగా ఆస్తులు సంపాదించ లేదు...నేను సక్రమంగా సంబంధించి సమాజ సేవ చేస్తున్నా....నేను ఐటీ రైడ్‌లకు భయపడే వ్యక్తిని కాదు అని మైనంపల్లి హన్మంతరావు అన్నారు. సోమవారం సాయంత్రం మెదక్ జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా బిజేవైఎం జిల్లా అధ్యక్షుడు సందీప్ రమాకాంత్ పార్టీకి రాజీనామా చేసి దాదాపు 200 మంది కార్యకర్తలతో మైనంపల్లి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ నా ఇంటిపైన ఐటీ రైడ్‌లు జరుగుతున్నాయని సమాచారం వచ్చింది అన్నారు. వాళ్ల అధికారంలో ఉన్నా, నాకు సమాచారం ఇచ్చిన వాళ్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. మెదక్ జిల్లాను పూర్తిగా నాశనం చేసి సిద్దిపేట అభివృద్ధి చేసుకున్నారు. మెదక్ అభివృద్ధి జరగాలి అంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి అన్నారు. పార్టీ అధికారంలోకి రాగానే ఇంటికి రెండు పించన్‌లు ఇస్తామని మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తాం అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం లేదు, దొరల పాలన సాగుతుంది. నన్ను డిస్టర్బ్ చేయాలి అని చూస్తున్నారు, నేను భయపడే వ్యక్తిని కాదు. ప్రాణం ఉన్నంత వరకు మైనంపల్లి ప్రజాసేవ కోసం పనిచేస్తారు అన్నారు. ప్రభుత్వ అధికారులు బీఆర్ఎస్‌కు తొత్తులుగా పనిచేయడం సరికాదన్నారు. అధికారాన్ని దుర్వినియోగం చేస్తే ప్రజలు తిరగబడే పరిస్థితి వస్తది అన్నారు. అనారోగ్యం కారణంగా ఎవరు చనిపోయే పరిస్థితి ఉండదన్నారు. రూ.పది లక్షల వరకు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. కార్యకర్తలు గడప గడపకు బీఆర్ఎస్ వైఫల్యాలతో పాటు కాంగ్రెస్ 6 పథకాలను వివరించాలన్నారు. మెదక్ నియోజక వర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా నేను ముందుంటానని అన్నారు కార్యక్రమంలో జీవన్‌రావు, వెంకటరమణ, పాండరిగౌడ్, రాజేందర్‌రెడ్డి, లల్లు, మాణిక్యం, లాక్కర్సు శ్రీనివాస్, శివ, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు

## ● మంత్రి, పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి

**మహేశ్వరం, నవంబరు 13, ప్రభాతవార్త:** అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందాలంటే బీఆర్ఎస్‌తోనే సాధ్యమని మంత్రి, మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పి.సబితాఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ పరిధిలోని 17వ డివిజన్ హనుమాన్ నగర్, 4వ డివిజన్ వెంకటగిరి కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. విద్యాశాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి ఆయా కాలనీలలో పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీ వాసులు సబితా ఇంద్రారెడ్డికి ఘన స్వాగతం పలికారు. తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం ఆమె ఓటర్లను కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాలనీ సంక్షేమానికి కృషి చేశానని అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. ఎల్లప్పుడూ మీ మధ్యలోనే ఉంటానని, అందరి ఆశీర్వాదాలు కావాలన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే 400కే గ్యాస్ అందిస్తారని అన్నారు. 2వేలు ఉన్న ఆసరా పెన్షన్లు రూ.5వేలు, 4వేలు ఉన్న వికలాంగుల పెన్షన్ రూ.6వేల వరకు పెంచబోతున్నట్లు తెలిపారు. మహిళలకు ప్రతినెల సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా రూ.3వేలు అందిస్తామని,రైతుబీమా లాగా 93లక్షల తెల్ల రేషన్ కార్డు దారులకు బీమా సౌకర్యం కలిగిస్తామన్నారు. నియోజకవర్గంలోని బడంగ్ పేట్, మీర్‌పేట్, తుక్కుగూడ, జల్‌పల్లి జంట కార్పొరేషన్లు, మున్సి పాలిటీలలో 832కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.


సోమవారం ప్రచారం చేస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

# నేటి నుంచి పవిత్ర కార్తీక మాసం ప్రారంభం

## రాష్ట్రంలోని దేవాలయాలకు ఆధ్యాత్మిక శోభ

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త :** అత్యంత పవిత్రమైన కార్తీక మాసం మంగళవారం నుంచి ప్రారంభం కానుంది. ప్రతీ ఏటా దీపావళి పర్వదినం మరునాడు కార్తీకమాసం ప్రారంభమవుతుంది. అయితే, దీపావళి తరువాతి రోజు సోమవారం సూర్యోదయానికి అమావాస్య రావడంతో మంగళవారం సూర్యోదయం సమయానికి పాడ్యమి ఉండటంతో ఆ రోజు నుంచి ఆకాశదీపం ప్రారంభమవుతోందనీ, అందుకే మంగళవారం నుంచి కార్తీక మాసం ప్రారంభమవుతున్నట్లు భావించాలని పండితులు పేర్కొంటున్నారు. కాగా, కార్తీక మాసం నెల రోజులూ అత్యంత నియమ నిష్టలతో ఉంటారు. ముఖ్యంగా నదీ తీర ప్రాంతాలలో ఉన్న దేవాలయాల్లో దైవ దర్శనం చేసుకుని దీపాలు వెలిగిస్తారు. కార్తీక మాసం నియమాలు పాటించే వారు కేవలం శాఖాహారం మాత్రమే తీసుకుంటారు. ఉల్లి, వెల్లుల్లి, మద్య మాంసాలకు దూరంగా ఉంటారు. దానధర్మాలు గోప్యంగా చేసిన వారికి ఎక్కువ ఫలితాలు ఉంటాయని పండితులు చెబుతున్నారు. ఇక కార్తీక మాసంలో అత్యంత విశేషమైన రోజుల్లో ఈనెల 17న నాగుల చవితి, 20న మొదటి సోమవారం, 24న క్షీరాబ్ది ద్వాదశి, 27న కార్తీక పౌర్ణమి జరుపుకోవాలి. ఈరోజున అన్ని దేవాలయాల్లో అత్యంత భక్తి శ్రద్ధలతో దేవాలయాల్లో దీపాలు వెలిగించి ఉసిరికపై ఒత్తితో దాన్ని వెలిగించి దైవ దర్శనం చేసుకుంటారు. డిసెంబర్ 13న పోలి స్వర్గంతో కార్తీకమాసం పూర్తవుతుంది. ఇదిలా ఉండగా, కార్తీక మాసం శివుడికి, మహా విష్ణువుకు అత్యంత ప్రీతికరమైనదని పురాణాలు చెబుతున్నాయి. కార్తీక పురాణంలో కార్తీక సోమవారం, జ్వాలా తోరణం, మహా శివుడి ప్రాముఖ్యతను తెలియజేసే బలి పాడ్యమి, ఏకాదశి, క్షీరాబ్ది ద్వాదశి శ్రీమహావిష్ణువు ప్రాముఖ్యతను స్పష్టంగా తెలియజేస్తాయి. కార్తీక పురాణంలో కూడా మొదటి 15 అధ్యాయాలు ఈశ్వరుడి ప్రాముఖ్యతను, ఆఖరి 15 అధ్యాయాలు శ్రీహరి ప్రాధాన్యతను తెలియజేస్తాయి. మరోవైపు, కార్తీక మాసం దృష్ట్యా రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని అన్ని ప్రముఖ దేవాలయాలతో పాటు భద్రాచలం, యాదాద్రి, వేములవాడ, కాళేశ్వరం ఆలయాల్లో కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

# 9 సార్లు ఎంపిగా పనిచేసిన వాసుదేవ ఆచార్య కన్నుమూత

## హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి

## సంతాపం ప్రకటించిన సిపిఎం కేంద్ర, తెలంగాణ కమిటీలు

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** సీపీఐఎం పార్టీలో సీనియర్ నేత, 9 సార్లు ఎంపీగా ఎన్నికైన కమ్యూనిస్టు నేత వాసుదేవ ఆచార్య మరణించారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఆచార్య గత కొంత కాలంగా అనారోగ్యంతో ఉండటంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ సోమవారం మరణించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. వాసుదేవ ఆచార్య భార్య ఇటీవలనే మరణించారు. పశ్చిమబెంగాల్‌లోని పురూలియాలో 1942 జులై 11న వాసుదేవ ఆచార్య జన్మించారు. విద్యార్థి దశ నుంచే రాజకీయాల పట్ల ఆకర్షితులయ్యారు. 1980 నుంచి 2014 మధ్య లోక్‌సభకు 9 సార్లు ఎన్నికయ్యారు. ఎంపీగా ఉన్న సమయంలో పలు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీల్లో సభ్యులుగా ఉన్నారు. రైల్వే స్టాండింగ్ కమిటీలో 25 ఏళ్లపాటు సభ్యులుగా వ్యవహరించారు. పలు కార్మిక ఉద్యమాలకు వాసుదేవ ఆచార్య నేతృత్వం వహించారు. వాసుదేవ ఆచార్య మృతి పట్ల సీపీఎం కేంద్ర కమిటీతో పాటు, తెలంగాణ, పశ్చిమబెంగాల్ రాష్ట్ర కమిటీలు సంతాపం ప్రకటించాయి.

# విప్లవద్రోహి చంద్రన్నను నమ్మొద్దు

## సిపిఐ మావోయిస్టు జెడబ్ల్యుఎంపి కార్యదర్శి వెంకటేశ్

**హుస్నాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త :** పెద్ద పల్లి జిల్లా ముతానతరం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన 2023లో పార్టీనుండి లొంగిపోయే క్రమంలో పార్టీ నిధులను కాజేసి వెళ్ళాడని బందారపు మల్లన్న అలియాస్ చంద్రన్నను విప్లవ ప్రలు అమరవీరుల కుటంబాలు నమ్మిపోసవద్దని సిపిఐ మావోయిస్టు పార్టీ జెఎండబ్ల్యుపి కార్యదర్శి వెంటేశ్ విజ్ఞప్తి చేశారు. 1986ప్రాంతంలో మంథని ఏరియాలో దళసభ్యునిగా పనిచేసి దళకమాండర్‌గా జిల్లా కమిటీ సభ్యునిగా పనిచేస్తున్న కాలంలో పార్టీ అవరాల నిమితనతం గడ్చిరోలి జిల్లాకు బదిలీ చేయగా ఈ పరిస్థితిలో ఎదుగుదిగుడులను తట్టుకోలేక పెరుగుతున్న నిర్బంధాలను తట్టుకోలేక ప్రాణభయంతో లొంగిపాయాడని అపుడు పార్టీకి చెందిన నిధులను తీసుకువెళ్ళాడని వెంకటేశ్ ఆరోపిస్తూ అతనిని విప్లవ కుటుంబాలు నమ్మవద్దని వెంకటేశ్ సూచించారు.

# ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీని బదలీ చేయాలి

## కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు: ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీని బదలీ చేయాలని బీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. జిల్లా ఎస్పీ అధికార బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు అనుకూలంగా వ్యవహారిస్తున్న కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ సురేష్‌కుమార్‌ను తక్షణమే ఎన్నికల విధుల నుంచి తప్పించాలని ప్రవీణ్ కుమార్ కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. కాగజ్‌నగర్ పట్టణంలో బీఆర్ఎస్, బీఎస్పీ శ్రేణుల మధ్య పరస్పర ఘర్షణలో పోలీసులు తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని మండిపడ్డారు. కోనేరు కోనప్ప బెదిరింపులపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడం లేదన్నారు. ఎఫ్ఐఆర్ నమోదు కోసం పోలీస్‌స్టేషన్ ముందు ధర్నా చేసే దుస్థితి ఏర్పడిందన్నారు.

# దీపావళి పర్వదినాన టపాసుల ప్రమాదాలు

## గాయాలతో ఏడుగురి చూపు ప్రశ్నార్థకం

## అజాగ్రత్తలే ప్రమాదాలకు కారణం : వైద్యులు

**హైదరాబాద్ (నార్సింగి), నవంబరు 13, ప్రభాతవార్త :** దివ్వెల పండగ దీపావళి రోజున కొందరు అజాగ్రత్తగా బాణాసంచను కాల్చి కళ్లకు గాయాలు చేసుకున్నారు. మరికొందరు తమ ప్రమేయం ఏమీ లేకున్నా ఇతరులు కాల్చిన బాణాసంచా శకటాలు వచ్చి కళ్లకు తగులడంతో చూపును కోల్పోయే ప్రమాదంలో పడ్డారు. ఇంటిల్లిపాది అందరూ కలిసి ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాల్సిన ఈ పర్వదినం వేడుకలు సరైన జాగ్రత్తలు పాటించని కారణంగా కొందరి కంటిచూపును ప్రశ్నార్థకంగా మార్చింది. బాణాసంచాను కాల్చే సమయంలో పేలని వాటిని మళ్లీ పేల్చేందుకు ప్రయత్నించవద్దని, కాళ్లకు చెప్పులు, కళ్లకు అద్దాలు పెట్టుకొని కాల్చాలని అనేకమార్లు దిన పత్రికలు, ప్రసార సాధనాలలో కంటి వైద్య నిపుణుల సలహాలు, సూచనలు ప్రసారం చేసినా ఫలితం ఆశించిన రీతిలో లేకపోయింది. ముఖ్యంగా చిన్న పిల్లలు బాణాసంచాను కాలుస్తుండగా ఖచ్చితంగా పెద్దలు దగ్గరగా ఉండాలని చేసిన సూచనలను చాలా మంది పట్టించుకోకపోవడం వలన ఈ సారి దీపావళి పర్వదినం నాడు కూడా చాలా మంది బాణాసంచాను పేలుస్తూ కళ్లకు గాయాలు చేసుకున్నారు. ఆది,సోమ రెండు వారాల్లో బాణాసంచ పేల్చడం వలన కళ్లకు గాయాలై మొత్తం 67.మంది బాధితులు మెహిదీపట్నంలోని సరోజినిదేవి కంటి ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం వచ్చారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి.రాజలింగం వివరించారు. వీరిలో ఇద్దరి పరిస్థితి ప్రమాదకరంగా ఉండడంతో అత్యవసరంగా శస్త్ర చికిత్సలు నిర్వహించి, మా పరిశీలనలోనే ఉంచుకున్నామని తెలిపారు. మరో ఐదుగురికి అత్యవసర వైద్యం అందించి ఇళ్ల పంపామన్నారు. మిగిలిన 60.మంది ఔట్ పేషంట్లని పేర్కొన్నారు. చాలా మందికి కళ్లవద్ద ఉన్న మృధువైన చర్మం పూర్తిగా కాలిపోవడంతో కళ్లు మూసుకునేందుకు సైతం అవస్థలు పడుతున్నారని, కొందరి కళ్ల నుంచి రక్తం, కన్నీళ్లు కారుతున్నాయన్నారు. అందరికి అత్యున్నతమైన వైద్యంను అందిస్తున్నామని, సాధ్యమైనంత వరకు అందరికి చూపును తీసుకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని సూపరింటెండెంట్ డాక్టర్ రాజలింగం వివరించారు.



బాణాసంచా పేలుస్తూ కళ్లకు గాయాలు చేసుకున్న వారు

**బాణాసంచా బాధితులు**

బాణాసంచాను పేలుస్తూ కళ్లకు గాయాలు చేసుకున్న వారందరికి సరోజిని ఆసుపత్రిలో కంటి వైద్య నిపుణులు అత్యవసర చికిత్సలు అందజేస్తున్నారు. వీరిలో బాచుపల్లికి చెందిన యం.కృష్ణ(5), సిద్ధపేటకు చెందిన రిగ్విద్(11)లు అత్యవసర వైద్యం పొందుతూ ఆసుపత్రిలోనే వైద్యుల పరిశీలనలో ఉన్నారు. శివశంకర్, నాగ్‌నాథ్, జోసెఫ్, సమీర్, సుమన్, రాహిల్, వైష్ణవిలు సోమవారం సాయంత్రం డిశ్చార్జి అయ్యారు. తమ బిడ్డలను జాగ్రత్తగా చూసుకోవడంలో వారు చూపిన నిర్లక్ష్యం చిన్నారుల కంటి చూపుకే ప్రమాదం తీసుకువచ్చిందని డాక్టర్లు అభిప్రాయడ్డారు. అందరికి చూపు వచ్చేలా చికిత్సలు చేస్తామని సరోజినిదేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజలింగం వివరించారు.

**ఖానాపూర్‌లో కాలిపోయిన బాణాసంచా దుకాణం**

గండిపేట మండలం ఖానాపూర్ గ్రామంలో అర్ధరాత్రి సమయంలో ప్రమాదవశాత్తు ఓ బాణాసంచా దుకాణం కాలి బూడిదయ్యింది. అందులో ఉంచిన ఓ సిలిండర్ పేలి, గదిపై ఏర్పాటు చేసిన రేకులన్నీ పగిలిపోయాయి. మూడంతస్థుల వరకు మంటలు ఎగిసి పడడంతో పక్కనే ఉన్న ఇళ్లు పొగతో నల్లగా మారిపోయింది. ఇనుప రేయిలింగ్ మొత్తం కరిగి వంగిపోయింది. బాణాసంచా దుకాణంలోని పటాకులన్నీ భారీ శబ్దంతో పేలుతుండడం, పెద్ద ఎత్తున మంటలు ఎగిసి పడుతుండడంతో స్థానిక ప్రజలు పరుగులు తీశారు. ఏమి జరుగుతుందో తెలియక ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఇళ్ల నుంచి పారిపోయారు. ఫైర్ ఇంజన్లు వచ్చి మూడు గంటల పాటు శ్రమించి మంటలను అదుపు చేశాయి. మాజీ సర్పంచ్‌లు తలారి మల్లేష్ ముదిరాజ్, రామేశ్వరం నర్సి హ్మాలు ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకొని సంబంధిత అధికారులకు సమాచారం అందించి, పరిస్థితిని చక్కదిద్దారు.

# ఎన్నికల్లో ఫ్రీ మంత్రం.. ఉచితాలపైనే పార్టీల ఆశలు

## ● ఓటర్లను ఆకర్షించే యత్నం ● కొత్త పుంతలు తొక్కుతున్న ఎన్నికలు

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** గతంలో ఎన్నికల హామీలు అభివృద్ధి ఆధారంగా ఉండేవి. ఎన్నికలు అంటే ఒకప్పుడు అభివృద్ధి పనులే గుర్తుకు వచ్చేవి. ఎన్నికల సమయంలో మాకు ఓట్లేస్తే మీ కాలనీని, వార్డు, గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం అని రాజకీయ పార్టీలు నప్రచారం చేస్తూ ఓటర్లను ఆకర్షించేవి. అయితే ఇప్పుడా పరిస్థితి లేదు. ఎన్నికల ప్రహసనం మారుతూ కొత పుంతలు తొక్కుతోంది. ఎన్నికల తంతులో ప్రతీ ఏడాది కొత్త మార్పులు వస్తూనే ఉన్నాయి. 80వ దశకం నుండి ఎన్నికల హామీల్లో అభివృద్ధి అంశాలు తగ్గుతూ సంక్షేమ పథకాలకు సంబంధించిన అంశాలు పెరుగుతూ వస్తున్నాయి. ఎన్నికల పుణ్యమా అని రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నా, తాజాగా రాజకీయ పార్టీలు ఉచితాలపై ఆధారపడ్డాయి. ముఖ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ రంగ ప్రవేశం చేసిన సినీ దిగ్గజం ఎన్టీఆర్ రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని ప్రకటించి అప్పట్లో సంచలనం సృష్టించారు. ఆ తర్వాత కిలో బియ్యం ధర ఒక రూపాయికి తగ్గిపోయినా ఎన్టీఆర్ ప్రకటించిన రెండు రూపాయల కిలో బియ్యం అనే పద బంధాన్ని కొట్టలేకపోయింది. ఆ తర్వాత మద్య నిషేధం వంటి హామీలతో ఆయనే మరోసారి చరిత్ర సృష్టించారు. అయితే ఈ హామీలు ఆ తర్వాత కాలంలో కొత్త పుంతలు తొక్కడం మొదలైంది.

2004 ఎన్నికలకు ముందు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉచిత విద్యుత్ హామీతో జనం మనసులను చూరగొన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ హామీ ఆ నాడు దేశ వ్యాప్తంగా పెద్ద సంచలనం అయింది. ఈ హామీ వైఎస్సార్‌ను రైతు బంధవుడిగా ప్రజల్లో ముద్రవేసింది. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఉచిత హామీలను చూస్తూనే ఉన్నా గత అయిదారేళ్లుగా ఉచితాల ప్రభావం ఎన్నికల్లో విపరీతంగా పెరిగిపోయింది. డైరెక్ట్ నగదు పంపిణీ పథకాలు మొదలయ్యాయి. వాస్తవానికి ఉచితాలు ఖజానాకు భారం అయినా, ప్రజల సెంటిమెంట్లతో ముడిపెట్టిన రాజకీయ పార్టీలు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పట్టించుకోకుండా మరీ ఉచిత హామీలను గుప్పించడం షురూ చేశాయి.

తెలంగాణ రాష్ట్రంలో రైతు బంధు, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, వివిధ వర్గాల వారికి యూనిట్ల వారీగా ఉచిత కరెంట్ సరఫరా, పెన్షన్లు, దళిత బంధు, మైనార్టీ బంధు, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ ఇలా ఉచితాలు అమలు చేస్తోంది. ఇక ఆంధ్రప్రదేశ్‌లో అక్కడి ప్రభుత్వం వైఎస్సార్ రైతు భరోసా, జగనన్న విద్యా దీవెన, వ్యవసాయ, బలహీనవర్గాలకు ఉచిత విద్యుత్, కాపు నేస్తం, బిసి నేస్తం, వైఎస్సార్ పెన్షన్ కానుక, వడ్డీ లేని రుణాలు, ఆటో కార్మికులకు వాహన మిత్ర, నేతన నేస్తం ఇలా వివిధ ఉచిత పథకాలను అమలు చేస్తోంది. కాగా ఇటీవల జరిగిన కర్నాటక ఎన్నికల్లో ప్రభుత్వ ఏర్పాటుకు ఉచిత హామీలే కీలక పాత్ర వహించాయి. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, నిరుద్యోగులు, వృద్ధులు తదితర వర్గాలకు నగదు బదిలీ వంటి ఉచిత హామీలతో కన్నడిగులు కాంగ్రెస్ పార్టీకి అనూహ్య విజయం కట్టబెట్టారు. ఇలా ఏటా ఉచితాల హామీలు రాష్ట్రాల ఎన్నికల్లో పెరిగిపోతున్నాయి.

ఈ నేపథ్యంలో తెలంగాణలో జరుగుతున్న ఎన్నికల్లో ఓటర్లను ఆకర్షించేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్‌లు ఉచితాల హామీల బాట పట్టాయి. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా వీటి పర్యవసానం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఖజానాపై తీవ్రంగా పడుతుందని ఆర్థిక శాఖ అధికారవర్గాలు ఆందోళన చెందుతున్నాయి.

# పట్టపగలే టిఎంసి నేత దారుణహత్య

## అనుమానితుడిని కొట్టి చంపిన స్థానికులు



**కోల్‌కతా, నవంబరు 13:** పట్టపగలే తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన నేత దారుణ హత్యకు గురయ్యారు. పశ్చిమబెంగాల్‌లోని దక్షిణ 24 పరగణాల జిల్లాలో సోమవారం ఈ ఘటన చోటుచేసుకుందని మీడియాకథనాలు వెల్లడించాయి. ఈ హత్యకు పాల్పడినట్లుగా అనుమానిస్తోన్న వ్యక్తి స్థానికుల దాడిలో మృతి చెందాడు. టిఎంసికి చెందిన సైఫుద్దీన్ లస్కర్ వెళుతుండగా కొందరు దుండగులు అతడిపై కాల్పులు జరిపారు. తక్షణమే స్పందించిన స్థానికులు అతడిని ఆసుపత్రికి తరలించినా ప్రయోజనం లేకపోయింది. అతడు మృతి చెందినట్లుగా వైద్యులు వెల్లడించారు. లస్కర్‌పై కాల్పులు జరిపిన దుండగుల్ని స్థానికులు వెంటపడి పట్టుకున్నారు. తర్వాత వారిపై దాడి చేయగా ఒకరు మృతి చెందారు. లస్కర్‌పై కాల్పులు జరిపినట్లుగా అనుమానిస్తోన్న ఆ ఇద్దరు వ్యక్తులు సిపిఎంకు చెందిన వారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. లస్కర్ తండ్రి మీడియాతో మాట్లాడుతూ నా కుమారుడు బహిరంగ ర్యాలీలు నిర్వహిస్తున్నాడు. నాకు తెలిసి అతడికి ఎవరితో శత్రుత్వం లేదు. అతడు ఇతరులకు సహాయం చేయాలనే చూస్తాడు. అధికార టిఎంసిలో ఉండటమే అతడు చేసిన తప్పు. స్థానికంగా అధికారం కోసమే సిపిఎం నేతలు ఈ హత్యకు పాల్పడ్డారు అని తీవ్ర ఆరోపణలు చేశారు. అయితే సిపిఎం పార్టీ ఈ ఆరోపణలను ఖండించింది. లస్కర్ తన ప్రాంతంలో మాఫియా రాజ్‌ను నడుపుతున్నాడని ఇనందించింది. ఇదిలా ఉంటే ఈ ఘటనతో స్థానికులు సిపిఎం నేతల ఇళ్లకు నిప్పంటించారు. అయిదు ఇళ్ల వరకు దగ్ధమయ్యాయని తెలుస్తోంది.



# కరాచీ హార్బర్‌లో చైనా సబ్‌మెరైన్, యుద్ధనౌకలు

**న్యూఢిల్లీ,నవంబరు 13 :**డ్రాన్ దేశం చైనాకు చెందిన యుద్ధనౌకలు, పాకిస్తాన్‌లోని కరాచీ హార్బర్‌లో దర్శనమిస్తున్నాయి. హైరెజల్యూషన్ శాటిలైట్ ఇమేజ్‌ల ద్వారా ఈ విషయాన్ని ఓ మీడియాలో సంస్థ ధృవకరించంఇంది. చైనా,పాక్ మధ్య భారీ స్థాయిలో నౌకదలసీ గార్డియన్-3 విన్యాసాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ దృశ్యంచోటు చేసుకున్నట్లు తెలుస్తోంది.చైనాకు చెందిన యుద్ధనౌకలు, జలాంతర్గామి పాకిస్తాన్ కరాచీ హార్బర్‌లో దర్శమిస్తున్నాయి. హైరెజల్యూషన్ శాటిలైట్ ఇమేజ్‌ల ద్వారా ఈ విషయాన్ని ఓ మీడియా సంస్థ ధ్రువీకరించంఇంది. చైనా, పాక్ మధ్య భారీస్థాయిలో నౌకదళసీ గార్డియన్ -3 మిన్యాసాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ దృశ్యం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. చైనాకు చెందిన వార్‌ఇప్‌లు, సబ్‌మెరెన్‌తోపాటు వివిధ రకాల కరాచీ డాక్ యార్డులో ఉన్నట్లు గుర్తించారు.

# మాదిగ సామాజిక వర్గానికి చిత్తశుద్ధితో కేంద్రం న్యాయం

## ● వర్గీకరణపై మోడీ ఇచ్చిన హామీని అమలు చేస్తారు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



సోమవారం బిజెపి మీడియా సెంటర్‌లో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** మాదిగ సామాజిక వర్గానికి సాయం చేయడానికి కేంద్రం చిత్తశుద్ధితో ఉందని, ప్రధాని మోడి హామి ఇచ్చారంటే అమలు చేస్తారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం బిజెపి మీడియా సెంటర్‌లో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ 30 సంవత్సరాల పోరాటం అన్నారు. స్వతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎస్సీ వర్గీకరణపై అనేక కమిటీలు వేయగా, అనేక పోరాటాలు జరిగాయన్నారు.

అనుకూలమని చెప్పి, కంటి తుడుపు చర్యలు చేడమే తప్ప ఈ విషయాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ఎస్సీ వర్గీకరణ నిర్లక్ష్యంగా వ్యవహరించిన మొదటి ముద్దాయి కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఉషారా మెహరా కమిటీని వేసే ఆ కమిటీ ఇచ్చిన నివేదికను కాంగ్రెస్ కోల్డ్ స్టోరేజీ పెట్టింది. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీయే మొదటి ముద్దాయి నాటి మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం ఈ అంశాన్ని పట్టించుకోలేదన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై బిజెపి చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందన్నారు. హైదరాబాద్‌లో జరిగిన బిజెపి జాతీయ కార్యవర్గ సమావేశంలో జాతీయ అధ్యక్షులు నడ్డా ఆధ్వర్యంలో హోంమంత్రి అమిత్ షా ఈ విషయంపై రాష్ట్ర నాయకులతో కలిసి చర్చించడం జరిగిందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి మోడి హామి ఇవ్వడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టులో వర్గీకరణ కేసు నడుస్తోందన్నారు. సుప్రింకోర్టు సిజె ఏడుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం వర్గీకరణ అంశంపై చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు.ఎస్సీ వర్గీకరణ చేపడతామని హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన సభలో ప్రధాని మోడి హామి ఇచ్చారని, అధికారంలోకి రాగానే ఎస్సీ వర్గీకరణ కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. పండిట్ ధీన్‌దయాల్ ఉపాధ్యాయ ఆశయాల మేరకు బిజెపి పనిచేస్తుందన్నారు. వర్గీకరణ అంశంపై కేంద్రం వేగవంతంగా పనిచేస్తుందని, అవసరమైతే న్యాయ పరంగా కాకపోతే చట్టపరంగానైనా ఈ అంశంపై కేంద్రం ముందుకు పోతుందన్నారు. మాదిగ సామాజిక వర్గానికి సాయం చేయడానికి కేంద్రం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. కెసిఆర్ కూడా ఈ అంశాన్ని పట్టించుకోవడంలేదని, కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్లమెంటులో ఏబిసి కేటగిరి అంశాన్ని లేవనెత్తలేదన్నారు.

అసెంబ్లీ టికెట్‌ల విషయంలో బిజెపిలో కొందరికి అన్యాయం జరిగి ఉండవచ్చని, సామాజిక న్యాయం కోసం కట్టుబడి ఉన్నామన్నారు. దళితుడిని సిఎం చేస్తానని మాట తప్పింది కెసిఆర్ అన్నారు.

# సిద్దిపేట, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో 2, దుబ్బాకలో 7 నామినేషన్ల తిరస్కరణ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** నామినేషన్ల పరిశీలనలో భాగంగా సిద్దిపేటలో 39 మంది నామినేషన్లు దాఖాలు చేయగా 2 నామినేషన్లు తిరస్కరణకు గురికాగా 37 నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

దుబ్బాకలో 22 నామినేషన్లు దాఖలు కాగా 7 నామినేషన్లు తిరస్కరణకు గురికాగా 15 మంది నామినేషన్లకు అధికారులు ఒకే చెప్పారు. హుస్నాబాద్‌లో 36 నామినేషన్లు దాఖలు కాగా 2 నామినేషన్లు తిరస్కరించారు. దీంతో 34 మంది నామినేషన్లుకు ఒకే చెప్పారు. గజ్వేల్ 127 మందికి పైగా నామినేషన్లు దాఖలు చేయగా పరిశీలన రాత్రి వరకు కొనసాగడంతో వివరాలు తెలియరాలేదు. ఈనెల 15వ వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉండడంతో అందులో బరిలో ఉండేది ఎంతో మంది తప్పుకునేది ఎంత మందో వేచి చూద్దాం.

# ముగిసిన నామినేషన్ల పరిశీలన

>> తిరస్కరించారు. నిజాబాద్ జిల్లాలో మొత్తం ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలలో మొత్తం 128 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అందులో 26 మంది అభ్యర్థిత్వాలు తిరస్కరణకు గురయ్యాయి. నాగార్జునసాగర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి నామినేషన్ తిరస్కరణకు గురైంది. ఇక్కడి నుంచి ఆయన తనయుడు జైవీర్‌రెడ్డి పూటీ చేస్తున్నారు. జానారెడ్డి నామమాత్రంగా నామినేషన్ దాఖలు చేశారు. ఇక తెలంగాణ వ్యాప్తంగా కూడా పలువురు నామినేషన్లు తిరస్కరించారు.

అందులో ప్రధానంగా స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో రెండు నామినేషన్లు, కరీంనగర్ మానకొండూరులో ఏడు నామినేషన్లు, నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నుంచి మూడు నామినేషన్లను తిరస్కరించారు. కొల్లాపూర్‌లో 21 మంది నామినేషన్ దాఖలు చేయగా 18 మందివి ఆమోదం పొందాయి. సరైన పత్రాలు సమర్పించకపోవడంతో మిగిలిన మూడింటిని తిరస్కరించారు. ఇదే విధంగా ఈనెల 15 వరకు నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు ఉన్నది. కాబట్టి పోటీ నుంచి తప్పుకోవాలనుకునే అభ్యర్థులు ఆ రోజు వరకు తమ నామినేషన్లను ఉపసంహరించుకునే అవకాశం ఉన్నది. నామినేషన్ల ఉపసంహరణ కూడా పూర్తయితే ఏ నియోజకవర్గం నుంచి ఎంత మంది అభ్యర్థులు బరిలో ఉన్నారనేది కచ్చితంగా తేలనుంది. తెలంగాణ అసెంబ్లీకి ఈనెల 30న ఎన్నికలు జరుగనున్నాయి. రాష్ట్రంలోని మొత్తం 119 నియోజకవర్గాలకు ఒకే రోజు పోలింగ్ నిర్వహించనున్నారు. డిసెంబర్ 3న మధ్యప్రదేశ్, రాజస్తాన్,చత్తీస్‌గఢ్,మిజోరం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో పాటే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కూడా వెల్లడికానున్నాయి.

# కుట్రలతో గెలవాలని బిఆర్ఎస్ యత్నం

## గువ్వల బాలరాజుపై దాడి అంతా డ్రామా

## ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేసిన రాజు రిమాండ్ రిపోర్టు ఎందుకు బయటపెట్టడం లేదు?: టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** వబిఆర్ఎస్ నేతలు కుట్రలతో గెలువాలని చూస్తున్నారని టిపిసిసి అధ్యక్షుడుల రేవంత్‌రెడ్డి అన్నారు. తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గువ్వల బాలరాజు దాడి విషయంలో తమపై కెటిఆర్ ఆరోపణలు తగవన్నారు. గువ్వల బాలరాజే అడ్డువచ్చిన వారిపై దాడి చేశారన్నారు. ఇదంతా ప్రశాంత్‌కిషోర్ స్ట్రాటజీ అన్నారు. ఆయన ఎక్కడ ఉంటే అక్కడ ఇలాంటి డ్రామాలు కామన్ అన్నారు. గువ్వల బాలరాజే కనిపించిన వాళ్లపై దాడులు చేస్తాన్నారు. అసెంబ్లీలో సైతం ఆయన ప్రవర్తన చూశారన్నారు.జెడ్‌పి సమావేశంలో మక్తల్ ఎమ్మెల్యేలపై దాడి చేశారన్నారు. డబ్బులు పంచుతున్నారని కాంగ్రెస్ కార్యకర్తలు పోలీసులకు చెప్తే వారిపై కేసులు పెట్టారన్నారు. ప్రశాంత్ కిషోర్ వ్యూహంలో భాగంగానే దాడి అన్నారు. ఎ పిలో కోడి కత్తిఘటన, బెంగాల్ మమతా బెనర్జీ గాయం, కొత్త ప్రభాకర్‌రెడ్డి, గువ్వల బాలరాజ్‌పై దాడులు అన్నారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి దాడి ఘటన విచారణ వివరాలు బయటపెట్టాలని, ఇప్పటి వరకు నిందితుడు రాజు రిమాండ్ రిపోర్టు బయటపెట్టలేదన్నారు. ప్రకటనపై ఎన్నికల అధికారులు ఎందుకు సుమోటోగా కేసు తీసుకోవడం లేదన్నారు. కర్ణాటక నుంచి కూలీ మనుషులను తీసుకుని వచ్చి తప్పుడు ప్రచారం చేశారన్నారు. కోడి కత్తి వ్యూహాన్ని తెలంగాణలో అమలు చేసి సానుభూతి పొందాలని బిఆర్ఎస్ ప్రయత్నం చేస్తుందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరూ భయపడవద్దని, బిఆర్ఎస్ కుట్రలను తిప్పికొట్టాలన్నారు. బిఆర్ఎస్ నేతల్లా వ్యవహరిస్తున్న పోలీసు అధికారులపై మా నాయకులు రెడ్ డైరీలో రాసిపెడుతున్నామని, అధికారంలోకి రాగానే వారిపై చర్యలు ఉంటాయన్నారు. అసుదుద్దిన్ ఓవైసి షేర్వాణి లోపల పైజామా ఉందని అనుకున్న ఓవైసి షేర్వాణి కింద కాకి నిక్కర్ ఉందని అర్థమైందంటూ తీవ్ర విమర్శలు చేశారు. ముస్లింల హక్కుల కోసం కొట్లాడాలని అసదుద్దిన్ తండ్రి బారిష్టర్ చదివించాడన్నారు. రాజాసింగ్‌పై మజ్లీస్ పార్టీ ఎందుకు పోటీ చేయడం లేదన్నారు. కెసిఆర్, మోడి లాంటి దొంగలను కాపాడటానికి ఓవైసి అబద్దాలు చెబుతున్నారన్నారు. అసుదుద్దిన్ ఓవైసి కేసుల లాయర్ ఎవరు? అంట ప్రశ్నించారు. గాయపడిన ప్రభాకర్‌రెడ్డి నడుస్తుంటే మంత్రి మంత్రి హరీష్‌రావు పరిగెత్తి సురభి డ్రామాను మించి నాటకాలు ఆడారన్నారు. హరీష్‌రావుకు దాడికి పాల్పడిన యువకుడి ఫోన్ సంభాషణ ఏమైనా ఉందా అంటూ ప్రశ్నించారు. మరో 15 రోజుల్లో ఇంకో మూడు ఘటనలు జరుగుతాయన్నారు.

# బిఆర్ఎస్‌ను కించపరిచేలా కాంగ్రెస్ ప్రకటనలు

## రేవంత్ ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారు

## రాష్ట్ర ఇసి సిఇఒ వికాస్‌రాజ్‌కు బిఆర్ఎస్ ఫిర్యాదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 13:** రేవంత్‌రెడ్డి ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారని, అలాగే బిఆర్ఎస్ పార్టీని కించపరిచేలా కాంగ్రెస్ ప్రకటనలు ఇస్తోందని,వీటిని వెంటనే నిలిపివేసేలా చూడాలని బిఆర్ఎస్ లీగల్ టీమ్ సోమవారం సీఈవో వికాస్ రాజ్‌ను కలిసి ఫిర్యాదు చేసింది. కాంగ్రెస్ ప్రకటనలపై ఇదివరకే ఫిర్యాదు చేసిన అధికార పార్టీ తాజాగా మరోసారి చేసింది. ఈ మేరకు సీఈవోకు... లీగల్ సెల్ కన్వీనర్ సోమా భరత్ వినతిపత్రం అందించారు. కార్యకర్తల్ని రెచ్చగొడుతూ దుర్భాషలాడుతున్న రేవంత్‌రెడ్డిని ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా నిషేధం విధించాలని బిఆర్ఎస్ లీగల్ టీమ్ కోరింది. ఈ సందర్భంగా సోమా భరత్ మాట్లాడుతూ... మెదక్ ఎంపీ,దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడిని ఖండించకుండా కామెడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అచ్చంపేటలో గువ్వల బాలరాజుపై కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ దాడి చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో ఇప్పుడు ఎందుకు ఇలా జరుగుతుందో ప్రజలు ఆలోచించాలన్నారు. రేవంత్‌రెడ్డిని ఎన్నికల ప్రచారం పాల్గొనకుండా నిషేధించాలని ఈసీని కోరామన్నారు. నిషేధించిన ప్రకటనను బ్యాన్డ్ అని పెట్టి మరీ కాంగ్రెస్ నేతలు ప్రసారం చేస్తున్నారని మండిపడ్డారు.



హైదరాబాద్‌లో బంజారాహిల్స్‌లోని వర్ధమాన్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో సోమవారం వర్ధమాన్ (మహిళల) సహకార అర్బన్ బ్యాంకు సిబ్బంది సమక్షంలో దీపావళి పర్వదినం సందర్భంగా దీపప్రజ్వలనం చేస్తున్న శాంతిలాల్ డాగా

# బిఆర్ఎస్ రాజ్యసభ ఎంపిలకు ప్రివిలేజ్ నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 13:** బిఆర్ఎస్ రాజ్యసభ ఎంపీలకు ప్రివిలేజ్ నోటీసులు జారీ అయ్యాయి. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారనే ఫిర్యాదుతో ఈ నోటీసులు జారీ చేశారు. ఈనెల 28 తేదీలోపు సమాధానం చెప్పాలని రాజ్యసభ చైర్మన్ వెల్లడించారు. బిఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు సభలో రూల్స్‌కు విరుద్దంగా ప్లకార్డులు ప్రదర్శించారని బిజెపి ఎంపీ వివేక్ ఠాకూర్ రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో తదుపరి చర్యల్లో భాగంగా బిఆర్ఎస్ రాజ్యసభ ఎంపీలకు నోటీసులు జారీ చేశారు. సీనియర్ నేతలు కె.కేశవరావు, కెఆర్ సురేష్‌రెడ్డిలతో పాటు వడ్డీరాజు రవిచంద్ర, లింగయ్య యాదవ్, దామోదర్‌రావులు నోటీసులు అందుకున్నారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో జరిగిన ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో బిఆర్ఎస్ రాజ్యసభ ఎంపీలు హౌస్‌లో నిరసనలు తెలుపుతూ ప్లకార్డులు ప్రదర్శించడంపై బిజెపి ఎంపీ రాజ్యసభ చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. సదరు ఫిర్యాదును పరిగణలోకి తీసుకున్న చైర్మన్ సదరు ఎంపీలకు నోటీసులు ఇచ్చారు.

# చరిత్ర తెలుసుకోండి

>> విమర్శించారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని ప్రతి ఒక్కరు పట్టుదల ఉన్న నాయకుడికి తమ ఓటును వేయాలన్నారు. ఆలోచించి నిర్ణయం తీసుకుంటేనే ఐదేళ్లు సంతోషంగా ఉంటామన్నారు. వ్యవసాయ రంగంలో ఎంతో ఘననీయమైన అభివృద్ధి సాధించిన తెలంగాణలో ప్రతి సంవత్సరం 30 కోట్ల టన్నుల ధాన్యం పండిస్తున్నామని రాష్ట్రవ్యాప్తంగా 750 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొంటున్నామన్నారు. దేశంలో తలసరి ఆదాయంలో మన రాష్ట్రం నెంబర్ వన్‌గా ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 270 చెరువుల్లోకి నీరు అందిస్తూ రెండు పంటలకు సాగునీరు అందిస్తున్నామన్నారు. రాభోయే ఎన్నికల్లో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కాంగ్రెస్ నాయకుల మామమాటలకు తలొగ్గి భవిష్యత్‌ను ఆగం చేసుకోవద్దన్నారు. నర్సంపేటలోని పాఖాల చెరువుకు గోదారి జలాల కళ 60 ఏండ్ల సాకారమని దానిని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సాధించారన్నారు. వైద్యపరంగా చూస్తే తెలంగాణ రాష్ట్రం వచ్చాక జిల్లాకో ఆసుపత్రి, జిల్లాకో మెడికల్ కాలేజి తీసుకొచ్చామని పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరిక మేరకు నర్సంపేటకు మెడికల్ కాలేజి మంజూరి చేశామని ఒక్క ఏడాదిలో తెలంగాణ ప్రభుత్వం పదివేల డాక్టర్లను ఉత్పత్తి చేసిందన్నారు. వితంతువులు, వికలాంగులు, వృద్దులు ఆదుకోవడానికి పెన్షన్ పథకాన్ని పెంచిన ఘనత తమదే అన్నారు. పెద్ది సుదర్శన్‌రెడ్డిని నిండు మనసుతో ఆశీర్వదించాలని అందరు కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సభలో స్థానిక ఎమ్మెల్యేఅభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి, మంత్రి సత్యవథిరాథోడ్, ఎంపి మాలోతు కవిత, పసునూరి దయాకర్, బండ ప్రకాష్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూధనచారి, వీ.ప్రకాష్, గ్యాదరి బాలమల్లు, మాజీ ఎంపి అజ్మీర సీతారాంనాయక్, మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్, వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, మాజీ మున్సిపల్ ఐర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్, డివిజన్‌లోని టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



**గిరిజన ప్రాంతాల ప్రజల ఆకాంక్షలను తీర్చాం: భద్రాద్రికొత్తగూడెం జిల్లా సభల్లో సిఎం కెసిఆర్**

**భద్రాద్రికొత్తగూడెం, ప్రభాతవార్త ప్రతినిధి:** పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తన పరిధి దాటి మాట్లాడుతున్నారని, రైతులకు మేలు చేసే 'ధరణి" 'ఉచిత విద్యుత్" 'రైతుబంధు" వంటి ప్రధాన సంక్షేమ పథకాలను బంగాళాఖాతంలో కలిపేసేందుకు కుట్ర చేస్తున్నారని ముఖ్యమంత్రి కల్వకుంట్ల.చంద్రశేఖరరావు దుయ్యబట్టారు. సోమవారం భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట-పినపాక నియోజకవర్గాల పరిధిలో నిర్వహించిన ఎన్నికల సభల్లో ఆయన ప్రసంగించారు. 75ఏళ్ళ స్వతంత్ర భారత చరిత్రలో అత్యధిక కాలం దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ జాతికి ఒరగబెట్టిందేమీ లేదని, దీనివల్ల మునుపటి తెలంగాణా పాలనకు రాజకీయపరిణతి దక్కకుండా పోయిందని ఆరోపించారు. తన ప్రాణాన్ని పణంగా పెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నాం కానీ.,సుస్థిర పాలన చేతికిరాలేదని, ఈ పదేళ్ళ కాలంలో రహదారులు, త్రాగు-సాగు నీరు, విద్య,ఉపాధి వంటి ప్రధాన రంగాల్లో గణనీయమైన పురోగతిని సాధించామని తెలియజేశారు. ధర్మల్‌పవర్ స్టేషన్ విజయవాడకు తరలిపోవడానికి కారకులెవరో ఈ ప్రాంత వాసులందరికీ తెలియంది కాదని, వాళ్ళక్కడ 'ఎవిటిపిఎస్" పేరుతో లబ్ధిపొందుతుండగా, మన హయాంలో 'బిటిపిఎస్" తెచ్చుకున్నామని గుర్తుచేశారు. రైతుల కష్టాలు తీర్చడానికే తాను శ్రమిస్తున్నానని, వ్యవసాయ స్థిరీకరణ కోసం పాటుపడుతున్నానని, ప్రతీ పంటకూ గిట్టుబాటు ధర కల్పిస్తూ ఎవరైనా దరదృష్టవశాత్తూ మరణిస్తే కేవలం 7 రోజుల వ్యవధిలోనే భీమా సొమ్ము అందుతున్నదని చెప్పుకొచ్చారు. తెలంగాణా వ్యాప్తంగా 7500 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, వరి రైతుకు చిన్నపాటి కష్టంకలగకుండా ప్రతి గింజను కొనుగోలు చేస్తూ రైతులను కాపాడుకుంటున్నామని పేర్కొన్నారు.

దళారుల వ్యవస్థతో సంబంధం లేకుండా ఆ రైతుల ఖాతాల్లోకి నేరుగా డబ్బుని పంపుతున్నామని కెసిఆర్ ఉద్ఘాటించారు. ధరణి పోర్టల్, అలానే రైతుకు వ్యవసాయ పెట్టుబడులు వంటి పథకాలు ఇండియామొత్తం మీదా మన రాష్ట్రంలోనే ఉండటం గర్వకారణమన్నారు. రాహుల్‌గాంధీ ఏనాడైనా వ్యవసాయం చేసి ఎరుగునా.,కాబట్టి అతనికి సగటు రైతు కష్టాలు తెలిసే అవకాశం లేదన్నారు. ధరణి పోతే మళ్ళీ పాత రెవెన్యూ వ్యవస్థ చీడపురుగులై రైతులను పీక్కుతింటుందని హెచ్చరించారు. పారిశ్రామికీకరణ-వ్యవసాయ వంటి రంగాలలో తలసరి ఆదాయంలో మనమే అగ్రభాగాన ఉండటాన్ని ప్రత్యర్థులు సహించలేకపోతున్నారన్నారు. వితంతువులు-ఒంటరి మహిళలు భవిష్యత్తులో వీరి పెన్షన్‌ని రూ.4000 నుంచి రూ.5000లకు పెంచబోతున్నామని మరోసారి ప్రకటించారు. భద్రాచలం ఏజన్సీల్లో వర్షాకాలం వస్తే మంచం పట్టిన మన్యం అని శీర్షికలు ప్రతి సంవత్సరం పత్రికల్లో చదివేవారమని, కలుషితమైన మంచినీరు సరఫరా వలన తరుచూ ఇక్కడ ప్రాంత ప్రజలు వ్యాధులబారిన పడేవారని, మిషన్‌భగీరథ వంటి పథకం ద్వారా స్వచ్ఛమైన మంచినీటి సరఫరాతో సామాజిక రుగ్మతలకు పరిష్కారం చూపిందన్నారు. రాష్ట్రానికి ఇరు పక్కలా అటు కృష్ణ-ఇటు గోదావరి నదులున్నా సాగు-తాగు నీటి పరిష్కారానికి గత పాలకులు దృష్టిసారించలేదని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. 16000ల కుటుంబాల్లోని గిరిజనులకు 57వేల ఎకరాల పోడు పట్టాలిచ్చామని, ఈసారి ఎట్టి పరిస్థితిల్లో భద్రాచల శ్రీసీతారాముల వారి సన్నిధికి వచ్చి, ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించి రామాలయ అభివృద్ధికి, పటిష్టమైన కరకట్ట నిర్మాణం ద్వారా వరదల నివారణ శాశ్వత పనులకు శ్రీకారం చుడతానని భరోసా ఇచ్చారు. అవసరమైతే భద్రాద్రి అభివృద్ధి కొరకు శాశ్వత పరిష్కారం కొరకు రెండు రోజులు రాముల వారి సన్నిధిలో ఉండి అభివృద్ధి కార్యక్రమాలకు నాంది పలుకుతానని అన్నారు. పినపాక నియోజకవర్గ అభ్యర్థి రేగా కాంతారావు కోరినవాటిని అన్నింటినీ నూరుశాతం అందించి పినపాక ప్రజలకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన చెప్పారు.

ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యుడు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విఫ్ ప్రస్తుత నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు,భద్రాచలం అభ్యర్థి తెల్లం వెంకటరావు, ఎంపి మాళోత్ కవిత, వద్దిరాజు రవిచంద్ర, నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీలు తాత మధుసూదన్, సిరికొండ మధుసూదనచారి, కొత్తగూడెం అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, సండ్ర వెంకట వీరయ్య, బూర్గంపహాడ్ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, రామకొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కార్తీకమాస విశిష్టత



**హైందవ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార్యవ్యవహారాలు, కాలమానాన్ని బట్టి చూసినట్లయితే తెలుగువారికి సంబంధించిన, చాలా విశిష్టమయిన మాసం కార్తీకమాసము. వరుసగా చూసినట్లయితే కార్తీకమాసము 8వది. ఈ మాసమ్‌లో చంద్రుడు కృత్తికా నక్షత్రంతో కలిసి ఉండటంవలన మాసానికి కార్తీకమాసమని పేరు వచ్చింది.**

పరమేశ్వరుడికి మాఘమాసం (మహా శివరాత్రి రోజులు, అమ్మవారికి ఆశ్వీయాజ మాసం (శరన్న వరాత్రిరోజులు), విష్ణుమూర్తికి ధనుర్మాసం (మార్గ శిరం) రోజులు ఎంతో ప్రాధాన్యమయినవి ఆయా దేవతలకు ప్రతీకరమయినవి. కానీ కార్తీక మాసము మాత్రం ముగ్గురికి సంబంధించి గొప్పదేనని చెప్పుకో వచ్చు. కార్తీక మాసంలో హరిహరాదులను ఎంతో యిష్టంగా ఆరాధించవచ్చు. అమ్మవారిని (లక్ష్మీదేవిని) నిత్యం పూజించవచ్చు.

ఈ కార్తీకమాసమ్ ఆధ్యాత్మి కపరంగా, ఆరోగ్యపరంగా ఎంతో శ్రేష్టమయినవి. కార్తీకమాసమ్‌లోని ముప్పదిరోజులు కూడా ఎన్నో పండగలు పర్వదినాలుగా చేసుకోవచ్చును. కార్తీక మాసమ్ గురించి 'ధర్మసింధు' గ్రంథంలో ఎంతో వివరంగా చెప్పబడింది. దీపావళి పండుగ వెళ్లిపోతూనే దీపాలకాంతుల్ని వెదజల్లే కార్తీకమాసమ్ ఆరవంభమవుతుంది. కార్తీకమాసము నదీస్నానాలు, దానాలు, జపాలు ఎన్నో గొప్ప ఫలితాన్నిస్తాయి. పన్నెండు మాసాల్లో ఏ మాసానికి కూడా దీపం అనే పేరు లేదు. కానీ కార్తీకమాసానికి అంతట ప్రాధాన్యత ఇవ్వబడింది. పరమేశ్వరుడికి ప్రీతికరమయిన సోమవారం. కార్తీక దీపం స్వరూపమయినది. అగ్ని తత్వానికి ఆరాధ్యమయినది. ఉభయ సంధ్యల్లో కార్తీకమాసమ్‌లో దీపం ప్రధాన మయినది అగ్నిని ఆరాధించినట్లయితే నిత్యం, యజ్ఞాలు, హోమలు చేసినంత పుణ్యఫలితం చేకూరుతుంది. కార్తీక మాసమ్‌లో సూర్యోదయానికి ముందు పెట్టిన దీపం విష్ణుమూర్తికి చెందుతుంది. అదేవిధంగా సూర్యోదయానికి తరువాత పెట్టినదీపం పరమశివునికి చెందుతుంది. కార్తీకమాసంలో విష్ణువుకు ఉన్నటువంటి నామమ్ కార్తీకదామోదరుడు. కార్తీకమసంలో దీపాలు నువ్వులనూనెతోనే పెట్టాలి.. కార్తీకమాసంలో కార్తీక పౌర్ణమితోపాటు, బలిపాడ్యమి, యమవిదియ, ఏకాదశి, క్షీరాభిద్వాదశి, భగినీ తృతీయ, నాగుల చవితి, చివరి రోజుయినటువంటి పోలి అమావాస్య (స్వర్గారోహనం) స్వర్గ ప్రయాణం, కార్తీక దీపోత్స వం ఇలాంటి పర్వదినాలు ఎన్నో ఉన్నాయి. ఏదేమయినా హరిహరాదులకు ఎంతో ప్రీతికరమయిన మాసమ్ కార్తీకమాసం. నెలరోజులపాటు ప్రతి ఇళ్లు ఒక దేవాలయంగానే కన్పిస్తుంది. కార్తీకమాసంలో ఎక్కు వగా పరమశివుణ్ణే ఆరాధిస్తాము. కార్తీకమాసమ్‌లో ఉల్లి, వెల్లుల్లి, మధ్యం మాంసం తీసుకోరాదు. ఇంతేకాకుండా కార్తీకమాసం ఆరంభం అయ్యిందంటే హరిహరాదుల తనయుడు శ్రీ శబరిమల ధర్మశాస్త్రా హరిహరపుత్రుడు అయ్యప్ప స్వామి మాలలు వేసుకునే భక్తులు ఎక్కడ చూసినా నీలి/నలుపు వస్త్రధారణతో దర్శమిస్తారు. కార్తీకమాసంలో భజ నలు, కీర్తనంతో ఊరంతా మారు మ్రోగి పోతుంది. చన్నీటిస్నానాలు ఎకభుక్తమ్, భూతలశయనం, ప్రతి ఒక్కరిలోనూ అయ్యప్పనే చూడడం ఇవాన్నీ అయ్యప్ప దీక్షలో ముఖ్యభాగాలుగానే చెప్పుకోవాలి. భక్తితోపాటు ఆరోగ్యం కూడా బాగుంటుంది. కార్తీకమాసం తులసి పూజ ఎంతో ప్రాధాన్యమయినది. కార్తీకమాసమ్‌లో వెలిగించే దీపాలను 'కార్తీక దీపాలు' అంటారు. కార్తీక మాసంలో ఆచరించే విధానాలు ఆరు రకాలుగా ఉంటాయి. కేవలం ఒక్క సోమవారంకానీ, ఆరోగ్యం సహకరించే వారయితే మాసాంతం వరకుగానీ పూర్తిగా ఉపవాసం ఉంటూ తులసి తీర్థం పుచ్చుకుంటూ, కేవలం ఒక్క సోమవారం మాత్రమే ఆచరించేవారు తెల్లవారి భోజనం చేయవచ్చును ఉదయాన్నే ఆహారాన్ని తీసుకొని రాత్రి ఉపవాసం ఉండవచ్చు. దీనినే ఏకభుక్తమ్ అంటారు.



ప్రొద్దంతా ఉపవాసం ఉండి, (ప్రదోష కాలలో) శివార్చ చేసి భోజనం చేయవచ్చు. దాన్నే 'నక్త వ్రతమ్' అని అంటారు.

ఉదయమంతా ఏదీ తీసుకో కుండా ఉపవాసమ్ ఉండి సాయంత్రం పూట ఎవం˘యినా ఆయాచితంగా పెట్టిన ఆహారాన్ని స్వీకరించ వచ్చును.

ఇన్ని విధాలుగా చేయలేనివారు సూర్యోద యానికి ముందే స్నానాదులు ముగుంచుకుని శివున్ని స్మరించు కున్నట్ల యితే సరిపోతుంది. ఇలా కూడా చేయలేని వారు కనీసం నువ్వులను దానం చేసినా కూడా కార్తీక మాస నియమాలను ఆచరిస్తూ, ముప్పది రోజులు వ్రతం చేసినట్లే అవుతుంది.

నదీస్నానాలతో దీపాలతో, పూజలతో, జనాలు, తపాలతో సాగి పోయేదే కార్తీక మాసం. కార్తీక మాసంలో దీపాలు పెట్టినట్లయితే సం వత్స రమంతా దీపాలు పెట్టిన ఫలితం దక్కు తుంది. ❑

# చలిలో కాస్త జాగ్రత్త



**చలికాలం మొదలైపోయింది. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే చిన్నా పెద్దా, అందరూ జబ్బు పడే ప్రమాదముంది. కాబట్టి పోషకాహారం. మెరుగైన జీవనశైలి పద్ధతులు పాటించాల్సిందే. ఇమ్యూనిటీనీ పెంచుకోవాల్సిందే. అందుకు ఏం చేయాలంటే.**

**వెచ్చగా..** ఈ కాలంలో శరీరం ఎప్పుడూ వెచ్చగా ఉండేలా చూసుకో వాలి. అందుకోసం శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు వేసుకో వాలి. ఇలా చేస్తే జలుబు, దగ్గు జ్వరం లాంటి వాటిని దూరం పెట్టొచ్చు.

**సూర్యరశ్మి తాకేలా..** రోజూ ఉదయం కనీసం 20-30 నిమిషాలు ఎండలో కూర్చోవాలి. ఇలా చేస్తే శరీరం వెచ్చగా ఉండటంతోపాటు కావాల్సిన విటమిన్-డి కూడా అందుతుంది.

**ఒమేగా-3 ఫ్యాటీ అమ్లాలున్న ఆహారం :** చలికాలంలో జలుబు, దగ్గు, కీళ్ల నొప్పులు ఎక్కువగా బాధిస్తాయి. వీటిని ఎదుర్కోవాలంటే ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలున్న ఆహారాన్ని రోజూ తీసుకోవాలి. వీటిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. వీటివల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. కాబట్టి రోజూ ఎండు ఫలాలు, ఆవిసె గింజలు, పొద్దు తిరుగుడు గింజలు, చేపలను తింటే సరి.

**పండ్లు, కూరగాయలు :..** ఈ కాలంలో వీటిని ఎక్కువగా తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారు. వీటిలో పోషకాలతోపాటు యాంటీ ఆక్సిడెంట్ సమ్మేళనాలు, విటమిన్ ఎ,బి, సిలు మెండు, పీచు, క్యాల్షియం కూడా అధికమే. పండ్లు, తాజా కూరగాయలను ఎక్కువగా తీసుకోవడం వల్ల జీవ క్రియలు సాఫీగా సాగడమే కాకుండా రోగనిరోధక శక్తి పెరుగుతుంది కూడా.

**నీళ్లు ఎక్కువగా..** ఈ కాలంలో చాలామంది నీళ్లను తక్కువగా తాగుతారు. ఇలా చేయడం వల్ల రోగనిరోధక శక్తి, జీర్ణవ్యవస్థ బలహీనమవుతాయి. ఇవి ఆరోగ్యంపై దుష్ప్రభావాన్ని చూపిస్తాయి. అలాగే చర్మం, జుట్టుపై కూడా, అలా జరగకుండా ఉండాలంటే సమృద్ధిగా నీళ్లు తాగాల్సిందే. వీలైతే గోరు వెచ్చని నీళ్లు తాగడం మరీ మంచిది. ఇవి శరీరంలోని మలినాలను బయటకు పంపుతాయి. ఈ సమయంలో వేడి వేడి సూపులు, హెర్బల్ టీలు తాగితే శరీరానికి కావాల్సిన నీరు అందుతుంది. ❑

# కండిషనర్ రాస్తున్నారా

**ఎన్ని రకాల ఉత్పత్తులు వాడుతున్నా జుట్టు రాలుతుంటే ఈ సహజ కండిషనింగ్ ప్యాక్‌లు వాడి చూడండి. ఫలితం ఉంటుంది.**

- రెండు గుడ్ల తెల్లసొనలో చెంచా చొప్పున ఆలివ్‌నూనె. వెనిగర్, తేనె వేసి బాగా కలపాలి. ఆపై దీన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకూ పట్టించాలి. ఆపై హెయిర్‌క్యాప్ పెట్టి, పది నిమిషాల తర్వాత గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరి.



- కప్పు అరటిపండు గుజ్జులో కొద్దిగా పాలు, చెంచా చొప్పున తేనె. ఆలివ్‌నూనె.. గుడ్డు కలిపి బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని తలకు ప్యాక్ వేస్తే మంచి కండిషనర్‌లా పనిచేస్తుంది. వెంట్రుకలు రాలే సమస్య తగ్గుతుంది.
- చెంచా కొబ్బరినూనెలో చెంచా చొప్పున తేనె, నిమ్మరసం, గులాబీనీరు, పెరుగు వేసి బాగా కలపాలి. తలస్నానం చేశాక ఈ మిశ్రమాన్ని జుట్టుకు రాసి రెండు నిమిషాల ఆగి మరోసారి చన్నీళ్లతో శుభ్రం చేస్తే చాలు. ❑

# దగ్గు తగ్గకపోతే..



జలుబుతోనో జ్వరంతోనే దగ్గు వస్తే ఓ వారానికో పదిరోజులకో తగ్గుతుంది. అలా కాకుండా కొన్ని వారాలూ నెలల తరబడి ఉంటుంటే అది దీర్ఘకాలిక వ్యాధిగా మారిందని గుర్తించాలి. దాన్ని తగ్గించుకునేందుకు ఎన్ని మందులు వాడినా కొన్ని సందర్భాల్లో ఎలాంటి ఫలితం కనిపించదు. అలాంటప్పుడు బి12 పరీక్ష చేయించుకుంటే మేలు అంటున్నారు వైద్య నిపుణులు. దగ్గు తగ్గకపోవడానికి బి12 లోపం కూడా ఒక కారణమే అని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది లోపించడం వల్ల దగ్గుతోపాటు చర్మం పాలిపోవడం, డిప్రెషన్, తరచూ తలనొప్పి, కండరాలు పట్టేయడం.. వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. కాబట్టి ఈ బి12 విటమిన్ లోపించిందీ అనుకుంటే అది ఎక్కువగా ఉండే చేపలు, చికెన్, గుడ్లు, పాల ఉత్పత్తుల్ని ఆహారంలో భాగంగా తీసుకోవడంతోపాటు సప్లిమెంట్లు వాడితే ఫలితం ఉంటుంది.

# ఇవి తింటే.. బరువు తగ్గొచ్చు

**శరీరంలో క్యాలరీలు పెరగాలంటే ప్రత్యేకంగా ఆహారం తీసుకుంటాం. కొన్ని రకాల ఆహారంతో క్యాలరీలు తగ్గుతాయంటున్నా నిపుణులు. ఈ నెగెటివ్ క్యాలరీ ఫుడ్..**

**రెండు రకాలు..** క్యాలరీలు రెండు రకాలు. ఆహారం ద్వారా పెరిగే క్యాలరీల్లో మొదటి రకంలో పోషక గుణాలు తక్కువగా ఉండి బరువును మాత్రమే పెంచడానికి సహకరి స్తాయి. రెండో రకంలో పీచు, నీరు అత్యధికంగా ఉం టాయి. ఇవి జీర్ణం కావడానికి ఎక్కువ శక్తి అవసరం. శరీరానికి వచ్చే క్యాలరీల కన్నా జీర్ణమవడానికి ఎక్కువ ఖర్చు అవుతాయి. ఈ నెగెటివ్ క్యాలరీ ఫుడ్ మాత్రమే బరువు సమస్యను దూరంగా ఉంచుతుంది.

**ఆకుకూరలో..** సెలరీ ఆకు కూరలో పీచు ఎక్కువ. ఎ,సి విటమిన్లు, ఫోలేట్ పుష్కలం. జీర్ణం కావడానికి ఎక్కువ శక్తి ఖర్చు అవుతుంది. తద్వారా శరీరం అతితక్కువ క్యాలరీలు పొందు తుంది. అలాగే బ్లూ, స్ట్రా, రాస్‌బెర్రీస్‌ను అరకప్పు తీసుకుంటే వీటిలోని తక్కువస్థాయి గ్లైసెమిక్ ఇండెక్స్ (జిఐ), ప్రొటీన్లు క్యాలరీలను పెంచవు. వీటిలోని యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కారకాలను దరిచేరనివ్వవు.

**కాయగూరలు..** పీచు, పొటాషియం, సి విటమిన్, లైకోపిన్ యాంటీ ఆక్సిడెంట్లు ఉండే టొమాటోతో బరువు తగ్గొచ్చు. క్యారట్‌లో పీచు అధికం, తక్కువ తీసుకున్నా కడుపు నిండినట్టుంది. ఎక్కువ ఆకలి వేయదు. బ్రకలీలోని క్యాల్షియం, ఫాస్ఫరస్, విటమిన్ కె.ఐరన్ ఎముకలను ఆరోగ్యంగా ఉంచు తాయి. ఐరన్, ఫోలిక్ యాసిడ్ రక్తహీనత రాకుండా కాపాడ తాయి. మెదడును చురుకుగా ఉంచు తాయి. ముఖ్యంగా బరువు సమస్యను దూరం చేస్తుంది. కీరదోసలో నీటిశాతంతోపాటు విటమిన్లు, ఖనిజాలు, పీచు ఎక్కువ. ఇది జీర్ణమవడానికి అధిక శక్తి అవసరం.



**పండ్లు :** పెచ్చకాయలో నీటిశాతం ఎక్కువ ఎ, బి6, సి విటమిన్లు లైకోపిన్ ఉండా వ్యాధి నిరోదక శక్తిని పెంచుతాయి. హృద్రోగాలను దరి చేరనివ్వదు. రక్తపోటును అదుపులో ఉంచుతుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. ❑

---

## తెర

# నాగచైతన్య 'ధూత' వెబ్‌సిరీస్

టాలీవుడ్ యంగ్ హీరో, అక్కినేని నాగచైతన్య ప్రధానపాత్రలో , దర్శకుడు విక్రమ్ కె.కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన హారర్ వెబ్‌సిరీస్ దూత. ఈ వెబ్‌సిరీస్ షూటింగ్ పూర్తయి చాలా కాలం అయ్యింది.. అయితే ఈసిరీస్ రిలీజ్ డేట్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.. అయితే ఈ వెబ్ సిరీస్ డిసెంబర్ 1 నుంచి ప్రముఖ ఓటిటి ఆమెజాన్ ప్రైమ్ వీడియో లో ప్రసారం కానుంది.. దీనిపై త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. నాగ చైతన్య, విక్రమ్ కె.కు మార్ కాంబినే షన్ లో మనం, థాంక్యూ చిత్రాలు వచ్చిన సంగతి తెలిసిందే మూడోసారి వీరు కలిసి చేస్తున్న ప్రాజెక్టు ఇది.. పార్వతి, ప్రియాభవానీ శంకర్ కీలకపాత్రల్లో నటించారు. ఈ వెబ్‌సిరీస్ కోసం ఫ్యాన్స్ ఎంత గానో ఎదురు చూస్తున్నార.



# 'కాంప్రమైజ్ కాకుండా తెరకెక్కించాం'

స్పార్క్ లైఫ్ వంటి భారీ బడ్జెట్ చిత్రంతో విక్రాంత్ వంటి యంగ్ హీరో తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయం కాబోతున్నారు. విక్రాంత్ ఈసినిమాతో హీరోగామాత్రమే కాకుండా కథకుడు, స్క్రీన్‌ప్లే రైటర్.. దర్శకుడిగానూ ఎంట్రీ ఇవ్వబోతున్నారు.. డెఫ్ ఫ్రాగ్ ప్రొడక్షన్స్ మీద రాబో తున్న ఈచిత్రంలో మెహరీన్, రుక్సర్ థిల్లాన్ హీరోయిన్లుగా నటించారు. హేషమ్ అబ్దుల్ వహబ్, ఈచిత్రానికి సంగీతం అందించారు. ఐదు భాషల్లో ఈచిత్రం నవంబర్ 17న విడుదల కాబోతోంది.. ఈసందర్భంగా తాజాగా ఈచిత్రం నుంచి ఈవిల్ సైడ్ ఆఫ్ స్పార్క్ లైఫ్ పేరుతో స్నేక్ పిక్‌ను రిలీజ్ చేవారు.. ఈ మేరకు యూనిట్ మీడియాతో మాట్లాడింది.. విక్రాంత్ మాట్లాడుతూ, చంద్రమోహన్ గారి మరణం చాలా బాధాకరమని అన్నారు. ఆయన లేని లోటు తీర్చలేనిదన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని అన్నారు. ఇంతవరకు మేం స్పార్క్ నుంచి ప్రేమను చూపిం చామని, యాక్షన్ చూపించామని, ఇన్వెస్టిగేషన్ చూపించామని, కానీ ఇంత వరకు చూపించకుండా ఓ సర్‌ప్రైజ్‌ను దాచి ఉంచామన్నారు.. లైఫ్ అనేది స్పార్క్ క్యాప్షన్ అన్నారు. లవ్, క్రైమ్, యాక్షన్ చూపించామని తెలిపారు. ఇపుడు ఈవిల్‌నుచూపించామని అన్నారు. మెహరీన్, రుక్సర్ ఈసినిమాకు వందశాతం న్యాయం చేశారని అన్నారు. అందరూ అద్భుతంగా నటించారని, ఎక్కడా కాంప్రమైజ్‌కాకుండా తెరకెక్కించామని తెలిపారు. కార్యక్రమంలో మెహరీన్, రుక్సర్ థిల్లాన్ తదితరులు నటించారు.






# టీజర్‌ను చూడగానే సినిమా చూడాలని అన్పించింది: అల్లు అర్జున్

యువదర్శకుడు అజయ్ భూపతి తెరకెక్కించిన సినిమా మంగళవారం.. ఆర్ఎక్స్ 100, మహాసముద్రం చిత్రా తర్వాత ఆయన తీసిన చిత్రమిది.. పాయల్‌రాజ్‌పుత్ రంగం, ఫేమ్ అజ్మల్ అమీర్ జంటగా నటించారు. ఈచిత్రానికి అజయ్ భూపతి ఎ క్రియేటివ్ వర్క్స్,నిర్మాణ భాగస్వామి.. .ముద్ర మీడియా వర్క్స్ బ్యానర్‌పై స్వాతిరెడ్డి గునుపాటి, సురేష్‌వర్మ కలిసి చిత్రాన్ని నిర్మించారు. నందిత శ్వేత, దివ్య పిళ్లై, రవీంద్ర విజయ్, అజయ్ ఘోష్, శ్రీతేజ్ శ్రవణ్‌రెడ్డి సినిమాలో ప్రధాన తారాగణం.. నవంబర్ 17న తెలుగు, తమిల, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల అవుతోంది.. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా, తాజాగా హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.. అల్లు అర్జున్ మాట్లాడుతూ, ఈ మంగళవారం ఈనెల 17న విడుదల అవుతుందన్నారు. ప్రేక్షకులకు నచ్చుతుందని ఆశిస్తున్నానని అన్నారు.. కొన్ని రోజుల క్రితం టీజర్‌నుచూశానని, షాక్ అయ్యానని అన్నారు.. టీజర్ చూసిన వెంటనే సినిమా చూడాలనే కోరిక కల్గిందన్నారు. టీంకు ఆల్‌దిబెస్ట్ అని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త నిమ్మగడ్డ ప్రసాద్, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, చిత్ర నిర్మాత స్వాతి, చిత్ర దర్శకుడు అజయ్ భూపతి, నిర్మాత సురేష్ వర్మ, హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్,అజ్మల్ అమీర్, గీత రచయిత భాస్కరభట్ల, సిరాశ్రీ,గణేష్, శ్రీతేజ్, చైతన్యకృష్ణ, రవీందర్ విజయ్,శ్రవణ్‌రెడ్డి, లక్ష్మణ్, మురళీధర్‌గౌడ్,గిరిధర్, కార్తీక్, తాజుద్దీన్ సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.




# 'సత్యభామ' టీజర్

స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ లీడ్‌నరోల్‌లో నటిస్తున్న సినిమా సత్యభామ.. ఈచిత్రంలో ఆమె పవర్‌ఫుల్ పోలీసు ఆఫీసర్ క్యారెక్టర్‌లోనటిస్తున్నారు. సత్యభామ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబి తిక్క ,శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. మేజర్ చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్‌ప్లే అందించారు. సుమన్ చిక్కాల దర్శకత్వం వహిస్తున్నారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో తెరకెక్కుతున్న ఈసినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. దీపావళి కానుకగా సత్యభామ టీజర్‌ను రిలీజ్ చేశారు.. టీజర్ చాలా ఆసక్తికరంగా సాగింది. ఓ యువతిని రక్షించే క్రమంలో ఆమె ప్రాణాలు కాపాడలేక పోతుంది పోలీసు ఆఫీసర్ సత్యభామ... అప్పటి నుంచి ఆమె గిల్టీ ఫీలింగ్‌తో బాధపడుతూ ఉంటుంది. పై అధికారులు సత్య ఈ కేసు నీచేతుల్లోలేదు అని చెబితే. కానీ ఆ ప్రాణం నా చేతుల్లోనే పోయింది.సార్ అంటుంది.. సత్య అమాయకురాలైన యువతిని చంపిన హంతకుల వేట మొదలుపెడుతుంది సత్యభామ.. ఈ వేటను మన ఇతిహాసాల్లో నరకాసుర వధ కోసంయుద్ధ రంగంలో అడుగుపెట్టిన సత్యభామ సాహసంతో పోల్చుతూ ప్లే అయ్యే బ్యాక్‌గ్రౌండ్‌న సాంగ్ ఆకట్టుకుంది.. ఈ కేసును క్లోజ్ చేసేది లేదన్న సత్యభామ.. యువతి హత్యకు కారణమైన హం తకులను చట్టం ముందు నిలబెట్టిందా? లేదా? అనే అంశాలతో టీజర్ సాగింది..







# చైతన్యానికి చిరునామా హుజుర్‌నగర్

**హుజుర్‌నగర్ (గరిడేపల్లి)/ ప్రభాతవార్త**

రాజకీయ చైతన్యానికి కేరాఫ్ అడ్రస్‌గా హుజుర్‌నగర్ నిలిచింది. రాష్ట్ర రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేసుకుంది. ఒకసారి అసెంబ్లీ నియోజకవర్గంగా రద్దయ్యి, మరోసారి నియోజకవర్గంగా నిలిచి రాష్ట్ర రాజకీయాల్లో చైతన్యవంతమైన నియోజకవర్గంగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. మొదట పొంచెర్లగా పిలవబడి కాలానుగుణంగా హుజుర్‌నగర్‌గా మారి చైతన్యవంతమైన రాజకీయాలకు ది హుజూర్ అని చాటిచెప్పింది. ఒకసారి హుజుర్‌నగర్ రాజకీయ ముఖచిత్రాన్ని పరిశీలిస్తే 1952వ సంవత్సరం నుంచి 1972 వరకు హుజుర్‌నగర్ నియోజకవర్గంగా ఉంది. పునర్విభజనలో భాగంగా నియోజకర్గంగా రద్దయ్యి 1978 నుంచి మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలో చేరింది. అనంతరం 2008వ సంవత్సరం పునర్విభజనలో భాగంగా తిరిగి హుజుర్‌నగర్ నియోజకవర్గంగా హోదా సాధించింది. మొట్టమొదటిసారి 1952 ద్విసభ్య నియోజకవర్గంలో నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో సరోజినీనాయుడు కుమారుడు జయసూర్య పిడిఎఫ్(ప్రగతిశీల ప్రజాస్వామ్య కూటమి) పార్టీ నుంచి పోటీచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కెఎల్ఎన్ రావుపై 37857 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ద్విసభ్య నియోజకవర్గం కావటంతో మరోవైపు నుంచి మరో పిడిఎఫ్ అభ్యర్థి టి.నర్సింహులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుమిత్రాదేవిపై 30951 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అయితే కొంతకాలం తరువాత జయసూర్య ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. దీంతో ఉపఎన్నిక నిర్వహించగా పిడిఎఫ్ పార్టీ నుంచే కమ్యూనిస్టు దిగ్గజాల్లో ఒకరైన మొగ్ధుం మోహినొద్దీన్,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జివిఎస్ రెడ్డిపై10603 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 1957లో మరోసారి పిడిఎఫ్ అభ్యర్థి దొడ్డా నర్సయ్య కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి వి.బి.రావుపై 5887 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అప్పట్లో కమ్యూనిస్టు పార్టీల ను నిషేదించడంతో కమ్యూనిస్టులే పిడిఎఫ్‌గా నిలిచి విజయం సాధించారు. 1962, 1967లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి అక్కిరాజు వాసుదేవరావు వరుసగా సిపిఐ అభ్యర్థి దొడ్డ నర్సయ్యపై 2,833 ఓట్లు, 2,888 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అక్కిరాజు వాసుదేవరావు విజయం సాధించటమే కాకుండ కాసు బ్రహ్మానందరెడ్డి, పివి నర్సింహారావు మంత్రివర్గంలో సమాచార పౌరసరఫరా శాఖ మంత్రిగా పనిచేశారు. 1972లో ఇండిపెండెంట్ అభ్యర్థి కీసర జితేందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అక్కిరాజు వాసుదేవరావుపై 14308 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అనంతరం పునర్విభజనలో భాగంగా నియోజకవర్గంగా రద్దయ్యింది. అనంతరం మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలో ఉన్న హుజుర్‌నగర్ 2008 నుంచి మళ్లి నియోజకవర్గంగా నిలిచింది. ఇక 2009లో కొత్త నియోజకవర్గంగా ఎన్నికల బరిలో నిలిచింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి టిఆర్ఎస్ అభ్యర్థిగా మహాకూటమి మద్దతుతో పోటిచేసిన ప్రస్తుత మంత్రి జగదీష్‌రెడ్డిపై 29194ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2014, 2018లో జరిగిన ఎన్నికల్లో హుజుర్‌నగర్ నుంచి పోటిచేసిన నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి టిఆర్ఎస్ పార్టీ నుంచి పోటిచేసిన కాసోజు శంకరమ్మపై 23924 ఓట్ల మెజార్టీతో ఇప్పటి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిపై 7466 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.



ఉత్తమ్‌కుమార్‌రెడ్డి · మగ్ధం మోహినుద్దీన్ · అక్కిరాజు వాసుదేవరావు · శానంపూడి సైదిరెడ్డి

2019లో నల్లగొండ ఎంపి స్థానంలో పోటిచేసేందుకు ఎమ్మెల్యేగా ఉత్తమ్ రాజీనామ చేయటంతో ఉపఎన్నిక జరిగింది. ఈ ఉపఎన్నికలో టిఆర్ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి కాంగ్రెస్‌పార్టీ నుంచి పోటిచేసిన నలమాద ఉత్తమ్ పద్మావతిపై 43358 ఓట్ల మెజార్టీతో విజయం సాధించి ప్రస్తుత ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కిరణ్ కుమార్‌రెడ్డి మంత్రివర్గంలో గృహనిర్మాణశాఖ మంత్రిగా పనిచేశారు. దీంతో హుజుర్‌నగర్ నుంచి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన అక్కిరాజు వాసుదేవరాలు, నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డిలు మంత్రులుగా పనిచేయడంతో హుజుర్‌నగర్ నియోజకవర్గం రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది.

**కమ్యూనిస్టుల నుంచి కాంగ్రెస్ పార్టీ వైపుకు**

1952లో వరుసగా పిడిఎఫ్ పేరుతో ఎన్నికల్లో పోటిచేసిన కమ్యూనిస్టులు మూడుసార్లు ఎమ్మెల్యేలుగా విజయం సాధించి ఈప్రాంతంలో కమ్యూనిస్టులు ఉద్యమాలకు పట్టున్న నియోజకవర్గంగా నిలిపారు. అనంతరం కమ్యూనిస్టులపై కాంగ్రెస్‌పార్టీ కూడా వరుసగా గెలుపొంది ఉద్యమాల నుంచి బూర్జువాల వైపు చేరినట్లు గుర్తింపు వచ్చింది. కమ్యూనిస్టుల అడ్డాగా ఉన్న హుజుర్‌నగర్ నియోజకవర్గంలో రానురాను ప్రజాబలం తగ్గిపోతూవచ్చింది. ప్రస్తుతం టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు సమ ఉజ్జీలుగా నిలబడుతుండగా, సిపిఎం, సిపిఐ, బిజెపి పార్టీలు తమ బలాన్ని పెంచుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి.

**హుజుర్‌నగర్ నియోజకవర్గంలో మండలాల వారిగా ఓటర్ల వివరాలు:**

నియోజకవర్గం వ్యాప్తంగా 2లక్షల 37వేల 325మంది ఓటర్లు ఉండగా, వీరిలో పురుషులు 1,16,598, మహిళలు 1,20,720 మంది ఉండగా, ఇతరులు ఏడుగురు ఉన్నారు. నియోజకవర్గంలో మొత్తం 308 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. నియోజకవర్గంలో హుజుర్‌నగర్, మఠంపల్లి, మేళ్లచెర్వు, చింతలపాలెం, గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకవీడు మండలాలున్నాయి. మండలాల వారిగా నేరే డుచర్లలో 33,342 ఓటర్లు ఉండగా పురుషులు 16,398, మహిళలు 16943, ఇతరులు ఒకరు ఉన్నారు. పాలకవీడులో 19,689,ఉండగా పురుషులు 9663,మహిళలు 10,026, మఠంపల్లిలో మొత్తం 35,217 ఉండగా, పురుషులు 17,432, మహిళ లు 17,784 ఉన్నారు. మేళ్లచెరువులో 31,705 ఉండగా, పురుషులు 15622, మహిళలు 16,083 ఉన్నారు. చింతలపాలెంలో 24,998 ఉండగా, పురుషులు 12335, మహిళలు 12,663 ఉన్నారు. హుజుర్‌నగర్‌లో 47,775, పురుషులు 23242, మహిళ లు 24,530, ఇతరులు 2, ఉన్నారు. గరిడేపల్లిలో 44,599లో పురుషులు 21,905, మహిళలు 22,691 ఉండగా, ఇతరులు 3 ఉన్నారు.



మాజీ ఎమ్మెల్యే తిప్పన చిన్న కృష్ణారెడ్డి · అరిబండి లక్ష్మీనారాయణ · తిప్పన విజయసింహారెడ్డి · జూలకంటి రంగారెడ్డి · రేపాల శ్రీనివాస్ · నల్లమోతు భాస్కర్‌రావు

# ఉద్యమాలకు ఊపిరి పోసిన పోరుగడ్డ మిర్యాలగూడ

**మిర్యాలగూడ/ ప్రభాతవార్త**

రాజకీయ చైతన్యంతో ఉద్యమాలకు ఊపిరి లూదిన పోరుగడ్డ మిర్యాలగూడ నియోజకవర్గానికి సాధారణ ఎన్నికల్లో పలు ప్రత్యేకతలున్నాయి. ప్రముఖ వ్యాపార వాణిజ్య కేంద్రంగా రాజకీయ చైతన్యానికి పెట్టింది పేరైనా మిర్యాలగూడ నియోజకవర్గం కృష్ణా, మూసి నదుల సంగమ ప్రాంతమే కాకుండా నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ ఏర్పాటుతో అసియా ఖండంలోనే అత్యధిక రైస్‌మిల్లులు ఉన్న ప్రాంతంగా పేరొంది వ్యవసాయం ప్రధాన జీవనోధారమైనప్పటికీ పారిశ్రామికంగా కూడా దినదినాభివృద్ది చెందుతోంది. సాధారణ గ్రామపంచాయతీ స్థాయి నుండి గ్రేడ్-3 నుండి గ్రేడ్-1 అప్‌గ్రేడ్ కావడంతో పాటు గ్రేడ్-1 మున్సిపాలిటీ మిర్యాలగూడ పేరు పొందింది.నియోజకవర్గం 1967లో 61,178 ఓటర్లతో ఏర్పాటు అయిన మిర్యాలగూడ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 13 సార్లు ఎన్నికలు జరగగా అత్యధికులు అధికారయేత పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. ఇప్పటి వరకు విజయం సాధించిన అభ్యర్థుల వివరాలు పరిశీలిస్తే..1962, 1967, 1972లో కాంగ్రెస్ పార్టీకి చెందిన తిప్పన చిన్నకృష్ణారెడ్డివిజయం సాధించారు. 1978లో అరిబండి లక్ష్మినారాయణ(సిపిఎం), 1983లో చకిలం శ్రీనివాస్‌రావు(కాంగ్రెస్), 1985లో అరిబండి లక్ష్మినారాయణ(సిపిఎం), 1989లో తిప్పన విజయసింహారెడ్డి(కాంగ్రెస్), 1994లో జూలకంటి రంగారెడ్డి(సిపిఎం), 1999లో రేపాల శ్రీనివాస్(కాంగ్రెస్) టిడిపి అభ్యర్థి సుందరి అరుణపై సుమారు 8వేల మెజార్టీతో విజయం సాధించారు. 2004,2009లో జూలకంటి రంగారెడ్డి(సిపిఎం), 2014లో నల్లమోతు భాస్కర్‌రావు(కాంగ్రెస్)కు 62.059 ఓట్లు రాగా భారాస అభ్యర్థి అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డికి -56005 ఓట్లు రావడంతో 6054 ఓట్ల మెజార్టీతో విజయ సాధించారు. 2018లో నల్లమోతు భాస్కర్‌రావు(తెరాస)కు 83,931 ఓట్లు రాగా కాంగ్రెస్ అభ్యర్థి అర్.కృష్ణయ్యకు 53,279లు పోలు కాగా 30,652 మెజార్టీతో విజయం సాధించారు. గతంలో సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌తో కలిసి ఉంది. 2007 పునర్విభజనలో భాగంగా హుజూర్‌నగర్ కొత్త నియోజకవర్గం ఏర్పడడంతో 2009కి ఎన్నికల్లో మిర్యాలగూడ, వేములపల్లి, దామరచర్ల మండలాలతో కొత్త హద్దులు ఏర్పడగా, కొత్త మండలాల ఏర్పాటు అనంతరం మాడ్గులపల్లి, అడవిదేవులపల్లి మండలాలు కలుపుకొని 263 పోలింగ్ కేంద్రాలలోని 2,25,626 ఓటర్లతో(అక్టోబర్4న ప్రకటించిన కొత్త ఓటర్ల జాబితా ప్రకారం) ప్రస్తుతం ఎన్నిలకు సన్నద్ధమవుతోంది. ఐదు మండలాలు, ఒక మున్సిపాలిటీతో ఉన్న మిర్యాలగూడ నియోజకవర్గంలో 263 పోలింగ్ కేంద్రాల్లో 41 సమస్యాత్మక గ్రామాలను గుర్తించిన పోలీసులు వాటిపై ప్రత్యేక నిఘా పెంచి నియోజకవర్గంలోని పలు పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ గ్రామాల్లోని పలు నేరాలల్లో నిందితులను ముందస్తుగా రెవిన్యూ అధికారుల ఎదుట బైండోవర్ చేసినట్లు మిర్యాలగూడ డిఎస్‌పి బి.వెంకటగిరి తెలిపారు. పోలింగ్ స్టేషన్లో మౌలిక వసతుల కల్పన కొరకు రిటర్నింగ్ అధికారి, అర్డీఓ చెన్నయ్య అధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లు చేశారు. అదే విధంగా ప్రతి అభ్యర్థి 40 లక్షల మేరకు ఎన్నికల్లో ఖర్చు పెట్టాల్సి ఉండగా వాటిని పక్కా లెక్కలను సేకరించినందుకు వ్యయ పరిశీలకులను నియమించారు. ఎక్కడ కూడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసులతో కలిసి ప్రత్యేక పోలీసు బలగాలు కవాతు నిర్వహించారు. నియోజకవర్గంలో అధికార భారాస మాత్రమే ప్రస్తుతం ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావును తమ అభ్యర్థిగా ప్రకటించడంతో పాటు మిర్యాలగూడ సిపిఎం అభ్యర్థిగా జూలకంటి రంగారెడ్డిని ఇటీవలనే పార్టీ అధిష్టానం ప్రకటించింది. అదే విధంగా భారతీయ జనతా పార్టీ సాధినేని శ్రీనివాస్‌రావును తమ అభ్యర్థిగా న్రపకటించింది. భారాస అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు గతనెల 30న స్థానికంగా భారాస అధ్యక్షులు, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు పాల్గొన్న ప్రజా అశీర్వాద సభను నిర్వహించి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ పలు పార్టీల నుండి చేరికలను ప్రోత్సాహిస్తూ..హ్యాట్రిక్ దిశగా ప్రచారంలో వేగం పెంచారు. పార్టీ శ్రేణుల్లో పార్టీ ఎన్నికల ప్రణాళికను ప్రచారం చేసే బాధ్యతలను బూత్‌స్థాయి కమిటీ సభ్యులకు అప్పగించి వారిని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారు. పక్కా ప్రణాళికతో వార్డుల్లో కార్నర్ సమావేశాలు, వ్యక్తిగతంగా ఇంటింటి ప్రచారంతో భాస్కర్‌రావు దూసుకెళ్తున్నారు.

# గోషామహల్‌లో పాగా కోసం బిజెపి, బిఆర్ఎస్ యత్నం



రాజాసింగ్



ఎం.సునీతారావ్



నందకిషోర్ వ్యాస్

**గోషామహల్/ ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల్లో గోషామహల్ నియోజకవర్గంలో రాజకీయం రసవత్తరంగా మారనున్నది. ప్రధాన రాజకీయ పార్టీలైన బిఆర్ఎస్, బిజెపి మధ్య రసవత్తరంగా కొనసాగనున్నాయి. కాంగ్రెస్, బిఎస్‌పి. డిఎస్‌పి పార్టీలతోపాటు స్వతంత్ర అభ్యర్థులుగా గోషామహల్ నియోజకవర్గం ఎన్నికల బరిలో పోటీ పడుతున్నాయి. బిఆర్ఎస్ బిజెపి, కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి వర్గాలు బెడద కూడా అధికంగానే ఉంది. నియోజక వర్గంలో అంతర్గతంగా మూడు పార్టీలైన బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీల్లో ఉన్న నాయకులపై తీవ్ర అసంతృప్తి ఉన్నారు. రెండు సార్లు బిజెపి నుంచి శాసన సభ్యులుగా గెలిచిన టి.రాజాసింగ్ ఈసారి కొంతవరకు ఎదురీదక తప్పనిపరిస్థితి నెలకొంది. దీనికితోడు బిఆర్ఎస్ నుంచి నందకిషోర్‌వ్యాస్ బిలాల్‌కు బిఆర్ఎస్ అధిష్టానం బి.ఫాం టిక్కెట్ ఇవ్వడంతో టిక్కెట్ ఆశించిన గడ్డం శ్రీనివాస్‌యాదవ్, ఆర్వీ మహేందర్‌కుమార్, ఆశీష్‌కుమార్‌యాదవ్, మమత సంతోష్ గుప్త, మాజీ శాసన సభ్యులు ప్రేమ్‌సింగ్ రాథోడ్, ఎం. ఆనంద్‌కుమార్‌గౌడ్, ముఖేష్‌సింగ్‌లు కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. ఆరు నెలల క్రితం అకస్మాత్తుగా మాజీశాసనసభ్యులు ప్రేమ్‌సింగ్ రాథోడ్‌ను తప్పించి నంద కిషోర్‌వ్యాస్‌కు ఇన్‌చార్జ్ బాధ్యతలను అప్పగించడం తోపాటు బి.ఫాం టిక్కెట్ ఇచ్చి గోషామహల్ నియోజకవర్గం ఎన్నికల బరిలో నిలి పారు. తమకు టిక్కెట్ రాలేదు కాబట్టి మిగతా నియోజక వర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం పని చేస్తా మని టిక్కెట్ దక్కని వారు తమ అనుచరుల వద్ద చెప్పుకుంటున్నారని తెలిసిం ది. బిఆర్ఎస్,బిజెపి పార్టీల మధ్య నువ్వా, నేనా అనే పోటీ ఉంటుంది. అంతిమ నిర్ణయం ఓటర్లదే. ఈ నియోజకవర్గంలో సుమారు 40 వేలమంది ముస్లింలు, 11 వేలమంది క్రైస్తవులు, 36 వేల మంది బిసి ఓటర్లు ఉన్నారు. ఇది వాణిజ్య కేంద్రం కావడంలో వివిధ రాష్ట్రాలకు చెందిన కుటుం బాలు ఇక్కడ స్థిరపడ్డాయి. ఈ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి ఎంఐఎం గత ఎన్నికల్లో ప్రయత్నాలు చేసినప్పటికీ రాజాసింగ్ బిజెపి నుంచి విజయం సాధించారు. 2009లో ఈ నియోజకవర్గం నుంచి ముఖేష్‌గౌడ్ ఎన్నికయ్యారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత జరిగిన 2014, 2018 ఎన్నికల్లో వరుసగా టి.రాజాసింగ్ ఎన్నికయ్యారు. అయితే రాజాసింగ్ తరచూ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో ఆయనపై పలు కేసులు నమోదు అయ్యాయి. చివరకు బిజెపీ పార్టీ కూడా ఆయనను సస్పెండ్ చేసింది. కొంతకాలం చర్లపల్లి జైలు జీవితాన్ని కూడా చవి చూశారు. ప్రస్తుతం ఎన్నికల సమయంలో అభ్యర్థులను ఎంపిక చేసే సమయంలో ఆయనపై సస్పెన్స్‌ను తొలగించడంతో పాటు మరోసారి గోషామహల్ బి ఫారాన్ని ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ ఇప్పటి వరకు ఈ స్థానాన్ని దక్కించుకోలేకపోయింది. దీనితో చివరి వరకు ఈసారి కూడా సరైన అభ్యర్థి కోసం నిలబెట్టడం కోసం మొదటి జాబితాలో ఎవ్వరినీ ప్రకటించలేదు. స్థానికంగా ఉంటూ అందరితో పరిచయాలు కలిగి ఉన్న నందకిశోర్ వ్యాస్ పేరును చివరి క్షణంలో ప్రకటించి కేటిఆర్ స్వయంగా బిఫారాన్ని అందించారు. వివిధ వ్యాపారాలు నడుపుతున్న నందకిశోర్ వ్యాస్ ముందు నుంచి రాజకీయాల పట్ల ఆసక్తితో ఉన్నారు. తెలుగుదేశం, కాంగ్రెస్, బిజెపి పార్టీలో కొంతకాలం కొనసాగారు, 2014లో ఇండిపెండెంట్‌గా పోటీ చేశారు. ప్రస్తుతం ఆయన బిఆర్ఎస్ పార్టీలో కొన సాతున్నారు. ఇక్కడ ఇన్‌ఛార్జిగా ఉన్న ప్రేమ్‌సింగ్ రాథోడ్‌కు బదులు ఈసారి పార్టీ అధిష్టానం నందకిశోర్ వ్యాస్‌కు టికెట్ కేటాయించింది. దీనితో రాజాసింగ్‌ను ఓడించి విజయం సాధించేందుకు ఆయన రంగంలో దిగారు. ఈ నియో జక వర్గంలో ప్రధాన పోరు బిజెపి, బిఆర్ఎస్‌ల మధ్యే ఉంది. కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీలో ఉన్న ఎం.సునీతారావు ముది రాజ్ ఖైరతాబాద్ నివాసి. అంబర్‌పేట టికెట్‌ను ఆశించగా ఆమెకు గోషా మహల్ టికెట్ కేటాయించారు. బిసీ ఓట్లను సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ ఈమెను బరిలోకి వ్యూహాత్మకంగా దింపింది.

# త్రిముఖ పోటీతో మునుగోడు రసవత్తరం

**గెలుపే లక్ష్యంగా రాజగోపాల్‌రెడ్డి, చల్లమల్ల**

**హ్యాట్రిక్ కోసం కూసుకుంట్ల**

**మునుగోడు / ప్రభాతవార్త**




రాష్ట్రవ్యాప్తంగా నల్లగొండ జిల్లాలోని మునుగోడు నియోజకవర్గానికి ప్రత్యేకత ఉంది. 2022 ఉప ఎన్నికల్లో దేశంలోనే చర్చనీయాంశంగా మునుగోడు మారింది. ప్రధాన పార్టీలైన బిజెపి, కాంగ్రెస్, బిఎస్పీ, బిఆర్ఎస్ పార్టీల అధినాయకులను సైతం మునుగోడుకు రప్పించిన ఘనత మునుగోడు రాజకీయానికి ఉంది. అటువంటి మునుగోడు నియోజకవర్గంలోని ఎమ్మెల్యే అభ్యర్థులుగా బిజెపి పార్టీనుండి చలమల్ల కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నుండి కూసుకుంట్లప్రభాకర్‌రెడ్డి, బిఎస్పీ పార్టీ నుండి ఆందోజు శంకరాచారి, డీఎస్పీ పార్టీ నుంచి ఏర్పుల గాలయ్య నామినేషన్ దాఖలు చేశారు. నేడు కాంగ్రెస్ పార్టీ నుండికోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా రంగంలో ఉన్నారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థుల మధ్యనే హోరాహోరీ ప్రచారం మొదలు పెట్టారు. ఇరు పార్టీలలో పోటా పోటీగా చేరికలు కొనసాగుతున్నాయి. నేడు త్రిముఖ పోటీతో మునుగోడు రసవత్తరంగా మారింది. 1967లో మునుగోడు నియోజకవర్గం ఏర్పాటైంది. నాటి నుండి దివంగత పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి నాయకత్వంలో మునుగోడు కాంగ్రెస్ కంచు కోటగా మారింది. కాంగ్రెస్, కమ్యూనిస్టుల పార్టీల పొత్తుతో కమ్యూనిస్టులు ఏలిన ప్రాంతంగా పేరు గాంచింది. నల్లగొండ జిల్లా మునుగోడులో తెలంగాణ రాష్ట్ర సాధనకు ఉద్య మాలతో పురుడు పోసుకుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్ట మొదటిసారిగా 2014లో బిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, స్వతంత్ర అభ్యర్థి పాల్వాయి స్రవంతి రెడ్డిపై 38వేల 55 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిపై ఘన విజయం సాధించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ కుటుంబం చేతిలో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం బందీ అయిందని కెసిఆర్‌ను గద్దె దింపాలని లక్ష్యంతో 2022 నుండి ఆగస్ట్ 2న కాంగ్రెస్ పార్టీకి, మునుగోడు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి అమిత్‌షా సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నవంబర్ 3న ఉపఎన్నిక నిర్వహించారు. ఈ ఉప ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిపై 10వేల 309 ఓట్ల మెజార్టీతో బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపొందారు. ఈ ఎన్నికల్లో రాజగోపాల్‌రెడ్డికి 86వేల 697ఓట్లు వచ్చాయి. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పరిచయమైన నారాయణపురం మండలానికి చెందిన చలమల్ల కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఊపిరి పోసి పునర్ వైభవం తీసుకొచ్చారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు దీటుగా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు నిర్వహించుకుంటూ వచ్చారు. తెలంగాణలో కెసిఆర్ కుటుంబాన్ని గద్దె దింపాలంటే బిజెపి పార్ట్‌తో సాధ్యం కాదని నేటి అసెంబ్లీ ఎన్నికల్లో రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ గూటికి చేరారు. రాజగోపాల్‌రెడ్డి ఓటమి లక్ష్యంగా పెట్టుకొని చలమల్ల కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి బిజెపి పార్టీలో చేరారు. ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకుంటూ నియోజకవర్గాన్ని కలియ తిరుగుతున్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీల పొత్తుతో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా నియోజకవర్గంలో పావులు కదుపుతున్నారు. ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి అవసరం ఉన్నచోట నిధులు మంజూరు చేయించుకొని అభివృద్ధి చేశానని మరొకసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానంటూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం కోసం ప్రయత్నం చేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో మొత్తం జనాభా 2 లక్షల 48వేల 483 మంది కాగా అందులో పురుషులు 1,24,475 మంది స్త్రీలు 1,24,003, ట్రాన్స్‌జెండర్స్ 5గురు ఉన్నారు. ఏదేమైనా మునుగోడు ప్రజలు ఎవరికి పట్టం కట్టనున్నారో వేచి చూడాల్సిందే.



కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, బిఆర్ఎస్‌పార్టీ



కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి



చలమల్ల కృష్ణారెడ్డి, బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి

## 1967 నుంచి నేటి వరకు ఎమ్మెల్యేలుగా గెలుపొందిన వారి వివరాలు

| | |
|---|---|
| 1. 1967 - పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, | కాంగ్రెస్ పార్టీ |
| 2. 1972 - పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, | కాంగ్రెస్ పార్టీ |
| 3. 1978 - పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, | కాంగ్రెస్ పార్టీ |
| 4. 1983 - పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, | కాంగ్రెస్ పార్టీ |
| 5. 1985 - ఉజ్జని నారాయణరావు, | సిపిఐ |
| 6. 1989 - ఉజ్జని నారాయణరావు, | సిపిఐ |
| 7. 1994 - ఉజ్జని నారాయణరావు, | సిపిఐ |
| 8. 1999- పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, | కాంగ్రెస్ పార్టీ |
| 9. 2004 - పల్లా వెంకటరెడ్డి, | సిపిఐ |
| 10. 2009 - ఉజ్జిని యాదగిరిరావు, | సిపిఐ |
| 11. 2014- కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, | బిఆర్ఎస్ పార్టీ |
| 12. 2018- కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, | కాంగ్రెస్ పార్టీ |
| 13. 2022 -ప్రభాకర్‌రెడ్డి, | బిఆర్ఎస్ పార్టీ |

వార్త, హైదరాబాద్, మంగళవారం, 14 నవంబరు 2023




# వన్డే వరల్డ్ కప్ ఆస్ట్రేలియా జట్టుకు కెప్టెన్‌గా కోహ్లీ

## భారత్ కెప్టెన్ రోహిత్ శర్మకు భారీ షాక్

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** వన్డే వరల్డ్ కప్ లెవెన్ ఆస్ట్రేలియా జట్టుకు కెప్టెన్‌గా భారత్ ప్లేయర్, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ వ్యవహరించనున్నారు. ఇదే సమయంలో ప్రస్తుత వన్డే ప్రపంచ కప్‌లో ఆడి తొమ్మిదింటిలో తొమ్మిది విజయాలు సాధించి భారత్‌ను సెమీస్‌కు చేర్చిన కెప్టెన్ రోహిత్ శర్మకు మాత్రం భారీ షాక్ ఇచ్చింది వరల్డ్ కప్ లెవెన్ (టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్-2023)కు సంబంధించిన డ్రీమ్ టీమ్, క్రికెట్ ఆస్ట్రేలియా. కోహ్లీని సారథిగా చేసిన క్రికెట్ ఆస్ట్రేలియా ఆ జట్టులో రోహిత్ శర్మకు కెప్టెన్‌గానే కాక కనీసం ఆటగాడిగా కూడా చోటు కల్పించకపోవడం గమనార్హం.

వన్డ్ వరల్డ్ కప్‌లో అత్యుత్తమంగా రాణించిన ప్లేయర్లను కలుపుకొని ఆస్ట్రేలియా ఉత్తమ జట్టును ప్రకటించింది. ఈ జట్టుకు ఆస్ట్రేలియా ప్లేయర్లు కాకుండా భారత్ ప్లేయర్ కోహ్లీని కెప్టెన్‌గా చేర్చారు. 12 మంది సభ్యులతో కూడిన జట్టులో విరాట్ కోహ్లీ కాకుండా మరో ముగ్గురు భారత ఆటగాళ్లకు స్థానం కల్పించారు. విరాట్‌తో పాటు, రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమీలు ఆస్ట్రేలియా ఉత్తమ జట్టులో ఉన్నారు. అలాగే దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా నుండి ఒక్కొక్కరు, న్యూజిలాండ్ నుండి ముగ్గురు ఆటగాళ్లు ఉన్నారు. ఈ జట్టుకు ఓపెనర్లుగా క్వింటన్ డికాక్, డేవిడ్ వార్నర్‌లను చేర్చారు. అలాగే మొదటి వరల్డ్ కప్‌లోనే చరిత్ర సృష్టించిన రచిన్ రవీంద్ర వన్ డౌన్ బ్యాటర్‌గా, మిడిల్ ఆర్డర్‌లో విరాట్ కోహ్లీ ఐడెన్ మార్క్రమ్ ఉన్నారు. 201 పరుగులతో ఆఫ్ఘనిస్థాన్ కలను తుడిచిపెట్టిన గ్లెన్ మాక్స్‌వెల్, బౌలింగ్ ఆల్ రౌండర్లు మార్కో జాన్సెన్, జడేజాలతో పాటు, జట్టు ఫినిషర్‌గా ఎంపికయ్యాడు.

# పాక్ బౌలింగ్ కోచ్ పదవికి మోర్నీ గుడ్ బై



**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** వన్డే వరల్డ్ కప్ టోర్నీలో లీగ్ దశతోనే సరిపెట్టుకున్న పాకిస్థాన్‌కు బిగ్ షాక్ తగిలింది. ఆ క్రికెట్ జట్టు బౌలింగ్ కోచ్ పదవికి మోర్నీ మోర్కెల్ రాజీనామా చేశాడు. ఈ విషయాన్ని స్వయంగా పాక్ క్రికెట్ బోర్డు (పిసిబి) సోమవారం ప్రకటించింది. మోర్కెల్ స్థానంలో ఎవరిని నియమిస్తారనే విషయంపై పాక్ క్రికెట్ బోర్డు ఎటువంటి ప్రకటన చేయలేదు. ఈ మాజీ దక్షిణాఫ్రికా పేసర్ ఈ ఏడాది జూన్‌లో ఆరు నెలల ఒప్పందంపై పాకిస్థాన్ జట్టులో చేరాడు. మోర్కెల్ బౌలింగ్ కోచ్‌గా ఒప్పందంపై సంతకం చేసిన తర్వాత పాక్ తన తొలి సిరీస్‌ను లంకపై ఆడింది. మోర్కెల్ బౌలింగ్ కోచ్‌గా పాక్ ఘోర ప్రదర్శన చేసింది. ఆసియా కప్‌లో ఫైనల్‌కు చేరడంలో విఫలమైన పాక్, వరల్డ్ కప్‌లో సెమీస్ చేరకుండానే నిష్క్రమించింది. దీంతో పాక్ జట్టు కోచ్ పదవికి గుడ్ బై చెప్పేశాడు. మోర్కెల్ అంతర్జాతీయ క్రికెట్‌లో దక్షిణాఫ్రికా తరపున 86 టెస్టులోలన 309 వికెట్లు, 117 వన్డేల్లో 188 వికెట్టు పడగొట్టాడు. 2006లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన ఈ స్పీడ్ స్టార్ 2018ల తన చివరి టెస్ట్ మ్యాచ్‌తో ఇంటర్నేషనల్ టీంకు బై చెప్పాడు.

## ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించిన జట్లు

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** వన్డే వరల్డ్ కప్‌లో గ్రూప్ స్టేజ్ ముగియడంతో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛాంపియన్స్ ట్రోఫీలో అడే జట్ల విషయంలో ఒక స్పష్టత వచ్చింది. భారత్ వేదికగా జరగుతున్న వన్డే వర్డ్ కప్ చివరి దశకు చేరుకుంది. అక్టోబరు 5వ తేదీన అహ్మదాబాద్ వేదికగా ప్రారంభమైన ఈ మెగా టోర్నీలో ఈ నెల 12వ తేదీ నాటికి గ్రూప్ వరల్డ్ కప్-2023 పాయింట్ల పట్టికలో టాప్ 8 జట్లు 2025లో పాకిస్తాన్ వేదికగా జరగాల్సి ఉన్న ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించనున్నాయి. ఈ విషయాన్ని ఇప్పటికే ఐసీసీ ప్రకటించింది. వన్డే వరల్డ్ కప్‌లో అడిన 10 జట్లలో భారత్, దక్షిణాఫ్రికా, అస్ట్రేలియా, న్యూజిలాండ్‌లు సెమీస్‌కు చేరాయి. వీటితో పాటు, పాయింట్ల పట్టికలో 5వ స్థానంలో ఉన్న పాకిస్తాన్, అఫ్గానిస్తాన్, ఇంగ్లండ్, బంగ్గాదేశ్ కూడా అర్హత సాధించాయి. శ్రీలంక, నెదర్లాండ్స్‌ల ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించడంలో విఫలమయ్యాయి. కాగా 2025 సంవత్సరంలో జరగబోయే ఛాంపియన్స్ ట్రోఫీని వన్డే ఫార్మాట్‌లో అడిస్తారా లేక టీ 20కి మారుస్తారా అనేదానిపై ఇంకా క్లారిటీ లేదు. దీనిపై అంతర్జాతీయ క్రికెట్ మండలి వివిధ దేశాల క్రికెట్ బోర్డులతో చర్చలు జరుపుతోంది. వన్డే ప్రపంచకప్‌కు భారత్‌లో వస్తున్న అదరణ చూసి ఛాంపియన్ ట్రోఫీని కూడా ఇదే ఫార్మాట్‌లో కొనసాగించాలని డిమాండ్లు వస్తున్నప్పటికీ బ్రాడ్‌కాస్టర్లు మాత్రం దీనిని పొట్టి ఫార్మాట్‌కు మార్చాలని అంతర్జాతీయ క్రికెట్ మండలిపై వత్తిడి తీసుకువస్తున్నట్లు తెలియవచ్చింది. ప్రపంచ కప్ టోర్నీ ముగిసిన తదుపరి దీనిపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

### వన్డేలో పరుగుల వరద పారించిన

# టాప్ 10 బ్యాటర్లు

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** వన్డే వరల్డ్ కప్-2023 టోర్నీ తుది దశకు చేరుకుంది. ఈ వరల్డ్‌కప్ లీగ్‌దశ భారత్-నెదర్లాండ్స్ మ్యాచ్‌తో ముగిసింది. ఈ మెగా టోర్నీలో ఓటమి అనేది లేకుండా ఆడిన 9 మ్యాచ్‌లలోనూ భారత్ విజయం సాధించింది. ఫలితంగా 18 పాయింట్లతో భారత్ టాప్ ప్లేస్‌తో లీగ్ దశను ముగించి సెమీస్‌కు సిద్ధమవుతోంది. మరో రెండు రోజుల్లో ఈ సెమీ ఫైనల్స్‌కు సంబంధించిన మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలోనే పసికూన నెదర్లాండ్స్ 4 పాయింట్లతో పట్టికలో అట్టడుగున నిలిచింది. అయితే ప్రతీసారి లాగే ఈ ఎడిషన్‌లోనూ బ్యాటర్ల హవా కొనసాగింది. కళ్లు చెదిరే సిక్స్‌లు, అబ్బురపరచే బౌండరీలతో పలువురు బ్యాటర్లు స్టేడియాన్ని హోరెత్తించారు. ఈ నేపథ్యంలోనే దక్షిణాఫ్రికా స్టార్ బ్యాటర్ అత్యధికంగా 4 దఫాలు సెంచరీ బాదగా, టోర్నీలో ఆయా జట్లకు చెందిన మరికొంత మంది 100 పరుగుల మార్క్‌ను అందుకున్నారు. భారత్ జట్టు బ్యాటర్లు సెంచరీల్లో ఒకింత వెనుకబడినప్పటికీ పరుగుల్లో మాత్రం ఏ మాత్రం తగ్గేదే లే అన్నట్లు వ్యవహరించారు. ప్రస్తుత మెగా టోర్నీలో అత్యధిక పరుగుల జాబితాలో ఏకంగా ముగ్గురు భారత్ జట్టు బ్యాటర్లు ఉన్నారు. పరుగుల వరద పారించిన టాప్ 10లో 594 పరుగులు చేసిన భారత్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, 591 పరుగులు చేసిన దక్షిణాఫ్రికాకు చెందిన క్వింటన్ డికాక్, 565 పరుగులు చేసిన న్యూజిలాండ్‌కు చెందిన రచిన్ రవీంద్ర, 503 పరుగులు చేసిన భారత్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ, 499 పరుగులు చేసిన ఆస్ట్రేలియా బ్యాటర్ డేవిడ్ వార్నర్, 442 పరుగులు చేసిన దక్షిణాఫ్రికాకు చెందిన రస్సీ వాన్‌డర్ డస్సెన్, 426 పరుగులు చేసిన ఆస్ట్రేలియా మిచెల్ మార్ష్, 421 పరుగులు చేసిన భారత్ ఆటగాడు శ్రేయస్ అయ్యర్, 418 పరుగులు చేసిన న్యూజిలాండ్‌కు చెందిన డారిల్ మిచెల్, 404 పరుగులతో ఇంగ్లండ్ జట్టు బ్యాటర్ డేవిడ్ మలన్ ఉన్నారు.

# నాదే తప్పు

## విరాట్ కోహ్లీ విషయంలో శ్రీలంక కెప్టెన్ పశ్చాత్తాపం



**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** వన్డే వరల్డ్ కప్‌లో భారత్ ప్లేయర్ విరాట్ కోహ్లీ పట్ల తాను చేసిన వ్యాఖ్యలు అలా చేసి ఉండాల్సింది కాదని శ్రీలంక కెప్టెన్ కుశాల్ మెండిస్ పశ్చత్తాపం వ్యక్తం చేశారు. వరల్డ్ కప్‌లో కోహ్లీ విషయంలో కుశాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌కు ముందు ప్రెస్ మీట్‌లో కోహ్లీ 49వ సెంచరీ గురించి అడుగుతూ మీరు అతన్ని అభినందించాలనుకుంటున్నారా అన్న ప్రశ్నకు మెండీస్ స్పందిస్తూ కోహ్లీని నేనెందుకు అభినందించాలని అనడం వైరల్‌గా మారింది. అయితే తాజాగా శ్రీలంక కెప్టెన్ ఈ విషయంపై వివరణ ఇస్తూ కోహ్లీ పట్ల సానుకూలంగా స్పందించాడు. కోహ్లీ వన్డేల్లో 49వ సెంచరీలు కొట్టడం సాధారణమైన విషం కాదు. కోహ్లీకి శుభాకాంక్షలు చెప్పకపోవడం బాధగా ఉందన్నారు. క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ రికార్డ్ బ్రేక్ చేసినందుకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు. రానున్న రోజుల్లో కోహ్లీ మరిన్ని రికార్డులు బ్రేక్ చేస్తాడని ఆశిస్తున్నట్లు తెలిపారు.



# బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్‌కు పతకాల పంట

## 17 పతకాలను సాధించిన షట్లర్లు

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** జపాన్ పారా బ్యాడ్మింటన్ ఇంటర్నేషనల్ టోర్నీలో భారత పారా షట్లర్లు పతకాల పంట పండించారు. జపాన్‌లో జరిగిన ఈ టోర్నీలో ఏకంగా 17 పతకాలను భారత్ షట్లర్లు సాధించారు. అందులో 3 స్వర్ణాలు, 4 రజతాలు, 10 కాంస్య పతకాలు ఉన్నాయి. మెన్స్ సింగిల్స్ ఎస్ఎల్ 3 కేటగిరీలో స్టార్ షట్లర్ ప్రమోద్ భగత్ 21-16, 21-19 తేడాతో సహచర ఆటగాడు మనోజ్ సర్కార్‌పై గెలిచి గోల్డ్ మెడల్ సాధించాడు. ఇక మెన్ డబుల్స్ ఎస్ఎల్ 3, ఎస్ఎల్ 4 కేటగిరీలో నేహాల్ గుప్తా-నవీన్ శివకుమార్ జోడీ విజేతగా నిలిచింది. ఫైనల్‌లో మరో భారత జంట దీప్ రంజన్-మనోజ్ సర్కార్ జోడీని 19-21, 21-18, 17-21 తేడాతో చిత్తు చేసింది. అలాగే ఉమెన్స్ డబుల్స్ ఎస్ఎల్ %, ఎస్‌యూ 5 కేటగిరీలో మానసి-తులసిమతి మురుగేశన్ ద్వయం ఫైనల్‌లో పారాలింపిక్స్ చాంపియన్స్‌కు షాకిచ్చింది. ఇండోనేషియాకు చెందిన ఆక్టిలా-సాదియాపై 16-21, 11-21 తేడాతో గెలిచి బంగారు పతకానిన సాధించింది.

# ఉద్యోగులకు చుక్కలు చూపిస్తున్న ఐటి కంపెనీలు..


**ముంబై, నవంబరు 13:** గడచిన కొన్ని సంవత్సరాలుగా ఐటి బూమ్ పీక్స్‌కు చేరుకుంది. ఎవరిని ముట్టుకున్నా సాఫ్ట్‌వేర్ ఉద్యోగం అంటూ నాలుగు రాళ్లు వెనకేసుకోవాలని చూస్తున్నారు. కానీ ఇప్పుడు కాలం మారింది. ప్రస్తుతం ప్రపంచ మార్కెట్ల పతనంతో దేశీయ టెక్ కంపెనీలు అత్యంత గడ్డుకాలాన్ని చూస్తున్నాయి. వస్తున్న ఆదాయాలకు తగ్గుతున్న మార్జిన్లు తోడుకావడంతో పాటు పెరిగిన ఉద్యోగుల ఖర్చులతో కంపెనీలు రూటు మార్చేశాయి. ఈ క్రమంలో జీతాల పెంపుల కోసం కంపెనీలు మారే టెక్కీలకు కళ్లెం వేస్తున్నాయి. టిసిఎస్, విప్రో, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి టాప్ టెక్ దిగ్గజం కంపెనీలు తమ ఉద్యోగులకు అవసరమైన నైపుణ్యాలను నేర్పిస్తూ, కొత్త నియామకాలను దాదాపుగా తగ్గించేశాయి. దీంతో అట్రిషన్ రేటు తగ్గింది. చాలా మంది ఐటి ఉద్యోగులు ప్రస్తుతం వారు పనిచేస్తున్న కంపెనీల్లోనే కొనసాగాల్సిన పరిస్థితి ఏర్పడింది. సాధాణంగా ఐటి రంగంలో వేతన పెంపులు 7-12 శాతం మధ్య ఉంటాయి. అయితే కరోనా కాలంలో టెక్కీలకు డిమాండ్ పెరగడం వల్ల కంపెనీలు ఉద్యోగులను ఆకర్షించేందుకు వారి పాత జీతంపై 30-40శాతం పెంపును ఆఫర్ చేశాయి. అయితే ఇప్పుడు మాత్రం జీతాల పెంపు కోసం కంపెనీలు మారే ఉద్యోగులకు పెద్దగా ప్రయోజనం ఉండడం లేదు. కంపెనీలు సైతం ఖర్చుల మదింపులో భాగంగా ఎక్కువ వేతనాలను ఆఫర్ చేసేందుకు సుముఖంగా లేవని పలు నివేదికలు చెబుతున్నాయి. వాస్తవానికి తక్కువ జీతానికైనా ఉద్యోగం దొరికితే చాలని ఫ్రెషర్లు, రేసిషన్‌లో ఉద్యోగాలు కోల్పోయిన టెక్కీలు అనుకుంటున్నారు. టిసిఎస్ వంటి కంపెనీలు వార్షిక వ్యాపారంలో 440 మిలియన్ డాలర్లు నష్టపోతున్నందున కొత్త ఉద్యోగులను భారీగా తగ్గించాలి. ఫలితంగా ఐటి రంగంలో మొత్తం ఉపాధి తగ్గింది. గత కొన్ని నెలలుగా జిసిసి కంపెనీలు మాత్రమే టెక్ ఉద్యోగులను నియమించుకున్నాయి. ప్రస్తుతం లేబర్ మార్కెట్లో టెక్ వర్కర్ల సప్లై పెరిగినప్పటికీ, ఖాళీల సంఖ్య తక్కువగానే ఉన్నాయి. దీంతో కొత్త కంపెనీలోకి మారే ఉద్యోగులకు ఆఫర్ చేస్తున్న హైక్స్ సగానికిపైగా పడిపోయాయి. ప్రస్తుతం కంపెనీలు ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డైటా సైంటిస్టులు, డేటా ఇంజినీర్లు, క్లౌడ్ ఇంజినీరింగ్ వంటి నిపుణులకు మాత్రమే మెరుగైన ప్యాకేజీలను ఆఫర్ చేస్తున్నాయి. చాలా కంపెనీలు కొత్త ప్రాజెక్టులు తగ్గడంతో అనేక మంది ఉద్యోగులను బెంచ్‌పై కొనసాగిస్తున్నాయి. పరిస్థితులు రానున్న త్రైమాసికాల్లో వేగంగా మారకపోతే కంపెనీల్లో ఉద్యోగుల ఊచకోత తప్పదని ఈ రంగంలోని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



# వాణిజ్యం


# పని గంటల విషయంలో మోతీలాల్ ఓస్వాల్ కొత్త రూల్!

**ముంబై, నవంబరు 13:** పనిగంటలపై ఇన్ఫోసిస్ కో ఫౌండర్ నారాయణ మూర్తి చేసిన వ్యాఖ్యలు టెక్ ప్రపంచంలో ప్రకంపనలు సృష్టిస్తూనే ఉన్నాయి. ఇప్పటికే పలు కంపెనీల అధినేతలు, ఆయా సంస్థలు సిఇఒలు తమదైన శైలిలో స్పందించారు. అయితే ప్రముఖ స్టాక్ బ్రోకింగ్ కంపెనీ మాత్రం వాటికి కాస్త భిన్నంగా ప్రవర్తించి షాక్ ఇచ్చింది. దేశంలో పేరుమోపిన ప్రముఖ స్టాక్ బ్రోకింగ్ సంస్థ మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కొత్త పాలసీని రూపొందించింది. ఉద్యోగులు వారి షిఫ్ట్ టైమ్ 8-8.5 గంటలు దాటిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ పనిచేయడానికి వీలులేదని పేర్కొంది. సిబ్బంది ఆరోగ్యం, ఉత్పాదకతను మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. కేవలం పాలసీ ప్రవేశపెట్టడంతోనే సరిపెట్టలేదని గ్రూప్ చీఫ్ హెచ్‌ఆర్ నిరేన్ శ్రీవాస్తవ తెలిపారు. దీనిని పాటించేందుకు ముంబైలోని కంపెనీ ప్రధాన కార్యాలయం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నిర్దేశిత సమయానికి 45 నిమిషాల గ్రేస్ పీరియడ్ అనంతరం ఇ-మెయిల్స్ పనిచేయకుండా సర్వర్లను మూసివేస్తున్నట్లు వెల్లడించారు. షిఫ్ట్‌కు మించి ఆఫీసులో ఎవరూ ఉండకుండా బయటకు పంపిస్తున్నట్లు వివరించారు. కొత్త పాలసీపై గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ మోతీలాల్ ఓస్వాల్ స్పందించారు. పని గంటల సంఖ్య ముఖ్యం కాదని, ఉద్యోగుల మనశ్శాంతి, సంతృప్తి, శ్రేయస్సు మరియు ఉత్పాదకతను పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఈ కొత్త విధానం వల్ల సిబ్బంది తమ ఆరోగ్యం, కుటుంబ జీవితానికి ప్రాధాన్యత ఇచ్చే స్వేచ్ఛ దొరుకుతుందని అభిప్రాయపడ్డారు.




# ఈక్విటీ ఫండ్స్‌లోకి భారీ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, నవంబరు 13:** ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ అక్టోబర్‌లోనూ ఇన్వెస్టర్ల ఆదరణ చూరగొన్నాయి. నికరంగా రూ.20వేల కోట్లను ఆకర్షించాయి. సెప్టెంబర్‌లో వచ్చిన రూ.14,091 కోట్లతో పోలిస్తే 40శాతానికిపైగా పెరిగాయి. సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్) రూపంలో నెల వారీగా వచ్చే పెట్టుబడులు రూ.16,928 కోట్ల మైలురాయిని చేరాయి. సిప్ రూపంలో ఒక నెలలో వచ్చిన గరిష్ఠ స్థాయి పెట్టుబడులు ఇవే కావడం గమనించొచ్చు. అక్టోబర్ నెలలో నాలుగు కొత్త మ్యూచువల్ ఫండ్స్ సంస్థల అసోసియేషన్ (యాంఫి) విడుదల చేసింది. అక్టోబరు నెలలో నాలుగు కొత్త మ్యూచువల్ ఫండ్ పథకాలు నిధుల సమీకరణ కోసం మార్కెట్లోకి రాగా, ఇవి రూ.2,996 కోట్లను సమీకరించాయి. స్మాల్‌క్యాప్ ఫండ్స్‌లోకి అత్యధికంగా రూ.4,495 కోట్ల మేర పెట్టు బడులు వచ్చాయి. గత కొన్ని నెలలుగా స్మాల్‌క్యాప్ మ్యూచువల్ ఫండ్ పథకాలు పెద్ద మొత్తంలో పెట్టుబడులను ఆకర్షిస్తుం డడం గమనించొచ్చు. థీమ్యాటిక్ ఫండ్స్ రూ.3,896 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాయి. వరుసగా ఐదు నెలలె పాటు పెట్టు బడులను కోల్పోయిన లార్జ్‌క్యాప్ పథకాల దశ మారింది. ఇవి నికరంగా రూ.724 కోట్లను రాబట్టాయి. డెట్ మ్యూచువల్ ఫండ్స్ పథకాల్లోకి నికరంగా రూ.42,634 కోట్ల పెట్టుబడులువచ్చాయి. సెప్టెంబర్‌లో డెట్ విభాగం నుంచి నికరంగా రూ.లక్ష కోట్లు బయటకు వెళ్లడం విశేషం. డెట్‌లో లిక్విడ్ ఫండ్స్ రూ.32,694 కోట్లను ఆకర్షించాయి. గిల్ట్ ఫండ్స్‌లోకి రూ.2వేల కోట్లు వచ్చాయి. గోల్డ్ ఇటిఎఫ్‌లోకి రూ.841 కోట్లు వచ్చాయి. అన్ని విభాగాల్లోకి కలిపి అక్టోబర్‌లో రూ.80,528 కోట్లు వచ్చాయి. మ్యూచువల్ ఫండ్స్ పరిశ్రమ నిర్వహణలోని ఆస్తులు సెప్టెంబర్ చివరికి ఉన్న రూ.46.58 లక్షల కోట్ల నుంచి రూ.46.71 లక్షల కోట్లకు పెరిగాయి.




# యుఎస్ క్రెడిట్ రేటింగ్ తగ్గించిన మూడీస్

**వాషింగ్టన్, నవంబరు 13:** ప్రపంచ పెద్దన్నగా చెప్పుకుంటున్న అమెరికా వాస్తవానికి అతిపెద్ద అప్పుల సుడిగుండంపై తేలియాడుతున్న ఆర్థిక వ్యవస్థ. అందుకే అక్కడ ఏం జరిగినా అది మొత్తం ప్రపంచ దేశాలను అతలాకుతలం చేసేస్తుంది. తాజాగా దిగజారుతున్న ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ప్రఖ్యాత రేటింగ్ ఏజెన్సీ మూడీస్ అమెరికా క్రెడిట్ రేటింగ్ తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. గతంలో కొనసాగించిన స్థిర రేటింగ్ నుంచి ప్రతికూలంకి తగ్గించడం ప్రస్తుతం పెద్ద దుమారం సృష్టిస్తోంది. అమెరికా ఆర్థిక లోటు ఎక్కువగా ఉండడం, రుణ స్థోమత క్షీణించడం రేటింగ్ తగ్గింపుకు ప్రధాన కారణంగా ఏజెన్సీ పేర్కొంది. అయితే దీనిని అధ్యక్షుడు జో బైడెన్ ప్రభుత్వం నుంచి ఆగ్రహానికి మూడీస్ గురైంది. దీనికి ముందు మరో ప్రఖ్యాత రేటింగ్ సంస్థ ఫిచ్ కదూఆ అమెరికా ఆర్థిక వ్యవస్థకు అందిస్తున్న రేటింగ్‌ను తగ్గించిన విషయం విదితమే. ఫెడరల్ వ్యయం, రాజకీయ ధ్రువణత పెట్టుబడిదారులకు పెరుగుతున్న ఆందోళనకు కారణంగా ఉంది. యుఎస్ ప్రభుత్వ బాండ్ ధరలను 16 సంవత్సరాల్లో కనిష్టస్థాయికి తీసుకువెళ్లిన అమ్మకానికి దారి తీసింది. వడ్డీ ఖర్చులు బడ్జెట్‌లో ఎక్కువ వాటాను తీసుకుంటాయని, రుణ భారం పెరుగుతూనే ఉంటుందని యుఎస్ ప్రధాన ఆర్థికవేత్త క్రిస్టోఫర్ హాడ్జ్ వ్యాఖ్యానించారు. ఇలాంటి తరుణంలో అమెరికా ఇజ్రాయెల్ యుద్ధానికి భారీగా ఆర్థిక సహాయాన్ని అందిస్తోందఇ. ఇది యుఎస్ ఖజానాపై మరింతగా భారాన్ని మోపుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో అమెరికా ఆర్థిక వ్యవస్థపై రేటింగ్ తగ్గించడం వల్ల పెట్టుబడిదారుల్లో నమ్మకం తగ్గిపోతుందని, పైగా అమెరికా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలితే అది భారత్ వంటి అదే వర్ధమాన దేశాల స్టాక్ మార్కెట్లను, వాణిజ్యాన్ని దెబ్బతీస్తుందని నిపుణులు భావిస్తున్నారు. దీని కారణంగా సోమవారం దేశీయ స్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోయే ప్రమాదం ఉందని వారు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో ముహురత్ ట్రేడింగ్ కూడా ప్రతికూలంగాప్రభావితం అవుతుందనే ఆందోళనలు కూడా వ్యక్తం అవుతున్నాయి.




# ఈ స్టాక్స్ బ్రోకరేజ్ భారీ అంచనాలు!

**ముంబై, నవంబరు 13:** గడచిన దీపావళి నుంచి ఇప్పటి వరకు సంవత్ 2079లో దేశీయ స్టాక్ మార్కెట్లు మెరుగైన పనితీరును కనబరిచాయి. గ్లోబల్ మార్కెట్లలో ఒడుదుడుకులు, పతనం ఉన్నప్పటికీ బిఎస్ఇ లార్జ్‌క్యాప్ 8శాతం, స్మాల్‌క్యాప్ సూచి 33శాతం రాబడులను అందించాయి. ఈ క్రమంలో హిందువుల నూతన సంవత్సరంగా భావించే సంవత్ 2080 కోసం చాయిస్ బ్రోకింగ్ సంస్థ పెట్టు బడికి అనుకూలమైన కంపెనీలను ఇన్వెస్టర్లకు సూచిస్తోంది. ఈ క్రమంలో ముందుగా యాథార్థ్ హాస్పిటల్ అండ్ ట్రామా కేర్ సర్వీసెస్ కంపెనీ షేర్లు మంచి రాబడిని అందిస్తాయని సూచించింది. ఇది ఢిల్లీ- ఎన్సీఆర్ ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చైన్ కలిగి ఉంది. ప్రస్తుతం స్టాక్ దర రూ.372ఉండగా, టార్గెట్ ధర రూ.523 గా బ్రోకరేజ్ వెల్లడించింది. అంటే ఇన్వెస్టర్లు దాదాపు 40 శాతం లాభాలను పొందనున్నారు. బ్రోకరేజ్ ఎంచుకున్న రెండవ కంపెనీ భారత్ డైనమిక్స్. ఇది మిలిటరీ ఆయుధాల తయారీ రంగంలో తన వ్యాపారాన్ని కొనసాగిస్తోంది. దేశీయ మిలిటరీ అవసరాలు తీర్చడంలో కంపెనీ ఉన్నందున బ్రోకరేజ్ సానుకూలంగా ఉంది. ప్రస్తుతం స్టాక్ ధర రూ.1,038 ఉన్నప్పటికీ రానున్న కాలంలో 29.5 పెరిగి రూ.1,346ను చేరుకుంటుందని పేర్కొంది. ఇదే క్రమంలో లుమ్యాక్స్ ఆటో టెక్నాలజీస్ కంపెనీ షేర్లను కొనుగోలు చేసేందుకు అనువైనవిగా పేర్కొంది. ఈ స్టాక్ ప్రస్తుతం ధర రూ.336గా ఉన్నప్పటికీ రానున్న కాలంలో రూ.457ను తాకుతుందని బ్రోకరేజ్ అంచనా వేస్తోంది. ఇక నాలుగో పేరుతో మహీంద్రా లైఫ్ స్పేస్ డెవలపర్స్ కంపెనీ షేర్లను చాయిస్ బ్రోకరేజ్ రానున్న యేడాది కోసం సూచించింది. కంపెనీ ఆర్థిక పనితీరు మెరుగ్గా ఉండడంతో పాటు కొత్త ప్రాజెక్టులు చేపట్టడంపై బ్రోకరేజ్ సానుకూలంగా ఉంది. ప్రస్తుతం స్టాక్ ధర రూ.495 వద్ద ఉన్నప్పటికీ, రానున్న కాలంలో రూ.594ని చేరుకుంటుందని పేర్కొంది. ఇక 5వ కంపెనీ దాల్మియా భారత్. సిమెంట్ వ్యాపారంలో ఉన్న కంపెనీ అధిక డిమాండ్ చూస్తోంది. ఇదే క్రమంలో కంపెనీ తన ఖర్చులను తగ్గించుకోవడంపై ఎక్కువగా దృష్టిసారించిందని బ్రోకరేజ్ గుర్తించింది. ప్రస్తుతం షేర్ ధర రూ.2,109 వద్ద ఉన్నప్పటికీ, రానున్న కాలంలో రూ.2,515 స్థాయికి చేరుకుంటుందని అంచనా వేస్తోంది. అలాగే కంపెనీ రేటింగ్ కూడా మెరుగుపడుతోంది. ఇదే క్రమంలో కంపెనీ ఎల్‌అండ్‌టి టెక్నాలజీ సర్వీసెస్ షేర్లను ఇన్వెస్టర్లకు బ్రోకరేజ్ సూచిస్తోంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.